# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, డిసెంబరు 16, 2010

13 వ శా. స. VI సమావేశం, వాల్యూం -- VIII నంబరు -- 6

శక సంవత్సరం – 1932, అగ్రహాయణం – 25

## THURSDAY, THE 16th DECEMBER, 2010

**13 L.A. VI SESSION, VOL—VIII No. - 6**

***25 - Agrahayan, 1932 - S.E.***

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శిర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్  చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి  బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ  ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్<br>శ్రీ ఎల్. తిరుమలరావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయరాజు<br>శ్రీ వి. రమేష్  కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామనరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ : )**

**(6వ సమావేశం : ఆరవ రోజు)**

**గురువారం, డిసెంబరు 16, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

3. ప్రకటనలు

1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల; నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

2. శాసన సభ ఆమోదించిన బిల్లులను శాసన పరిషత్తు ఆమోదించుట గురించి

4. సభాసమక్షంలో ఉంచబడిన పత్రాలు

5. ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక ల సమర్పణ

6. సభా కార్యక్రమం

7. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)

8. అర్జీల సమర్పణ

9. జీరో అవర్

10. సభా కార్యక్రమం

రైతుల సమస్యలపై మాట్లాడే అవకాశం గురించి అభ్యర్థన – చర్చ

11. సభా కార్యక్రమం

. రైతుల సమస్యలపై మాట్లాడే అవకాశం గురించి అభ్యర్థన – చర్చ (కొనసాగింపు)

-----------

ఉ.9.00

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలకు చెందిన గౌ. సభ్యులు లేచి వాయిదా తీర్మానాలను అనుమతించాలని డిమాండు చేయసాగేరు)

MR. DEPUTY SPEAKER: I have received the Adjournment Motions today.

1) Adjournment Motion given notice of by Smt. Seetha Dayakar Reddy garu and others, regarding the need to discuss the alleged lati charge on Indira Kranti Patham women agitators, is disallowed.

2) Adjournment Motion given notice of by Sri V.Satyananda Rao garu and others regarding the need to discuss the delay in giving national status for Polavaram and Pranahita-Chevella project, is disallowed.

3) Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding regularization of services of contract and outsourcing employees, is disallowed.

4) Adjournment Motion given notice of by Sri E. Laxminarayana garu regarding the need to implement the House Committee report on Nizams Sugar Factory, is disallowed.

5) Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to provide jobs and minimum wages to employees working on contract and outsourcing basis in the State, is disallowed.

All the Adjournment Motions have been disallowed. I request the Members to cooperate. Now let's go into the Question Hour.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పై హౌస్ కమిటీ నివేదికను మీరు యింప్లిమెంట్ చేయడం లేదు.

MR. DEPUTY SPEAKER: You are very well aware of the practices Kishan Reddy garu. We can ask for action taken report of the House Committee.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పై హౌస్ కమిటీ నివేదిక వచ్చి ఐదు సంవత్సరాలైంది.

MR. DEPUTY SPEAKER: We will do follow up on that.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాద్ – అర్బన్): అధ్యక్షా, నేను గతంలో జరిగిన శాసన సభ సమావేశాల్లో నేను జీరో అవర్‌లో ఇదే అంశాన్ని మూడు పర్యాయాలు ప్రస్తావించాను.

MR. DEPUTY SPEAKER:You have other forms which you can use. Please come in a different form. Definitely you can question why the House Committee Report is not being implemented but not now.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మన శాసన సభ కమిటి రిపోర్టు యింప్లిమెంట్ కావడం లేదు.

MR. DEPUTY SPEAKER: I am assuring you Mr.Kishan Reddy that we will take up that subject very soon.

శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్ (పిఠాపురం): అధ్యక్ష, పోలవరం ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పించాలి.

శ్రీ పి కేశవ్ (ఉరవకొండ): (మైక్ లేకుండా ప్రస్తావించారు) అధ్యక్షా, ఐ.కె.పి. ఉద్యోగులపై నిర్ధాక్షిణ్యంగా ఆ ప్రభుత్వం ప్రవర్తించింది. వారిచే వెట్టి చాకిరీ చేయించుకొన్నారు. ఈనాడు పోలీసులు చేస్తున్న చర్యలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. ఇది సీరియస్ ఇస్యూ.

MR. DEPUTY SPEAKER: Let us go on with the Question Hour. Please listen to me. We will ask for a report on the incident and then I will apprise the Members. Now please sit down.

శ్రీ పి కేశవ్ : (మైక్ లేకుండా ప్రస్తావించారు) మహిళలపై పాశవికంగా, దారుణంగా పోలీసులు ప్రవర్తించారు. వెట్టి చాకిరీ చేయించుకొని వారిని తొలగిస్తారా? ఇది అన్యాయం.

MR. DEPUTY SPEAKER: I will ask the Home Minister to enquire into the matter. Please sit down.

శ్రీ పి కేశవ్ : (మైక్ లేకుండా ప్రస్తావించారు) : 26 రోజులుగా వారు నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఒక మహిళా హోం శాఖ మంత్రిగా ఉన్నారు. సునీతా లక్ష్మారెడ్డి గారు కూడా స్పందించాలి.

MR. DEPUTY SPEAKER: Please sit down. Please sit down.

శ్రీ పి. కేశవ్ : మీరు డైరెక్షన్ ఇవ్వండి.

MR. DEPUTY SPEAKER: The honour and dignity of this House has to be protected at all times.

శ్రీమతి పి. సబిత (హ(ం శాఖ మంత్రి) : అధ్యక్షా, నిన్న ఇందిరాపార్క్ దగ్గర ఐ.కె.పి. సిబ్బందిపై జరిగిన సంఘటనపై ప్రభుత్వం ఇప్పటికే యింక్వైరీ నిమిత్తం ఆదేశించడం జరిగింది. దీనికి బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సభా ముఖంగా చెపుతున్నాను.

శ్రీ పి.కేశవ్ : వారి డిమాండ్స్‌ని ఫుల్‌ఫిల్ చేయిస్తామని చెప్పించండి సార్.

MR. DEPUTY SPEAKER: You should not change your stand. The adjournment motion given to me was about the lati charge on the women. The Hon'ble Home Minister has blatantly agreed to have the matter enquired. Now please sit down.

(INTERRUPTIONS)

Yes, Question No. 3119, Minister for Tourism……………

(INTERRUPTIONS)

You are very well aware of the Rules and procedures. As per the procedure and, on the request of all the Members, I have requested the Hon'ble Home Minister and

the Hon'ble Home Minister has agreed to have full examination of the matter and give the report. Please cooperate.

This is very unfortunate.

(శ్రీమతి డి. అనసూయ , శ్రీమతి సుమన్ రాథోడ్, శ్రీమతి టి. వనిత, శ్రీమతి ఉమా మాధవరెడ్డి, శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్, శ్రీ జూలకంటి రంగారెడ్డి తదితర శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రంగారెడ్డి గారూ, మీరు ఇక్కడకు రాకూడదు. దయచేసి మీ స్థానంలోకి వెళ్లి కూర్చోండి. హోం శాఖ మంత్రి గారు క్యాటగారికల్‌గా హామీ ఇచ్చారు. మీ అడ్జర్న్‌మెంట్ మోషన్‌పైనే ఆమె స్పందించారు.

(INTERRUPTIONS)

MR. DEPUTY SPEAKER: I will ask the Minister again. Now you please sit down. This is not proper.

SRI P.KESAHV: Let the Government say its version.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. సమస్య తీవ్రతను బట్టి మీరు డైరెక్షన్ ఇచ్చారు. The Chair has given a direction to the Home Minister. వారు కూడా ప్రభుత్వాన్ని నడిపారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా మహిళలపై గుర్రాలతో తొక్కించడం జరిగిందీ అందరికీ తెలుసు. ఈ విషయాలను ఒకసారి ఆలోచించండి అధ్యక్షా.

ఉ.9.10

ఈ రోజు మీ డైరెక్షన్ మేరకు హోమ్ మినిస్టర్ గారు ఎంక్వయిరీ చేయించి సంబంధిత అధికారుల మీద యాక్షన్ తీసుకుంటామని కేటగారికల్‌గా ఈ సభకు చెప్పడం జరిగింది. వాళ్లు రాజకీయ లబ్ధి గురించిన ఆలోచనతో ముందుకెళ్తున్నారు తప్ప మరొకటి కాదు. దయచేసి క్వశ్చనవర్ తీసుకోవలసిందిగా నేను సభాపతి గారిని కోరుతున్నాను.

(తెలుగుదేశం,సిపిఐ,సిపిఎమ్‌బిజెపి సభ్యులచే అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అవునండీ, హోమ్ మినిస్టర్ గారు సంబంధిత అధికారుల మీద యాక్షన్ తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పారు. You are deviating from the subject.

శ్రీ జి.కిషన్ రెడ్డి(మైకు లేకుండా ) ః ఇక్కడ మీకు చెప్పకపోతే ఎవరికి చెబుతాం సార్? గవర్నమెంటును ఒక మీటింగ్ పెట్టమనండి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ, you know the established procedure. మీరు లేవనెత్తిన అంశం మీ అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో లేదు. అలాంటి పరిస్థితుల్లో హౌస్‌ను ఏ విధంగా నడుపుకుందామో చెప్పండి. This is not proper. The issue that you are raising now is not mentioned in the Adjournment Motion. How do you expect the Government to respond?

శ్రీ ఎమ్.నర్సింహులు (తుంగతుర్తి)( మైకు లేకుండా ) ః కనీసం మినిస్టర్ గారిని పరిశీలిస్తామనైనా చెప్పమనండి సార్.

MR. DEPUTY SPEAKER: You come in a different form. You can definitely raise the issue in the Zero Hour. ఈ రోజు జీరో అవర్‌లో మీరు లేవనెత్తండి......

శ్రీ పి. కేశ వ్ (మైకు లేకుండా) ః మహిళా మంత్రులిద్దరూ దీనికి బాధ్యత వహించాలి సార్...... వాళ్లిద్దరే దీనికి సమాధానం చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఎట్లా సమాధానం చెబుతారండీ? మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో కనీసం దాని గురించి మెన్షన్ లేదు. కావాలంటే ఒకసారి చదువుకోండి. అలెజ్డ్ లాఠీఛార్జ్ ఆన్ ది ఉమెన్ అని ఉంది.

(ఈ సందర్భంగా శ్రీమతి వంగా గీత అధ్యక్ష స్థానం వద్దకు వచ్చి మంత్రి గారిని మీటింగ్ పెట్టమని చెప్పండి సార్ అంటూ అభ్యర్థించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నిన్న మనం బిఎసిలో చాలా క్లియర్‌గా నిర్ణయించుకున్నాము. దానికి అందరూ కట్టుబడిఉండాలి ఉండాలి. దయచేసి అందరూ కూర్చోండి.

(అందరూ తమ స్థానాలకు వెళ్లిపోయారు.)

MR. DEPUTY SPEAKER: (Addressing the Minister for Women and Child Development) All the lady Members are requesting that you should convene a meeting of all the lady Members to examine their issues. దయచేసి మంత్రిగారు ఒకసారి దీని మీద స్పందించాలి.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి)ః అధ్యక్షా నిన్న జరిగిన ఇన్సిడెంట్ గురించి అందరికీ తెలిసిందే. గ్రామ సమాఖ్యలలో బుక్ రికార్డ్స్ రాయడం, బ్యాంక్ లింకేజీలకు సంబంధించిన సహాయం చేసే వారిని సంఘమిత్ర అంటారు. విలేజ్ బుక్ కీపర్స్ అని కూడా అంటారు. వీరినే కొన్ని చోట్ల యానిమేటర్స్‌గా కూడా గుర్తించటం జరిగింది. గ్రామ సమాఖ్యలకు సంబంధించిన బుక్స్ రాసినందుకు, బ్యాంక్ లింకేజి విషయంలో సహాయం చేసినందుకు సంబంధిత గ్రామ సమాఖ్య సభ్యులే కొంత మొత్తాన్ని కమీషన్ రూపంలో ఇస్తారు. ఇది గవర్నమెంటు పరిధిలోకి రానటువంటి మరియు గ్రామ సమాఖ్య పరిధిలోనికి వచ్చే అంశం. వాళ్లకిచ్చే మొత్తం సరిపోదన్న ఆలోచనతో, దానిపై న్యాయం చేయాలన్న యోచనతో వారు గవర్నమెంటు ముందుకొచ్చారు.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ పి. కేశవ్ గారిచే అంతరాయం )

కనీసం నేను చెప్పేదైనా పూర్తిగా చెప్పనివ్వకుంటే ఎలా అధ్యక్షా? వారికి తగిన న్యాయం చేయాలన్న ఆలోచనతో, వాళ్లకు కనీసం మినిమమ్ వేజెస్ ఇప్పించాలన్న స్టాండ్ తీసుకోవడానికి మనం గ్రామ సమాఖ్యలకు ఒక అడ్వైజ్ ఇవ్వడం జరుగుతుంది. వాళ్లు ఒక రెప్రజెంటేషన్ ఇస్తే వాళ్లందర్నీ కూర్చోబెట్టి వాళ్లకు మినిమమ్ వేజెస్

ఇప్పించడానికి, అలా మినిమమ్ వేజెస్ వాళ్లకు చెల్లించినట్లయితే వాళ్లు మరింత మెరుగైన సేవలందించే అవకాశముంటుంది కాబట్టి వాళ్లనే కంటిన్యూ చేసుకొమ్మని చెప్పే ప్రయత్నం మేము ప్రభుత్వ పరంగా చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం, సిపిఐ, సిపిఐ(ఎమ్), బిజెపి సభ్యులచే అంతరాయం)

శ్రీ జూలకంటి రంగా రెడ్డి (మిర్యాలగూడ) (మైకు లేకుండా ) : ఒక మీటింగ్ పెట్టమనండి సార్ .....

MR. DEPUTY SPEAKER: That is what she has agreed.

(తెలుగుదేశం, సిపిఐ, సిపిఐ(ఎమ్), బిజెపి సభ్యులచే మళ్లీ అంతరాయం)

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

### క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రశ్న నెం. 1 (3119)

సర్వశ్రీ కె.లక్ష్మారెడ్డి (మేడ్చల్), జె.రమేశ్ (పెడన), టి బాలరాజు(పోలవరం), షేక్ మస్తాన్‌వలి(గుంటూరు), పి.మురళీకృష్ణ – (కోడుమూరు) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, మ్యూజియంలు, అభిలేఖనాలయాలు, యువజన సర్వీసులు, క్రీడలు, ఎన్‌సిసి శాఖమంత్రి గారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో అనేకమంది ప్రతిభావంతులైన క్రీడాకారులున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆర్థిక ఇబ్బందులవల్ల అట్టి క్రీడాకారులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోలేకపోతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అట్టి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడలు, ఎన్‌సిసి శాఖమంత్రి ( శ్రీ వట్టి వసంతకుమార్) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ. వారిలో కొంతమంది ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఇ) ఆటగాళ్లు శిక్షణకోసం విదేశాలకు వెళ్లడానికి, అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొనడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నది. జాతీయ మరియు అంతర్జాతీయ రెండింటి స్థాయిల్లోని పోటీలలో పతకాలు సాధించడంకోసం ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలను కూడా ఇస్తున్నది. ఎంపికచేసిన క్రీడాంశాలలో ప్రభుత్వం నిర్వహించే 15 అకాడమీలలో క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నది. తమ క్రీడల/ఆటల కార్యకలాపాలను చేసుకోవడానికి రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యస్థానాలలో ప్రతిభావంతులైన క్రీడాకారులకోసం

అద్భుతమైన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేయడమైంది. ప్రతిభావంతులైన క్రీడాకారులకోసం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి రాష్ట్ర స్థాయి క్రీడల సమాఖ్యలు/సంఘాలకు ఆర్థిక సహాయాన్ని అందించడమవుతున్నది.

శ్రీ షేక్ మస్తాన్ వలిః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ క్రీడలు అన్నా, క్రీడాకారులన్నా ఎంతో ప్రాధాన్యమైన అంశంగా భావించడం జరుగుతుంది. వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం చాలా చొరవ చూపించి ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. కానీ ముఖ్యంగా మన రాష్ట్రంలో క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల విషయంలో సరైన చర్యలు చేపట్టడంలేదు. ముఖ్యంగా గుంటూరు నగరంలోని కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియం చాలా ప్రాచీనమైనది, ఎంతో ప్రాముఖ్యమైనది. ఇక్కడ గ్రౌండ్‌లో అంతర్జాతీయ క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్ మ్యాచ్‌లు జరిగాయి. అయితే, ఇక్కడ గ్రౌండ్ పూర్తిగా పాడైపోయినది. గ్రౌండ్‌లోని గ్యాలరీ పడిపోయి పరిసర ప్రాంతాలు పాడుపడిపోయి ఎలుకలు తిరుగాడుతున్నాయి. దాని మరమ్మత్తుకోసం మేం చేసిన ప్రయత్నాలు ఫలించక, అరణ్యరోదనగా మిగిలింది.

ఉ.9.20

మాజీ క్రీడాశాఖామాత్యులు మొన్న వచ్చి చూసిపోవడం జరిగింది. ఇంత పెద్ద స్టేడియం ఉండి దీనికి ఆర్థికంగా అక్కడికక్కడ స్వయంగా తయారుచేసుకునే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎందుకు డెవలప్ చేసుకోలేదంటూ ఆయన ఆశ్చర్యపోయిన పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఈక్రీడా శాఖామంత్రిగారు గుంటూరు స్టేడియంను ఒకసారి విజిట్ చేసి దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎలా వుందో చూస్తే అర్థమవుతుంది. గుంటూరు జిల్లాలో ఎంతోమంది క్రీడాకారులు స్టేట్ లెవెల్‌లో, నేషనల్ లెవెల్‌లో ఆడినటువంటి పరిస్థితులుంటే, మరీ ముఖ్యంగా కోచ్‌లను అవుట్‌సోర్సింగ్‌లో తీసుకోవడం వల్ల వారికి ఎకౌంటబిలిటీ లేనటువంటి పరిస్థితుల్లో ఏవిధంగా ముందుకు వెళతారో ఒకసారి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. గడచిన పది, పదిహేను సంవత్సరాల నుంచి 53 మంది కోచ్‌లు అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్నారు, వారికి ఎకౌంటబిలిటీ లేని పరిస్థితులున్నాయి కాబట్టి వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి దన్సరి అనసూయ (ములుగు)ః అధ్యక్షా, క్రీడాకారులను ప్రోత్సహించడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఈరోజు కామన్‌వెల్త్ గేమ్స్‌లో అవినీతి రాజ్యమేలుతోంది. మండల స్థాయిలో, రెవెన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌లో క్రీడలను నిర్వహించడం కోసం ఉపాధ్యాయులు అక్కడా ఇక్కడా కొంగుపట్టుకుని డబ్బులు అడుక్కునివచ్చి క్రీడలు నిర్వహిస్తున్నారు. గ్రామీణప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం క్రీడలకు నిధులను కేటాయించడం లేదు. 13 మండలాలకు రెవెన్యూ హెడ్‌క్వార్టరైన ములుగులో కనీసం మినీ స్టేడియం కూడా లేదు. వెంటనే అక్కడ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రోత్సాహం కోసం నిర్వహించే క్రీడలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం .

శ్రీ వట్టి వసంతకుమార్ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ చాలా ఇనీషియేటివ్స్ తీసుకోవడం జరిగింది. 2000సంవత్సరంలో జీఓయంయస్ ద్వారా ఒక స్పోర్ట్స్ పాలసీని గత

ప్రభుత్వంలో ఎవాల్వ్ చేసివున్నారు. దాని ప్రకారం జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడమే గాకుండా వారికి తగినటువంటి కోచింగ్, ట్రెయినింగ్ ఇప్పించడం, వారికి కావలసిన సౌలభ్యాలు, ఇతర దేశాలకు ప్రయాణాల నిమిత్తం వారికి వెసులుబాటు కల్పించడమే గాకుండా గ్రామ స్థాయి నుంచి కూడా ఈ క్రీడల మీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం జరిగింది. గత సంవత్సరం పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి గ్రామగ్రామాన ఉన్న క్రీడా మైదానాలను బాగు చేసే కార్యక్రమం చేపట్టాం . నిజమే, కొన్నికొన్ని చోట్ల infrastructure facilities కొరవడినట్లు మాదృష్టికి రావడం జరిగింది. మస్తాన్‌వలీగారు, అలాగే ములుగు శాసనసభ్యురాలు చెప్పిన విషయాలను, ఇతర రెప్రజెంటేషన్స్‌ను పరిగణలోకి తీసుకుని ఈ infrastructure సౌలభ్యాలను మెరుగుపరిచే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: We will take up Question No.3240 little bit later. Now, we move on to Question No.3127. Yes, Minister for Health and Family Welfare.

## రాష్ట్రంలో సామాజిక ఆరోగ్య–పోషణ సముదాయాలు

**ప్రశ్న నెం.3(3127)**

సర్వశ్రీ/శ్రీమతి జి. కుతూహలమ్మ (జి. నెల్లూరు), పి. రవి (పూతలపట్లు), టి.నందీశ్వర్‌గౌడ్ (పటాన్‌చెరు), ఎం.కవిత (మహబూబాబాద్), టి.బాలరాజు, బి.శివప్రసాద్‌రెడ్డి (దర్శి) – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 360 సామాజిక ఆరోగ్య, పౌష్టికాహార క్లస్టర్లను నెలకొల్పాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన విధివిధానాలు ఏమిటి?

ఇ) దీని కోసం మంజూరు చేసిన మొత్తం ఎంత?

ఈ) సదరు క్లస్టర్లను నెలకొల్పే పనిని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి(డాక్టర్ డి.యల్ .రవీంద్రారెడ్డి):**

అ) అవునండీ. రాష్ట్రంలో 360 సామాజిక ఆరోగ్య, పౌష్టికాహార క్లస్టర్లను నెలకొల్పేందుకుగాను 18.8.2010 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ(ఎఫ్–1) శాఖ జీఓయంయస్ నెం .209లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ) అనుబంధంలో విధివిధానాలను సమర్పించడమయింది. **(అనుబంధం –1)**

ఇ) ప్రస్తుత సంవత్సరంలో మంజూరు చేసిన మొత్తం రూ.11.52కోట్లు

ఈ) అట్టి క్లస్టర్లను నెలకొల్పే ప్రక్రియ త్వరలోనే పూర్తి చేయడమవుతుంది.

శ్రీ పి. రవిః అధ్యక్షా, మన రాష్ట్రంలో చాలా మారుమూల ప్రాంతాలలో ఎన్నో హాస్పిటల్స్ వున్నాయి. కాని అక్కడ తగినంత సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాలలో యన్ఆర్‌హెచ్‌యస్ క్రింద కేటాయించిన నిధులన్నీ కూడా ఖర్చు చేసి గ్రామీణ ప్రాంతాలలోని పిహెచ్‌సిలను

అప్‌గ్రేడ్ చేయడం, తగినంత సిబ్బందిని నియమించడం, తద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అన్ని వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. కాని మన ప్రాంతంలో వున్న హాస్పిటల్స్‌లో సిబ్బంది కొరత ఉంది. రోగులకు తగినటువంటి సౌకర్యాలు లేవు. ల్యాబ్ ఫెసిలిటీ లేదు, డయాగ్నోస్టిక్ ఫెసిలిటీ లేదు. ఇటువంటి ఇబ్బందులున్నాయి కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతాలలోని పిహెచ్‌సి లను అప్‌గ్రేడ్ చేసి తగిన సిబ్బందిని, వసతులను కల్పిస్తే బాగుంటుంది.

MS.CHRISTINE LAZARES (Nominated): Speaker Sir, I wish to congratulate the Hon'ble Minister for establishing the Community Health Centers. It is very important to know that vaccine is being made available for women for curing Breast Cancer. Though its cost is high, if an adolescent girl is given this vaccine before she leaves school, it ensures that she will never suffer from this cervical cancer in her life. I request the Hon'ble Minister as also the Government through you that under this programme every adolescent girl must be administered this vaccine. Sir, It is not out of place to mention now that the health of women and adolescent girls assumes greater importance not only to our State but to the entire Nation. I therefore, request the Hon'ble Minister to see that the vaccine is made available to all adolescent girls in our State.

డాక్టర్ డి.యల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, డాక్టర్ రవిగారు చెప్పినట్లుగా సిబ్బంది కొరత వున్న మాట వాస్తవమే. అయితే సిబ్బంది కొరతను అధిగమించేందుకు మేము ఎమర్జన్సీ రిక్రూట్‌మెంట్ చేయాలని అనుకున్నాం . అందులో భాగంగానే డాక్టర్స్‌ను త్వరలో రిక్రూట్ చేస్తున్నాం . మిగతా ప్యారా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేస్తాం . గౌరవ సభ్యురాలు క్రిస్టీనా లాజరస్‌గారు చెప్పినట్లుగా incidents of cervical cancers are more now. దాన్ని గురించి ప్రివెన్షన్‌కు ఒక వ్యాక్సిన్ వచ్చింది. As she rightly said that the cost of this vaccine is on high side. We will try to negotiate with the Companies and we will try to reduce the cost and procure this vaccine.

MR.DEPUTY SPEAKER: Now, we will go to Question No. 2(3240.)

## రైతులకు రుణాలు

**ప్రశ్న నెం.2**(3240)

సర్వశ్రీ కె. హరీశ్వర్‌రెడ్డి (పరిగి), డి.వెంకటబాలవర్ధన్‌రావు (గన్నవరం), జి.వెంకటసీతారామాంజనేయులు (వినుకొండ), కె.శ్రీధర్ (పెదకూరపాడు), పల్లె రఘునాథరెడ్డి( పుట్టపర్తి) – గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు రైతులకు ఇంకా పంట రుణాలు మంజూరు చేయని విషయం వాస్తవమేనా? అయితే, జిల్లా వారి వివరాలు ఏమిటి?

ఆ) కౌలు రైతుల రుణాల మంజూరు కొరకు ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) భూములు కేటాయించి, పట్టాలు మంజూరు చేయబడిన రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?

**వ్యవసాయశాఖ మంత్రి(శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి)ః**

అ) లేదండీ . 2010-11 కు ప్రతిపాదించిన రూ.26,261.44కోట్ల ప్రతిపాదిత లక్షిత మొత్తానికిగాను, 73శాతం, అంటే రూ.19274.03 కోట్ల మొత్తాన్ని ప్రస్తుత సంవత్సరంలో పంట రుణాల నిమిత్తం పంపిణీ చేయడమైనది. మిగిలిన పంట రుణాల పంపిణీ పురోగతిలో ఉంది. 2010-11 వ సంవత్సరానికి గాను జిల్లా వారీగా పంపిణీ చేసిన పంట రుణాల వివరాలను పట్టిక రూపంలో సభాసమక్షంలో ఉంచడమైనది. **(అనుబంధం-2)**

ఆ) కౌలు రైతులకు సంస్థాగత రుణ సౌకర్యం కల్పించేందుకు ఈ శాఖ కౌలు రైతులను నమోదు చేస్తున్నది. కౌలు రైతులతో " ఉమ్మడి రుణ బాధ్యత బృందాల" ను ఏర్పరుస్తున్నది. ఇప్పటి వరకు 48523 ఉమ్మడి రుణ బాధ్యత బృందాల జాబితాను బ్యాంకులకు సమర్పించడమైంది. 8225 ఉమ్మడి రుణ బాధ్యత బృందాలకు వర్తించే విధంగా 73132 మంది కౌలు రైతులకు రూ.139.00 కోట్ల రుణాన్ని ఇవ్వడమైనది.

సంస్థాగత రుణాలు పొందేందుకు " కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను" పంపిణీ చేయవలసిందిగా అన్ని జిల్లాల కలెక్టర్లకు రెవెన్యూ శాఖ(భూ సంస్కరణలు) ఆదేశాలను జారీ చేసింది.

ఇ) లేదండీ.

ఉ.9.30

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, 2010-11 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జరిగిన ఎస్ఎల్బిసి సమావేశంలో ప్రతి ఒక్క బ్యాంకు పరిధిలో 350 మంది చొప్పున 21లక్షల 40వేల మంది కొత్త రైతులకు రుణాలు ఇవ్వాలని అన్నారు. ఇప్పటి వరకు 1లక్ష 80వేల మంది మాత్రమే ఇచ్చారు. మిగిలిన 19 లక్షల మందికి ఎప్పటిలోగా రుణాలు పంపిణీ చేస్తారు? వార్షిక రుణాల క్రింద వ్యవసాయ సంబంధ పద్దుకు రు.8.68 కోట్లు పంపిణీ చేయాలి. కాని తక్కువ శాతం ఇచ్చారు. ఈ వ్యవసాయ సంబంధ పనులకు ఎప్పటిలోగా రుణాలు మంజూరు చేస్తారు?

పావలా వడ్డీ రెండు సంవత్సరాలలో రు.1600 కోట్లు ఇవ్వాలి. ఇప్పటి వరకు బడ్జెట్లో ఎంత కేటాయించారు? ఎంత మంది రైతులకు ఎంత మొత్తం చేరింది? 60 లక్షల మంది కౌలు రైతులకు రుణ పంపిణీ కార్డులు ఇవ్వాలని అన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను, జయతీఘోష్ కమిటీ సిఫారసులను ప్రభుత్వం పట్టించుకోని మాట వాస్తవమా? అవి ఎప్పటిలోగా అమలు చేస్తారు?

జాయింట్ లయబిలిటీ క్రింద 48,523గ్రూప్స్ ఏర్పాటు చేశారు.  ఇంతవరకు 8,225 గ్రూప్స్‌కు మాత్రమే రూ139 కోట్లు ఇచ్చారు.  మిగిలిన వారికి ఎప్పుడు ఇస్తారు?

శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డిః జాయింట్ లయబిలిటీ గ్రూప్స్  ఏర్పాటు చేసి, కౌలు రైతులకు రుణ సౌకర్యం అందించాలని గత సంవత్సరమే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.  ఈ సంవత్సరం అనుకున్న మేరకు చేయలేకపోయాము.  కాని 2011-12  సంవత్సరం నుండి ఖరీఫ్‌కు కౌలు రైతులందరినీ నమోదు చేయడం కాని జాయింట్ లయబిలిటీ గ్రూప్స్‌లో ఏర్పాటు చేయడం కాని వారందరికీ రుణ సౌకర్యం కల్పించే విధంగా  రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖల వారు  ఖచ్చితమైన ఏర్పాట్లు చేయాలనే ఉద్దేశ్యంతో  జనవరి ఫిబ్రవరి నుండి  ఆ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నం అవుతారు.  ఖచ్చితంగా ఏప్రిల్, మే నెల నుండి రుణ వసూలు కల్పించడానికి అవకాశం ఏర్పడుతుంది.

MR.DEPUTY SPEAKER:   Jayathi Gosh report you can add.

శ్రీ వై.ఎస్.వివేకానంద రెడ్డిః అధ్యక్షా, జయతీఘోష్ రిపోర్టును ప్రభుత్వం పట్టించుకోకపోవడం అనేది ఉండదు.  ఆ రికమండేషన్సును అన్నింటిని వీలైనంత త్వరగా  అమలు చేయడానికి, రైతు రాజ్యంగా ఈ రాష్ట్రాన్ని తీర్చి దిద్దడానికి  ప్రయత్నం చేస్తుంది. ప్రభుత్వం ద్వారా రైతులకు   ఎంత మేరకు  ప్రయోజనాలు చేసే అవకాశాలుంటాయో తప్పనిసరిగా చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.   పావలా వడ్డీకి సంబంధించి రైతుల అకౌంట్సుకు చెల్లించవలసిన బకాయిలు త్వరలోనే చెల్లించడం జరుగుతుంది.

## పూతల పట్టు నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల

**ప్రశ్న నెం.4(**2873**)**

Sri P.Ravi -     Will the Minister for Higher Education be pleased to state:

a) Whether  there is any proposal with the Government to set up new Degree Colleges in the Constituencies where they are not established;
b) If so, whether there is any proposal with the Government to establish Degree College in Puthalapattu Constituency of Chittoor District; and
c) if so, the details thereof?

**Minister for Higher Education (Sri C.Damodar Raja Narasimha)**

a) No Sir,
b) So Sir,
c) Does not arise.

శ్రీ పి. రవిః అధ్యక్షా, అన్నిటికీ నో అని సమాధానం చెప్పారు.  పూతలపట్టు నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం.  ఇక్కడ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల  పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక డ్రాపవుతున్నారు. విద్యను బాగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యముతో రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు  విద్యను బాగా ప్రోత్సహించారు.  వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ప్రతి ఒక్క జిల్లాలో ఒక విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలని అన్నారు. ప్రతి కుటుంబంలో ఒకరు విద్యావంతులైతే ఆ

కుటుంబం బాగుపడుతుంది, ఆ ప్రాంతం కూడా బాగుపడుతుంది. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. దానికి నిదర్శనంగా విద్యారంగంలో ఎక్కువ నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాలలో అన్నిటిలోను మంచి విద్యాసంస్థలను స్థాపిస్తే మన రాష్ట్రం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. పూతలపట్టు నియోజక వర్గంలో కనీసం రెండు డిగ్రీ కళాశాలలను స్థాపించాలని కోరుతున్నాను.

శ్రీ దామోదర్ రాజనరసింహ (ఉన్నత విద్యాశాఖ మంత్రి): గౌరవసభ్యులు తెలియచేసినట్టుగా దేశంలోకాని ఏ ప్రాంతంలో కాని సామాజిక రుగ్మతలకు కారణం అవిద్య. అవిద్య తొలగిపోవాలి. అందరూ విద్యావంతులు కావాలని, తర్కించుకునే శక్తి రావాలని రాష్ట్ర చరిత్రలో 248 కాలేజీలలో గత రెండు సంవత్సరాలలో 65 డిగ్రీ కళాశాలలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెసు ప్రభుత్వానికే దక్కుతుంది. పూతల పట్టుకు సంబంధించి కొత్తగా రెండు డిగ్రీ కళాశాలలు అడిగారు. ప్రభుత్వం దగ్గర 71 ప్రతిపాదనలు ఉన్నాయి. భవిష్యత్తులో వాటిని ఎగ్జామిన్ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

## గాజువాకలో కొండవాలు భూముల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం. 5(3012)

శ్రీ సిహెచ్. వెంకటరామయ్య (గాజువాక) – గౌరవనీయులైన రెవెన్యూ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ. విశాఖపట్నం జిల్లాలోని గాజువాక వద్ద కొండవాలు ప్రాంతాలలో పేద ప్రజల ఆధీనంలో ఉన్న భూముల క్రమబద్ధీకరణ కోసం జి.ఒ.ఎం .ఎస్.నెం .44ను జారీ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. మొత్తం 6000 కుటుంబాలకుగాను 2000 కుటుంబాలకు మాత్రమే పట్టాలను జారీ చేయడానికి సంబంధించి వరుస క్రమాన్ని అనుసరించకపోవడమనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఇ. 100 చదరపు గజాలకు తక్కువ స్థలంలో ఆధీనంలో ఉన్న కుటుంబాల నుండి జారీ చేసిన ప్రతి పట్టాకు రూ.15000ల మొత్తాన్ని వసూలు చేసిన విషయం వాస్తవమేనా?

ఈ. అయితే వాస్తవ ఉద్దేశ్యంతో జారీ చేసిన జిఒఎమ్ఎస్ నెం .44ను ఖచ్చితంగా పాటించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):**

అ. అవునండీ, తే.1.1.1998 కంటే ముందు మాత్రమే గాజువాక గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం 11.1.2008 తేదిగల రెవెన్యూ (అసైన్‌మెంట్.1) శాఖ జిఒఎమ్ఎస్ నెం .44లో ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ. లేదండీ. ఆక్రమణల క్రమబద్ధీకరణ కోసం అందిన 5895 దరఖాస్తులలో 11.1.2008 తేదీ గల జీఒఎమ్ఎస్ నెం.44లో పేర్కొన్న తేది లోపల అంటే తే.1.1.1998 నాటికి 2004 దరఖాస్తులు అర్హమైనవని గమనించడమయింది. వాటిని క్రమబద్ధీకరించడమయింది.

ఇ. లేదండీ. 100 చ .గ.లకు లోపల ఆధీనంలో వున్న వారికి పట్టాలను జారీ చేయడంలో అట్టి కుటుంబాల నుండి ఎటువంటి మొత్తాలను వసూలు చేయలేదు.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.40

శ్రీ సిహెచ్. వెంకట రామయ్య : అధ్యక్షా, 1998 వరకూ ఇన్‌కార్పొరేట్ అయినటువంటి భూములను రెగ్యులరైజ్ చేయాలని 2008 లో జీ.ఓ.నెం. 44 ను విడుదల చేయడం జరిగింది. కొండప్రాంతాలలో ఉన్న 534 ఎకరాల భూమిని రెగ్యులరైజ్ చేయాలని ఒక జీవో ఇచ్చారు. ఆ జీవో ద్వారా 1998 వరకూ ఇన్‌కార్పొరేట్ అయినటువంటి భూములకు సంబంధించి 2000 పట్టాలు మంజూరు చేయడం జరిగింది. తరువాత, రెండు, మూడు సంవత్సరాలలో పేద వాళ్లు కొండ ప్రాంతాలలో నివాసాలను ఏర్పరచుకున్నారు. ప్రభుత్వం వారు, వారికి, రోడ్లు, ఎలక్ట్రిసిటీ, వాటర్ సదుపాయం అన్నీ కల్పించడం జరిగింది. వాళ్లకు పట్టాలు మంజూరు చేయకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. దళారులు పట్టాలు ఇప్పిస్తామని ఏడిపిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. "సి " ప్రశ్నకు నేను అడిగిన దానికి ప్రత్యామ్నాయంగా వేరే విధంగా రాయడం జరిగింది. వంద గజాల లోపు కొండ ప్రాంతాలలో ఉన్న మిగిలిన ఆరు వేల కుటుంబాల పేద ప్రజల నుండి మినిమమ్ పదిహేను వేల రూపాయలను ఛార్జ్ చేసి వారికి శాశ్వత పట్టాలను మంజూరు చేయాలని, వంద గజాల కంటే ఎక్కువ ఉన్నవారికి గజానికి అయిదు వందల రూపాయల చొప్పున, ప్రభుత్వం డబ్బుని తీసుకొని ఆ రకంగా వారికి శాశ్వత పట్టాలను ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కొండ ప్రాంతాలలో గతంలో కార్మికులు నివశించే వారు. అది చాలా వెనుకబడి ఉంది. అంతేకాకుండా, మున్సిపాలిటీ కార్పొరేషన్‌లో విలీనం అవడం వల్ల సరైన అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. కార్పొరేషన్ ద్వారా ముప్పై శాతం జె.ఎన్.ఎన్.యు.ఆర్. ఎం కింద కొన్ని పథకాలను పెట్టినప్పటికీ గ్రాంట్ లేకపోవడం వల్ల కార్యక్రమాలు జరగడం లేదు. ఈ రెవెన్యూలో వచ్చినటువంటి డబ్బును కూడా కార్పొరేషన్‌కి ఇచ్చినట్లయితే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అంతే కాకుండా హౌస్ కమిటీ, 262 ఎకరాల భూమిని "నో మ్యాన్ ల్యాండ్ "గా డిక్లేర్ చేయడం జరిగింది. 2003 సంవత్సరంలో జీ.ఓ.నెం. 7 ను రిలీజ్ చేసినప్పుడు బానోజీ ఎస్టేట్ వారు మాకు కూడా 33% వాటా వస్తుందని కోర్టుకు వెళ్లడం జరిగింది. 2006 సంవత్సరంలో కోర్టు ఆ కేసును డిస్మిస్ చేయడం జరిగింది. " నో మ్యాన్ ల్యాండ్'' అంటే అప్పుడు బానోజీ ఎస్టేట్ వారు అమ్ముకొని ప్రభుత్వానికి ఎక్సెస్ ల్యాండ్‌గా చూపించకపోవడం వల్ల అది నో మ్యాన్ ల్యాండ్‌గా ఉండిపోయింది. సిటీ అంతా డెవలప్ అయ్యింది. తప్పనిసరిగా 166 జీవో దీనికి అమలు అయ్యే విధంగా, దానికి ఏదో ఒక రేటు ఫిక్స్ చేసి శాశ్వతంగా రెవెన్యూ వారు వాళ్లకి అధికారాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, సభ్యులు అడిగిన 'సి' ప్రశ్న ఏమిటంటే, వంద చదరపు గజాలకు తక్కువ స్థలంలో ఆధీనంలో ఉన్న కుటుంబాల నుండి జారీచేసిన ప్రతి పట్టాకు రూ. 15,000/- మొత్తాన్ని వసూలు చేసిన విషయం వాస్తవమేనా అని అన్నారు, దానికి నేను లేదండీ అని చెప్పాను. నా ఉద్దేశ్యం అది కాదు, మిగిలినటువంటి వాళ్లకు కూడా ఇస్తాము. ఇప్పటికే 2900 అప్లికేషన్స్ వచ్చాయి, మిగిలినటు వంటి వారు కూడా ఇళ్లు కట్టుకున్నారు కాబట్టి ఇవ్వాలి అన్నారు. టోటల్ అప్లికేషన్స్‌లో 2004 మందికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అందులో వంద గజాల లోపు ఉన్నటువంటి 906 మందికి ఉచితంగా పట్టాలు ఇవ్వడం జరిగింది. వారి దగ్గర డబ్బు వసూలు చేయడం లేదు. ఓవర్ అండ్ అబవ్ 100 sq.yards ఉన్నటువంటి

వాళ్లు 1098 మంది ఉన్నారు. వాళ్ల దగ్గర మినిమమ్ వసూలు చేయడం జరిగింది. 100-200 sq. yard s లోపు అయితే 20 రూపాయలు, 200-400 sq.yards లోపు అయితే 50 రూపాయలు ఛార్జ్‌చేయడం జరిగింది. 400-100 sq.yards కి 1990 మార్కెట్ వాల్యూ ప్రకారం ఛార్జ్ చేయడం జరిగింది. 3894 కేసులు రిజల్ట్ అయ్యాయి. వేకెంట్ ప్లాట్స్ కి 615 మంది అప్లై చేశారు. ఇప్పుడు వారు పేర్కొన్నటువంటి విధంగా G.O.Ms.No. 166 ఏదైతే ఉందో, 2003 సంవత్సరం ఆక్రమణలో ఉన్నటువంటి వారు .... 1998 సంవత్సరానికి ముందు ఉన్నటువంటి వారికి మనం చేసాము. ప్రభుత్వం ఆషామాషీగా చేసింది కాదు. ఒక హౌస్ కమిటీ వెళ్లి చూసి సిఫారసు చేశారు. కేబినెట్ సబ్ కమిటీ సూచించారు. వాటిని బేస్ చేసుకొని, 1998 సంవత్సరాన్ని కట్ ఆఫ్ డేట్‌గా పెట్టుకొని ఇవ్వడం జరిగింది. G.O.Ms.No. 166 క్రింద ఇవ్వండి అంటున్నారు. 575 మందిలో 166 జీవోకు అర్హులుగా మేము కూడా గుర్తించడం జరిగింది. ఈ డిసెంబర్ 31 వతేదీ లాస్ట్ డేట్. I request the Hon'ble Member that వాళ్లల్లో చైతన్యం తీసుకురమ్మనండి. వాళ్ల చేత అప్లై చేయించమనండి. 166 జీవోకు అర్హులైన వారికి తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది. ఆ వచ్చే డబ్బు అక్కడే ఉపయోగించాలని అన్నారు. నా పక్కనే ఫైనాన్స్ మినిస్టర్ ఉన్నారు. నేను అలా చేసి నా సీటును ఖాళీ చేయిస్తారు అధ్యక్షా.

## బి.ఓ.టి. ప్రాతపదికపై రహదారులు

ప్రశ్న నెం. 6 (3170)

సర్వశ్రీ టి. నాగేశ్వర రావు (ఖమ్మం), జి. ముద్దుకృష్ణమ నాయుడు(నగరి), టి.వి. రామారావు (కొవ్వూరు), పి. రాములు (అచ్చంపేట), పి. వెంకట రత్నయ్య (సూళ్లూరుపేట), ఎం.లింగారెడ్డి (పొద్దుటూరు) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. బి.ఓ.టి పద్ధతిపై రహదారులను నిర్మించనున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, రహదారుల వారీగా వ్యయం వివరాలు ఏమిటి,

ఇ. సదరు బి.ఓ.టి పద్ధతి కోసం ప్రభుత్వం అనుసరించే విధివిధానాలు ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ. అవునండీ

ఆ.

| ప్రాజెక్టు పేరు | మొత్తం ప్రాజెక్టు వ్యయం (రూ. కోట్లలో) |
|---|---|
| ఏలూరు - గుండుగొలను - కొవ్వూరు రోడ్డు 81/349 వద్ద ప్రారంభమవుతూ రాజమండ్రి వైపు 903/337 కి.మీ వద్ద కలుస్తూ గోదావరి నదిపై ప్రధాన వంతెన నిర్మాణం | 593.00 |
| 28.200 కి.మీ నుండి 235.058 (ఎన్‌హెచ్.1) వరకు హైదరాబాదు - కరీంనగర్ - రామగుండం రోడ్డును నాలుగు | 1358.19 |

లేన్ల రోడ్డుగా చేయడం

కి.మీ. 0.00 నుండి 212.500 (ఎన్‌హెచ్. 2) వరకు 1196.84
నార్కెట్‌పల్లి - అద్దంకి - మేదరమెట్ల రోడ్డును నాలుగు
లేన్ల రోడ్డుగా చేయడం

59/2 కి.మీ నుండి 116/80 కి.మీ వరకు పూతలపట్టు - సవివరమైన సాధ్యతా నివేదికను
నాయుడుపేట రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా చేయడం ఖరారు చేయడం
జరుగుతున్నది

------------------------------------------------------------------------------------------------------------

ఇ. బిఓటి / పిపిపి పద్ధతి విషయంలో అనుసరిస్తున్న విధివిధానాలు కేంద్రప్రభుత్వ ప్రణాళికా సంఘం రూపొందించిన, నిర్దిష్టపరచిన మార్గదర్శకాలు, పత్రాలు, కార్యవిధానాల ప్రకారం ఉన్నాయి. రాయితీదారు బిడ్డింగు, ఖరారు దిగువ పేర్కొన్న విధంగా వివిధ దశలలో ఉన్నాయి.

1. రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన్‌ను (ఆర్ఎఫ్‌క్యూ) ఆహ్వానించడం ద్వారా బిడ్డర్ల ప్రీ - క్వాలిఫికేషన్
2. సాంకేతిక మదింపు కమిటీ ద్వారా బిడ్డర్ల షార్ట్ లిస్టింగ్
3. రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పి) ద్వారా షార్ట్‌లిస్ట్ చేయబడిన బిడ్డర్ల నుండి ఆర్థిక బిడ్లను ఆహ్వానించడం
4. ఆర్థిక మదింపు కమిటీ ద్వారా ఆర్థిక బిడ్ల మదింపు
5. ప్రభుత్వం బిడ్లను ఆమోదించడం
6. క్లెయింటు ఒప్పందం కుదుర్చుకోవడం

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, మంత్రి గారు బి.ఓ.టి పద్ధతి పై నాలుగు ప్రాజెక్టులను టేకప్ చేయడం జరుగుతుందని అన్నారు. ఒకటి గోదావరి మీద రెయిల్ బ్రిడ్జి, మిగతావి మూడు రో డ్లు తీసుకుంటామని చెప్పారు. మా శాఖ యొక్క స్పెసిఫికేషన్ ప్రకారం మనం తీసుకుంటున్నామని చెప్పారు. ఇదే అసెంబ్లీలో రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్లియర్‌గా మేము చెప్పడం జరిగింది. ఇందులో దాదాపు 510 కోట్ల రూపాయలు, అంతకు ముందు వాళ్లే చేసిచ్చిన అంచనాలకు ఎక్కువగా అంచనాలు వేశారు. అవినీతి ఎక్కువగా జరిగిందని మేము స్పెసిఫిక్‌గా చెప్పాము. ఆ రోజు, పూతలపట్టు - నాయుడు పేట అప్ టు రేణిగుంట వరకూ జాతీయ రహదారి అయ్యింది, రేణిగుంట నుండి నాయుడు పేట దాకా జాతీయ రహదారిగా చేయమని అభ్యంతరం వెళ్లింది. దానిని మేము తీసుకోవడం లేదు, దానిని విరమించుకుంటున్నాము అని అన్నారు. ఈ రెండింటి విషయంలో అంతకు ముందు వాళ్లు ఒక అంచనా ఇచ్చారు.

ఉ.9.50

వారు చెప్పినట్లు ఇపుడే మంత్రిగారు చెప్పారు. అన్నీ అయిన తరవాత ఆర్థికంగా ప్రీ-క్వాలిఫికేషన్‌లో ఎవరు క్వాలిఫై అవుతారో వారు బిడ్స్ వేస్తారు. మొదట బిడ్లు వేశారు. ముప్పై సంవత్సరాలుగా టోల్ వసూలు చేసుకుంటామని, వయబిలిటీ గ్యాప్ కింద ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం లేదని ఒప్పుకున్నారు. దాని తరవాత వాహనాలు తక్కువగా తిరుగుతున్నాయనే పేరుతో మాకు ఖర్చు ఎక్కువ అవుతుందని వారు తరవాత ఇచ్చిన దానిలో కోరారు. ఆ విధంగా అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డు 207 కి.మీ రాంకీ-ఐటిఎంఎల్ జాయింట్ వెంచర్‌కు ఇచ్చారు. ఆ పని విలువ 1198 కోట్లు. హైదరాబాదు- కరీంనగర్-రామగుండం రోడ్డు 202 కి.మి. మాత్రమే. అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డుకన్నా 5 కి.మి. తక్కువ. దీనిని 1358 కోట్లకు ఇచ్చినట్లు మంత్రిగారు చెప్పారు. దీనిలో కూడా 200 కోట్ల పైన ఎక్సెస్‌గా ఇచ్చారు. ఈ కంపెనీ గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్. మీ పార్టీ అనగా రూలింగ్ పార్టీ ఎంపీకి సంబంధించింది. 5 కి.మి.ల దూరం తక్కువైనా కూడా ఎక్కువ రేటుకు మీ పార్టీకి చెందిన ఎంపీ కంపెనీ అయిన గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్‌కు కట్టబెట్టారు. ఈ రెండింటికీ అంతకు ముందు ఇచ్చిన దానిలో అనగా అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డులో 226 కోట్లు ఎక్సెస్ కాగా హైదరాబాదు- కరీంనగర్-రామగుండం రోడ్డుకు 282 కోట్లు ఎక్సెస్ ఇచ్చారు. అంటే దాదాపు 500 కోట్ల రూపాయలు ఎక్సెస్‌గా ఇచ్చారు. అంతకు ముందు 30 శాతం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వడంలేదు. కానీ ఇపుడు ఇస్తున్నారు. అది కూడా 30 సంవత్సరాలు టోల్ వసూలు చేసుకోవడానికి ఇస్తున్నారు. ఈ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేపట్టకూడదు అన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యగారు సభలో చెప్పిందేమంటే – ఈ రెండింటినీ పరిశీలిస్తామని చెప్పారు. కెఎంసి సంస్థకు కేటాయించిన పనిని క్యాన్సిల్ చేస్తామని చెప్పారు. మిగిలిన రెండింటినీ ఎగ్జామిన్ చేస్తామని, మీరు చేసిన ఆరోపణను పరిశీలిస్తానని, ఇది అన్యాయమేనని, ఎందుకు జరిగిందో మరలా అసెంబ్లీకి నేను వస్తానని, చెబుతానని చెప్పారు. కానీ ఆ రెండు రోడ్లను మీరు మరలా ఆ సంస్థలకే ఇచ్చినట్లు మీరు చెబుతున్నారు. పరిశీలనలో ఉందని చెబుతున్నారు. ఇదేమి అన్యాయం? కొత్త ముఖ్యమంత్రిగారూ, మీరు కూడా ఆరోజు స్పీకర్‌గా ఉన్నారు. రోశయ్యగారు అప్పుడు ముఖ్యమంత్రిగా చెప్పినది మీరు స్పీకర్‌గా ఉండి క్షుణ్ణంగా విన్నారు. దయచేసి మీరైనా జోక్యం చేసుకోవాలి. ఇలా చేయడంవలన ప్రజలమీద భారం పడుతుంది, ప్రజలను దోపిడీ చేసినట్లు అవుతుంది. రోడ్డు నిర్మాణానికయ్యే ఖర్చులో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున నిధులు ఇచ్చినపుడు కాంట్రాక్టరు 30 ఏళ్ల వరకు టోల్ వసూలు చేసుకుంటాడు. ఇది కాకుండా ఇంకా ఏదైనా...........

(శ్రీ ధర్మాన ప్రసాదరావుచే అంతరాయం)

ఇది వాస్తవం కాదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ముద్దుకృష్ణమనాయుడుగారూ, ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు టెండర్ పిలిచినపుడు జరిగిన ఇర్రెగ్యులారిటీస్ ఏమిటో స్పెసిఫిక్‌గా చెప్పలేదు. వారు వేసిన ప్రశ్న పూర్తిగా చూడండి. అది గాయత్రీ కంపెనీ అని, కాంగ్రెస్ పార్టీకి చెందినవారికి ఎందుకిచ్చారని, ఆ రోడ్లను ప్రభుత్వమే ఎందుకు చేయకూడదని, అందులో వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఊరకనే ఆరోపణలు చేస్తున్నారు. ఇది అసెంబ్లీ. కొశ్చన్‌కు సంబంధించి స్పెసిఫిక్‌గా అడగండి. ఎక్కడ పొరపాటు జరిగిందో మీరు స్పష్టంగా అడిగితే మేం సమాధానం చెబుతాం. ఎవరినైనా అలా అబ్యూస్ చేయడం సీనియర్ సభ్యులుగా మీకు కరెక్ట్ కాదు. ఆరోపణలు స్పెసిఫిక్‌గా చెప్పండి.

ఎక్కడైనా ప్రొసీజర్ డీవియేట్ అయ్యామా? మీరు చెప్పిన తరువాత మేం సమాధానం చెబుతాం. నేను కూడా ఆరోపణలు చేయగలను. మీ చంద్రబాబునాయుడుగారు చేశారని నేను కూడా ఆరోపణలు చేయగలను.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

పనికిమాలిన మాటలు మాట్లాడడం వలన ప్రయోజనం ఉండదు. ముఖ్యమంత్రిగారు ఆరోజు ఏమి చెప్పారో నావద్ద ఉంది. మీరు స్పెసిఫిక్‌గా అడగండి. ఎక్కడ పొరపాటు జరిగిందో చెప్పండి. తప్పకుండా ఆన్సర్ చేస్తాం.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయడుః రోశయ్యగారు ముఖ్యమంత్రిగా సభలో ఏమి అన్సర్ చెప్పారో చూడండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు.

MR.DEPUTY SPEAKER: I will give you one more opportunity. What is your question?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః హైదరాబాదు-విజయవాడ జాతీయ రహదారిని కూడా బిఓటి కింద ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌హెచ్ఏఐకి కాంట్రాక్టు సంస్థ 2,000 కోట్ల రూపాయలు చెల్లించింది. ఇక్కడ మనం ముప్పై శాతం మనం ఎదురు ఇస్తున్నాం. ఆరోజు సభలో ఈ విషయమై ప్రస్తావన వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు ఏమి సమాధానం ఇచ్చారో మీరు చెప్పండి. ఆ రోజు మేం ఎలిగేషన్ చేశాం. కొత్తగా చేసిన ఎలిగేషన్ కాదు. రోశయ్యగారు మేం చెప్పినదానిపై స్పందిస్తూ, నాకు కూడా దీంట్లో డౌట్ ఉందని, మేం పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు వేసిన ప్రశ్న పైన స్పెసిఫిక్‌గా ఎటువంటి సమాధానం రాబట్టాలో మంత్రిగారిని అడగండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః నేను స్పెసిఫిక్‌గానే అడుగుతున్నాను. మొదట ఇచ్చిన అంచనాలను పెంచినపుడు మీరు ఎందుకు పరిశీలించలేదు? రోశయ్యగారు ముఖ్యమంత్రిగా సభలో ఇచ్చిన హామీని ఎందుకు అమలుచేయడంలేదు? పరిశీలించకుండా ఎందుకు చేస్తున్నారు? మొట్టమొదట బిడ్ అంచనా కన్నా ఆ రెండు రోడ్లపై 500 కోట్లకు పైగా ఎక్కువగా ఇచ్చారు. వయబిలిటీ గ్యాప్ ఇస్తున్నారు. మొదట ముప్పై సంవత్సరాలు టోల్ వసూలు చేసుకొనేందుకు పరిమితమైంది. అపుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చే పరిస్థితి లేదు. అంచనాలు రీసబ్మిట్ చేసి 500 కోట్లకు పైగా ఎక్సెస్‌గా వారికి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయమై ఇంతకు ముందు కూడా ఈ సభలోచర్చ జరిగింది. రోశయ్యగారు ముఖ్యమంత్రిగా పరిశీలిస్తామని చెప్పారు. ఆ పరిశీలన ఏమైంది? దానికి సంబంధించిన ఫైల్స్ సభ ముందు పెట్టమని చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, 2006లో దేశవ్యాప్తంగా క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక స్కీమ్ క్రియేట్ చేసింది. ఆ స్కీం కింద ప్రతి రాష్ట్రంలోని కొన్ని ప్రాజెక్టులను ఐడెంటిఫై చేసి వరల్డ్ బ్యాంక్‌తో స్టడీ చేయించిన తరువాత కొంత ఫైనాన్స్ వారు అందించే పద్ధతి దీనిలో ఉంది. ఆ పథకంలో

భాగంగా సభ్యులు అడిగిన మూడు రోడ్లు టేకప్ చేశాం. అందులో పూతలపట్టు-రేణిగుంట రోడ్డును నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా నేరుగా టేకప్ చేయడంవల్ల అది మధ్యలో ఆగిపోయింది. దానిలో మిగిలిన రోడ్డును చేయడానికి పరిశీలిస్తున్నాం. అది జరుగుతుంది. రోడ్డు రోడ్డుకు కంపారిజన్ ఏమిటి? బీవోటీ పద్ధతిలో అన్ని ప్రాజెక్టులకు విధానం ఒకే విధంగా ఉంటుంది. ఒక్కో రోడ్డుకు ఒక్కో పద్ధతి ఉండదు. ఎన్ని సంవత్సరాలు ఉండాలనే పద్ధతులన్నీ దేశవ్యాప్తంగా ఒకే విధంగా, ఒకే పద్ధతిలో ఉంటాయి.

(తెదేపా సభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్‌నుంచి అంతరాయం)

కూర్చోండి నరేంద్రగారూ. మీరు వినండి. వైల్డ్ ఎలిగేషన్ చేయడం, ఎలిగేషన్స్ చేసి వదలివేయడం కరెక్ట్ కాదు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రాజెక్ట్ ఒక విధంగా, మధ్యప్రదేశ్‌లో ఒక విధంగా ఉండదు. అన్నింటికీ ఒకే పద్ధతిలో టెర్మ్స్ అండ్ కండిషన్స్ ఉంటాయి. వారు అడిగింది వయబిలిటీ గ్యాప్ ఫండ్‌మీద టెండర్ ప్రక్రియ జరుగుతుంది. దానికి పెద్ద ప్రొసీజర్ ఉంది కాబట్టి ఫాలో అవుతుంటాం. ఎక్కడైనా ప్రొసీజర్ డీవియేట్ అయ్యామా? సెన్సెస్‌కు సంబంధించి గతంలో రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు సభలో ఈ అంశం ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగారు అప్పుడు సభలో చెప్పిన సమాధానం కూడా నాదగ్గర ఉంది. మీరు చెపుతున్నట్లుగా ఆయన చెప్పలేదు. ఆయన అప్పుడు సభలో చెప్పింది నేను వినిపిస్తాను చూడండి.

> "ఈ రోడ్డుకు సంబంధించిన సరైన సెన్సెస్ లేదని అన్నారు. ఒరిజినల్‌గా 2007లో మొట్టమొదటిసారి సెన్సెస్ రికార్డు చేశారు. ఎన్‌కెఆర్ రహదారిలో 20,493. కంప్లైంట్స్ వచ్చిన తరవాత మరలా వెరిఫికేషన్ చేయిస్తే ఆ నంబరు 22,503కు పెరిగింది. కనుక 2007లో ఉన్నటువంటి ఫిగర్ 20,493 తప్పు కాదు, కరెక్టని నిర్ధారణ అయింది. అలాగే ఎన్ఏఎం రోడ్డులో 2007 సర్వే ప్రకారం 13,991గా ఉంది. దానిని రీసర్వే చేయిస్తే 2009లో 15,751గా ఉంది. అంటే ట్రాఫిక్ పెద్దగా పెరగనట్లే. పూతలపట్టు-నాయుడుపేట రోడ్డులో 2007లో 14056గా ఉంది. అయితే 2009 సెన్సెస్‌లో15973కు పెరిగింది. అంటే సెన్సెస్ సేకరణలో గతంలో ఇచ్చిన సెన్సెస్ కరెక్ట్‌గా ఉన్నాయని ఎస్టాబ్లిష్ అయింది" అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చేయవలసిన దానిలో కరెక్ట్ స్టెప్స్ తీసుకోవడానికి ముందూ, వెనక లేదు. మనం తీసుకొనే స్టెప్స్‌వలన ప్రయోజనం కలగాలి". ఛటర్జీగారిని మార్చడానికి మీరు అడగినట్లున్నారు. దానికి సమాధానంగా చెబుతూ, "ఛటర్జీగారిపై ఆరోపణలకు ఏ సంబంధం లేదు. ఎవరో ఇంజనీర్లను బెదిరిస్తున్నారని అన్నారు. దానికి సంబంధం లేదు. I will get it enquired. వారు మూడు కంపెనీలని చెప్పారు. నాకు తెలిసినంతవరకు టెండరు సిస్టమ్‌లో ఒక్కొక్క పనికి 7,8,10,12 టెండర్లు వస్తాయి. వాటిని ప్రాసెస్ చేసి ఎవాల్యుయేట్ చేసినపుడు ఒక కంపెనీ ఎల్1గా వస్తుంది. మూడు కంపెనీలవారు మూడు వేశారో, లేదో తెలియదు. ఎవాల్యుయేషన్ కరెక్ట్‌గా జరిగిందో, లేదో చూస్తాను. ఎల్1 నిర్ధారణ అయిన తరవాత దానిని క్యాన్సిల్ చేస్తే రాబోయే రిపర్‌కషన్స్ ఏమిటి, ప్రయోజనం జరుగుతుందా, నష్టం జరుగుతుందా? తరవాత రిస్క్ ఉందా, లేదా చూస్తామని కూడా చెప్పాను."

అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారు చెప్పింది. మీరు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు క్యాన్సిల్ చేస్తామన్నారని అన్నారు. అది కరెక్ట్ కాదు. అలా వక్రీకరించడంకరెక్ట్ కాదు. స్పెసిఫిక్‌గా అడగండి. ఇప్పుడు కూడా అడగండి.

(తెదేపా సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడునుంచి అంతరాయం)

ఈ ప్రక్రియలో ఎక్కడ పొరపాటు జరిగిందో మీరు చెబితే ఇపుడు కూడా చూస్తాను.

ఉ.10.00

## రాష్ట్రంలో గిడ్డంగులు

ప్రశ్న నెం.7(3030)

సర్వశ్రీ జి.కిషన్‌రెడ్డి, బండారు సత్యానందరావు (కొత్తపేట), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), కె.మురళీ మోహన్(రాజాం), ఎ.మోహన్(మానకొండూరు), కె.కన్నబాబు (కాకినాడ), డా.జయ ప్రకాశ్ నారాయణ్(కూకట్‌పల్లి) – గౌరవనీయులైన పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, శాసన వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రైతుల నుండి వ్యవసాయ ఫలసాయాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) వరి, ఇతర ఆహార ధాన్యాలను నిల్వ చేయడానికి సరిపడిన గోదాములను రాష్ట్ర ప్రభుత్వం కలిగి లేదన్న విషయం వాస్తవమేనా ;

ఇ) రాష్ట్రంలో రాష్ట్ర, కేంద్ర గోదాముల రెండింటిలో లభ్యంగా వున్న ఖాళీ స్థలం, ఇప్పటి వరకు దీనిలో వినియోగించుకొనిన స్థలం వివరాలు ;

ఈ) ప్రస్తుత సీజన్ కోసం క్రొత్త సరకు నిల్వకు కావాల్సిన ఖాళీ స్థలం ఎంత?

**పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ డి.శ్రీధర్ బాబు) :**

అ) లేదండీ.

ఆ) అవునండీ. అయితే అవసరాలను తీర్చడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.

ఇ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది. **(అనుబంధం-3)**

ఇ) భారత ఆహార సంస్థ 08.12.2010 తేదీ నాటికి 10.82 లక్షల మెట్రిక్ టన్నుల కొత్త సరకును నిలువ చేసేందుకు ఖాళీ స్థలాన్ని కలిగి వుంది. రాష్ట్రంలో పిడిఎస్ కోసం ప్రతి నెల దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలను వినియోగిస్తారు. దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడమవుతుంది. ఆ విధంగా, మిల్లర్ల నుండి లెవి కొత్త నిల్వలను స్వీకరించడానికి ఎటువంటి సమస్య వుండదు.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో వేర్ హౌస్‌ల కొరత చాలా ఉందన్న విషయం మంత్రి గారు కూడా అంగీకరించాల్సిన అవసరం ఉంది. ఎఫ్‌సిఐ గోదాముల్లో 89 శాతం వరకు ధాన్యం నిండి ఉంది. అద్దెకు తీసుకున్న గోదాముల్లో 102 శాతం ధాన్యం నిండి ఉంది. ఈ వేర్ హౌస్‌ల్లో, మన రాష్ట్రంలో బియ్యం పేరుకు

పోయిన కారణంగా చాలా పెద్ద యెత్తున బియ్యం పాడై పోతున్నది. దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం రూ.50 వేల కోట్ల విలువైన ఆహార ధాన్యాలు వేర్‌హౌస్‌ల్లో పాడై పోయాయి. మన రాష్ట్రంలో సుమారు 50, 60 గోడౌన్లను విజిట్ చేశాము ఎఫ్‌సిఐ గోడౌన్లలో గానీ, ఇతర గోడౌన్లలో గానీ చాలా గోడౌన్లలో బియ్యం పాడై పోయింది. బియ్యం పురుగు పట్టింది, ముక్కి పోయింది. ఎలుకలు, పందికొక్కులతో బియ్యం పాడై పోతున్నది. మన రాష్ట్రంలో బాయిల్డ్ రైస్‌ను వాడము. వాటిని కేరళ లాంటి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలి. అవి పెద్దయెత్తున మన రాష్ట్రంలో ఉన్నాయి. బాయిల్డ్ రైస్ ఎంత క్వాంటిటీ ఉన్నాయో చెప్పాలి.

రాష్ట్రంలోని రైస్‌ను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం కొరకు రైల్వే రేక్స్ దొరకడం లేదు. ఎందుకంటే రైల్వే డిపార్టుమెంటులో ఉన్న అవినీతి కారణంగా బియ్యం ఎగుమతికి రైల్వే రేక్స్ ఇవ్వడం లేదు. ఆ విషయంలో ఆలోచన చేసి మన రాష్ట్రంలో ఉన్న బాయిల్డ్ రైస్‌ను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం కోసం వెంటనే చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల వేర్ హౌసెస్‌ను కొత్తగా నిర్మించాలని నిర్ణయించింది. అందులో మన రాష్ట్రానికి 4.55 లక్షల మెట్రిక్ టన్నులకు మాత్రమే అనుమతించింది. ఎందుకంటే ఇప్పటికే మన రాష్ట్రంలో వేర్‌హౌస్‌ల కొరత చాలా ఉంది. కేంద్ర ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల వేర్‌హౌస్‌లను ఎఫ్‌సిఐ ద్వారా నిర్మిస్తామని చెప్పి మన రాష్ట్రానికి అతి తక్కువగా కేటాయించింది. మన రాష్ట్రంలో ఉత్పత్తి ఎక్కువ ఉంటుంది, ఎఫ్‌సిఐ గోడౌన్ల అవసరం కూడా ఎక్కువగా ఉంటుంది కానీ మన రాష్ట్రానికి ఇవ్వడం లేదు. ఆ విషయంలో మన రాష్ట్రానికి ఎఫ్‌సిఐ వేర్‌హౌస్‌ల నిర్మాణానికి జరుగుతున్న వివక్షతలో గానీ అన్యాయంలో గానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. చాలా బియ్యం పాడై పోతున్నాయి.

MR.DEPUTY SPEAKER: Kishan Reddy garu, we have already discussed. Go directly into the question.

శ్రీ జి.కిషన్ రెడ్డి : నా నియోజక వర్గంలో ఎస్సీ హాస్టల్స్ ఉన్నాయి. అక్కడ బయట మార్కెట్‌లో రూ.27/-లు, రూ.28/-లకు తెచ్చి ఎస్సీ, బీసీ హాస్టళ్లలో, ఖ్టిఫ్ఫ్టు క్చుబ్ఛ్ఫీ ఏహొట్ఛజాటలో బియ్యం కొనుగోలు చేస్తున్నాం. మరొక వైపు టన్నుల కొద్దీ బియ్యం ముక్కిపోతున్నది, పాడై పోతున్నది, పందికొక్కులు తింటున్నాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు కలుగజేసుకొని ఈ బియ్యాన్ని పేదలకు పంచాలని చెప్పింది. పేదలకు పంచకున్నా కనీసం బీసీ, ఎస్సీ విద్యార్థులు మేనేజ్ చేస్తున్న హాస్టళ్లకన్నా ఆ బియ్యం ఇస్తే ఆ గోడౌన్లలో కొంత ఖాళీ ఏర్పడుతుంది. మన రాష్ట్రంలో 36 పట్టణాల్లో 59 గోడౌన్లను నిర్మించాలని నిర్ణయించారు. అందులో కూడా అవినీతి జరుగుతున్నది. అదే సామర్థ్యం ఉన్నటువంటి ఎఫ్‌సిఐ గోడౌనలో 5 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన ఒక్కొక్క వేర్‌హౌస్‌కు కోటి 20 లక్షల రూపాయల ఖరీదు ఉంటే మన రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న అదే సామర్థ్యం కలిగిన వేర్‌హౌస్‌లకు కోటి 50 లక్షల రూపాయల ఖరీదుతో అదనపు ఖర్చు పెట్టి మరీ నిర్మిస్తున్నారు. రోశయ్య గారు రాజీనామా చేయబోయే ముందు టెండర్ వేశారు. ఈ మంత్రి వర్గం రాక ముందు టెండర్స్ ఓపెన్ చేశారు.

MR.DEPUTY SPEAKER: Kishan Reddy garu, I don't have to remind you. What is the question? Where are you going?

శ్రీ జి.కిషన్‌రెడ్డి ః మన రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న వేర్‌హౌస్‌లు ఎప్పటి లోపల నిర్మిస్తారు? బాయిల్డ్ రైస్‌ను ఏ రకంగా బయట రాష్ట్రాలకు పంపిస్తారు? గోడౌన్ల సామర్థ్యం విషయంలో ఏ రకంగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Deputy Speaker Sir, my demand as also my request to the Government is that 100 Muslim youth were arrested and they were booked in the cases and the cases were not proved. They were acquitted. Their lives have been spoilt. They were tortured like anything. They are educated youth. Still they do not have respectful job. Kindly apologize to them and bring some confidence in them. Give compensation to them and order an enquiry against the officers who are responsible for such a blunder. The Press and Media went on circulating just one thing: "ISI and Muslims behind the Blast". On our demand, Dr.Y.S.Rajasekhar Reddy, late Chief Minister had handed over the case to CBI. If the case could not have been handed over to the CBI, we would not have come to know the fact that it was the RSS, it was the Abhinava Bharati and other Sangh Pariwar elements responsible for these bomb blasts. Now that the CBI has charge-sheeted them, don't you think it is the responsibility of the Government?

جناب اکبرالدین اویسی: صاحب! کیا آپ نہیں سمجھتے کہ یہ حکومت کی ایک اخلاقی ذمہ داری ہے کہ وہ مسلمانوں سے معافی مانگے اور confidence-building measures کرے اور کہے کہ ہاں! ہم سے غلطی ہوئی ہے، ہم پولیس کی طرف سے معافی مانگتے ہیں۔ کیا اس میں کسی کی عزت جانے والی ہے؟ ایسا کرنے سے confidence build ہوگا صاحب، اور ایک اعتماد آئے گا۔ جب عثمانیہ یونورسٹی میں گڑبڑ ہوئی، تو کیا آپ نے وہاں جا کر فائرنگ کی؟ آپ فائرنگ کرتے ہیں تو مسجد میں جا کر فائرنگ کرتے ہیں۔ تو میں اس سلسلہ میں کہہ رہا ہوں کہ آپ متاثرہ مسلمانوں کے لئے معاوضہ کا اعلان کیجئے اور ان سے معافی مانگئے۔ ہم کو اس سے زیادہ کچھ نہیں چاہئے۔ میری پارٹی نے پچاس لاکھ روپے خرچ کرکے ان نوجوانوں کی رہائی عمل میں لائی، اب تک بیس لاکھ روپے متاثرہ لوگوں میں تقسیم کئے، اور ان کو آٹو خرید کر دئے، جبکہ حکومت نے ان کے لئے کچھ نہیں کیا۔ آپ کیوں نہیں بولتے کہ ہاں، ہم سے غلطی ہوئی ہے، اس لئے ہم مسلمانوں سے معافی مانگتے ہیں۔ بس ہم کو اور کچھ نہیں چاہئے۔ کیا حکومت اتنا بھی confidence-building measure نہیں کرسکتی؟ صاحب! مسلمانوں کے ساتھ اتنا ظلم کیا گیا۔ آج تک بھی وہ نوجوان چل نہیں سکتے۔

ఉ.11.00

SRI AKBARUDDIN OWIASI: (contd.) Sir, the Muslim youth who have been acquitted are still being shown as 'absconding' and are being harassed.

MR.DEPUTY SPEAKER: The Minister had assured you that she will review case by case.

SRI AKBARUDDIN OWIASI: Sir, women had gone for agitating against the arrest of the innocent Muslims. Fifty burqa-clad women are booked in cases. Kindly withdraw the cases against the women. Sir, do you only withdraw cases booked on students in connection with Separate Telangana and Samaikya Andhra Pradesh agitations, but not the cases booked on Muslim women?

Sir, I have the F.I.R. I want to give you the details of the F.I.R. In Armoor, Nizamabad, 9 cases were booked on 19.5.2007 , in Mahabubnagar, 8 cases were booked….. After the Mecca Masjid bomb blast, people from all over the State of Andhra Pradesh came out in agitation but no untoward incident had happened. Not a single bus was burnt. Not a single stone was pelted. No such single incident happened. Nearly ten cases are booked on each student.

MR.DEPUTY SPEAKER: Owaisi saab, the Minister had already assured you that she will review case by case. Now please sit down.

SRI AKBARUDDIN OWAISI: Sir, please withdraw the cases of innocent Muslims, tender an apology and pay them compensation.

SRI N. KIRANKUMAR REDDY(Chief Minister): We are also concerned about the innocent people. If any innocent has been booked not only Muslims, anybody, it is not correct on the part of the Government. ఏవైతే తప్పులు లేకున్నా ఒకవేళ పోలీసులు అటువంటివి ఏమైనా చేసివుంటే బేషరతుగా వారందరికీ కూడా క్షమాపణలు చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం . కాని కొన్ని సెన్సిటివ్ ఇష్యూస్ వచ్చినపుడు పోలీసులు కొంచెం ప్రివెంటివ్‌గా చేయవలసివుంటుంది. వారి కర్తవ్యంలో భాగంగా చేసినపుడు కొన్ని ఇబ్బందులు ఖచ్చితంగా ఉంటాయి. అప్పుడున్న పరిస్థిలనుబట్టి, అప్పుడున్న విషయాలనుబట్టి ఎవరినే గానీ, ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీలో వున్న ప్రభుత్వం హిందువులను గానీ, ముస్లింలను గానీ ఎవ్వరినీ harass చేయాలనే ఉద్దేశం మాకు ఎటువంటిదీ లేదు. పొరపాటున ఒకవేళ ఇటువంటి కేసులు ఏవైనా వుంటే ఖచ్చితంగా వాటిని రెవ్యూ చేసి అవి తీసేయమని చెప్పడం జరుగుతుంది. ఎవరైతే యూత్‌ని implicate చేశారో, వీలైనంత వరకు ఆ యూత్ కి ఫైనాన్స్ ఇచ్చి వారు కొత్త జీవితం మొదలుపెట్టడానికి అన్ని చర్యలు ప్రభుత్వం నుంచి తీసుకుంటాం .

MR.DEPUTY SPEAKER: Now leave it at that.

## ప్రకటనలు

### 1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల; నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

I am to announce to the House that as per the Proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, answers to 48 starred questions and 2 un-starred questions, which were not included in the list until 16-12-2010 are placed on the Table of the House. They shall form part of proceedings of the House.

I am also to announce to the House that in respect of starred and un-starred questions, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

### 2. శాసన సభ ఆమోదించిన బిల్లులను శాసన పరిషత్తు ఆమోదించుట గురించి

I am to announce to the House that I have received the following message from the Andhra Pradesh Legislative Council:

In accordance with Rule 147 of the Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of following Bills as passed in the A.P. Legislative Assembly at its sitting held on 14-12-2010 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration and state that the Andhra Pradesh Legislative Council has passed the following Bills on 15-12-2010 without any amendments:

1. The Andhra Pradesh Universities (Amendment) Bill, 2010 (L.A. Bill No.21 of 2010)

2. The Andhra Pradesh Micro Finance Institutions (Regulation of Money Lending) Bill, 2010 (L.A. Bill No. 22 of 2010)

3. The Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2010 (L.A. Bill No. 23 of 2010)

4. The Andhra Pradesh Self Help Groups Women (Leasing of Agricultural Land) Bill, 2010 (L.A. Bill No. 24 of 2010)

5. The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2010 (L.A. Bill No.25 of 2010)

6. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 2010 (L.A. Bill No. 26 of 2010)

All the papers included in the agenda are deemed to have been laid down on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచబడిన పత్రాలు

"A copy of the 10th Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2009-2010, as required under Section 619-A of the Companies Act, 1956."

"A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2009-2010, as required under Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956."

" A copy of the 40th Annual Report of the Non-Conventiional Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2009, as required under Section 610-A (3) of the Companies Act, 1956."

" A copy of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2009-2010, as required under Section 619-A(3)(B) of the Companies Act, 1956."

" A copy of the 89th Annual Report and Accounts of the Singareni Collieries Company Limited for the year 2009-2010, as required under Section 619-A of the Companies Act, 1956."

" A copy of the 10th Annual Report of the Northern Power Distribution company of Andhra Pradesh Limited for the year 2009-2010, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956."

" A copy of the 10th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2009-2010, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956".

" A copy of the 10th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2009-2010, as required under Sections 617, 619 and 619-A of the Companies Act, 1956."

"A copy in each of the 68th to 72nd Annual Reports of the Nizam Sugars Limited for the years 2005-2006 to 2009-2010, as required under Section 619-A of the Companies Act, 1956, along with reasons for delay."

"A copy of the Report of the Commission of Inquiry Justice Sri M.Jagannadha Rao, Retired Judge, Supreme Court of India together with the Memorandum of Action taken to enquire into all the matters relating to the arrangements to be made to safeguard the Jewellery and valuables of Tirumala Tirupati Devasthanams, as required under Section 3(4) of the Commissions of Inquiry Act, 1952."

" A copy of the 33rd Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A of the Companies Act, 1956."

## ప్రభుత్వ లెక్కల సమితి నివేదికల సమర్పణ

DR. NAGAM JANARDHAN REDDY,: Deputy Speaker Sir, I beg to present:

"First Report on the Report of the Comptroller and Auditor General of India (Civil) and Appropriation Accounts for the years 2003-2004, 2005-2006, 2006-2007 and 2007-2008 pertaining to Health, Medical and Family Welfare Department".

"Second Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil) and Appropriation Accounts for the years 1998-1999, 2000-2001, 2001-2002, 2002-2003, 2004-2005, 2005-2006, 2006-2007 and 2007-2008 pertaining to School Education Department".

"Third Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil) and Appropriation Accounts for the years 2001-2002 pertaining to Environment, Forests, Science and Technology Department (Forest) Department".

MR.DEPUTY SPEAKER: Reports presented.

SRI AKBARUDDIN OWIASI: Sir, I just want to thank Sir.

MR.DEPUTY SPEAKER: I will give you opportunity.

SRI P. ASHOK JAGAPATHI RAJU: Sir, in the announcement which you had made, answers to certain questions which have been admitted by you, have not been received…………..

MR. DEPUTY SPEAKER: I have also directed the Ministers concerned to furnish the reply to the Members.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Once you admit a question, it becomes property of the House and the House has also right to know what the Government's stand on those questions are. Sir, they may kindly be placed before the Members of the House. Some mechanism may kindly be evolved where the Government does not become lax and the collective responsibility as envisaged in the Constitution of India becomes reality.

MR.DEPUTY SPEAKER: This is a very good suggestion. However, since the Members are also agitated we felt that the concerned department will reply directly to the Members. We will also place the answers furnished on the Table of the House. We shall do that.

جناب اکبرالدین اویسی: محترم ڈپٹی اسپیکر صاحب! میں میری پارٹی، مجلس اتحادالمسلمین، میری طرف سے، میری سارے ساتھی اراکینِ اسمبلی اور مسلمانانِ آندھراپردیش کی طرف سے ہمارے چیف منسٹر، محترم کرن کمار ریڈی صاحب کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے ہمارے مطالبہ پر مسلمانوں سے معذرت خواہی کی اور ان کو معاوضہ دینے کا بھی وعدہ کیا۔ ہم آپ کے ممنون و مشکور ہیں کہ آپ ایک مسلم دوست چیف منسٹر ہیں، اور امید کرتے ہیں کہ اسی طریقہ سے مسلمانوں کے ساتھ رہیں گے۔

At the same time I want to thank the Hon'ble Leader of the Opposition, Sri Chandrababu Naidu for supporting our demand. I thank you very much and I hope that this sort of co-ordination on the issues of Muslims will continue in this House. I also thank the Chair for giving me this opportunity.

MR.DEPUTY SPEAKER: Now Tea break for 10 minutes.

The House then adjourned at 11.08 am for 10 minutes.

(విరామానంతరం సభ ఉ. 11.38 నిమిషాలకు ప్రారంభమైంది. )

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)

## గ్రేటర్ హైదరాబాదుకు త్రాగు నీరు

ప్రశ్న నెం. 32(3243)

డా. జయప్రకాష్ నారాయణ్ – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్, దాని చుట్టప్రక్కల ప్రాంతాలలో అవసరమయ్యే ప్రస్తుతం త్రాగునీటి పరిమాణం ఎంత? రాబోయే 5–10 సంవత్సరాలలో అవసరమని అంచనా వేసిన పరిమాణం ఎంత?

ఆ. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్, దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలో ప్రస్తుతం సరఫరా చేస్తున్న త్రాగునీటి పరిమాణం ఎంత?

ఇ. నాగార్జున సాగర్ నుండి 90 ఎమ్‌జిడి/5.5 టిఎమ్‌సి కృష్ణా జలాలు 3వ దశను చేపట్టడానికి అయ్యే వ్యయం ఎంత? దాని అమలు కోసం నిర్ణయించిన కాలవ్యవధి ఎంత?

ఈ. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంతాలకు గోదావరి నీటిని సరఫరా చేయడానికి అంచనా వ్యయం ఎంత? ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిర్ణయించిన కాలవ్యవధి ఎంత?

ఉ. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కు నాగార్జున సాగర్ నుండి అదనపు నీటిని సరఫరా చేసే విషయాన్ని ప్రభుత్వంపరిశీలిస్తుందా?

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖా మంత్రి (శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి):**

అ. జిహెచ్ఎమ్‌సి ప్రాంతం (దాని చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు) లోని 84.3 లక్షల జనాభా కోసం ప్రస్తుతం 440 ఎంజిడిల నీటి పరిమాణం అవసరమవుతుంది.

2016 మరియు2021 సంవత్సరానికి వరుసగా 94.58 లక్షలు మరియు 108.30 లక్షల జనాభా త్రాగునీటి అవసరాలను తీర్చడానికి సుమారు 512 ఎంజిడి, 612 ఎంజిడిల త్రాగునీటి పరిమాణం అవసరం కాగలదని అంచనా వేయడమైంది.

ఆ. ప్రస్తుతం, మొత్తం స్థాపన సామర్థ్యం, సరఫరా 340 ఎంజిడిలుగా ఉంది. అందులో 13.53 ఎంజిడిలను మార్గం వెంబడి గల గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలకు ఇవ్వడమైంది. మిగిలిన పరిమాణాన్ని హెచ్ఎండబ్ల్యు ఎస్ఎస్‌బి ద్వారా జిహెచ్ఎంసి ప్రాంతాల (దాని చుట్టుప్రక్కల ప్రాంతాలు)కు సరఫరా చేయడం జరుగుతున్నది.

ఇ. సవివరమైన సర్వే డిజైను ప్రాతిపదికన సవివరమైన సర్వే, డిజైను ప్రాతిపదికన సవివరమైన ప్రాజెక్టు నివేదికను ఇంకా రూపొందించలేదు.

ఈ. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంతాలకు 172 ఎంజిడిల గోదావరి నీటి సరఫరా కోసం వ్యయంగా రూ.3800 కోట్లను అంచనా వేయడమయింది. దీనిని ప్రాథమికంగా జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద ప్రతిపాదించడం జరిగింది. దానిని జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద మంజూరు చేయనందున, దానిని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టడమయింది. ప్రాథమికంగా 2010 నవంబర్ నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది. పనులు జరుగుతున్నాయి. అయితే, భూసేకరణ, నిధుల లభ్యత వంటి విషయాల వల్ల మరికొంత సమయం పట్టవచ్చును.

ఉ. సవివరమైన సర్వే , డిజైన్ల ప్రాతిపదికన సవివరమైన ప్రాజెక్టు నివేదిక ఇంకా రూపొందించలేదు.

ఉ.11.40

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, రెండేళ్ల క్రితం 2008 జనవరిలో ప్రభుత్వం మంజూరు చేసినప్పుడు ఈ పథకం వ్యయం 3375 కోట్ల రూపాయలు. ఇంతవరకూ "ఆలూ లేదు, చూలూ లేదు" ... ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. ఇంకా ఏడెనిమిది సంవత్సరాలైనా వచ్చే అవకాశం లేదు. 2010 సంవత్సరం లోపు నీళ్లు ఇస్తామని అన్నారు. వారికి తెలుసు, నాకు తెలుసు. ఇప్పటికే మనకు అయిదు వందల కోట్ల రూపాయల వ్యయం పెరిగింది. ఇంతవరకూ ఎల్లంపల్లి బ్యారేజ్‌కు ఏర్పాట్లు ఏమాత్రం జరగలేదు. భూసేకరణ కూడా జరగలేదు. ఎల్లంపల్లి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దిగువున ఉంది. బాబ్లీ ప్రాజెక్ట్ గురించి ఈ సభలో చర్చ జరిగింది, ఎందుకంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేవు. ఈ సంవత్సరం బాగా వర్షాలు పడ్డాయి. ఇప్పుడు

ప్రాజెక్టు నిండుతోంది. కాని, చాలా సంవత్సరాల వరకూ దిగువకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. ఎల్లంపల్లి బ్యారేజ్ కి 75 శాతం డిపెండబిలిటీ మీద 23.5 టి.ఎం.సిల నీళ్లు వస్తాయి. 95 శాతం డిపెండబిలిటీ కావాలంటే కేవలం 8 టి.యం.సిల నీళ్లు మాత్రమే దాంట్లో ఉంటాయి. జంటనగరాలకు నీళ్లు కావాలంటే నూటికి నూరు శాతం డిపెండబిలిటీ కావాలి. ఎల్లంపల్లిలో ఒక్క చుక్క నీరు కూడా ఉండదు. ఈ పది టి.యం.సిల నీటికి హైదరాబాదుకు మళ్లించకుండా, 506 మీటర్ల ఎత్తుకు మళ్లించకుండా తెలంగాణా ప్రాంతంలో అదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలకు నీటిపారుదలను ఏర్పాటుచేస్తే అదనంగా లక్షన్నర ఎకరాలకు తక్కువ ఖర్చుతో సాగునీటిని అందించవచ్చు. హైదరాబాద్ నగరంలో నీటిసరఫరా బోర్డ్ కి, క్యాపిటల్ ఎక్స్ పెండీచర్ అంతా కలిపి నెల నెలా వస్తున్న డబ్బు ముప్పై రెండు కోట్ల రూపాయలు. ఈనాడు వారు ఖర్చు పెడుతుంది అరవై కోట్ల రూపాయలు. నెలకు 25-30 కోట్లరూపాయల లోటు ఉంది. రోజుకు కోటి రూపాయల లోటు అన్నమాట. ఇంత పెద్ద పథకం ఆరేడు సంవత్సరాలలో పూర్తయ్యే నాటికి, ఆరేడు వేల కోట్ల రూపాయలు అవుతుంది. వడ్డీతో సహా తడిసి మోపెడవుతుంది. ఆరు రూపాయలకు హైదరాబాదులో కిలో లీటర్ నీటిని సరఫరా చేస్తుంటే, రేపు నలభై రూపాయలు అవుతుంది.

అధ్యక్షా, కృష్ణా జలాల థర్డ్ ఫేజ్ గురించి వివరాలు లేవని అంటున్నారు. మంత్రి గారు అవాస్తవాలు చెప్పారని నేను అనను. వారిని తప్పు దోవ పట్టించారని చెబుతున్నాను. రెండవ దశ పనులు పూర్తయ్యాయి. ఒక్క ఎకరం కూడా భూమి సేకరించక్కర లేదు. నాలుగు వందల టి.యం.సిల నీళ్లు నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో సిద్ధంగా ఉన్నాయి. ఈ అయిదేళ్ల పాటు వర్షాలు కురవకపోయినా, మీకు డెడ్ స్టోరేజ్ 90 టి.యం.సిల పైన ఉంది. ఆ నాగార్జున సాగర్ నీటిని వాడుకుంటే హైదరాబాదు నగరానికి నీళ్లు అందవనే భయం ఏ నాటికీ ఉండదు. పూర్తి ఇన్వెస్టిగేషన్, సర్వే అయిపోయింది. ఒక్క ఎకరం భూసేకరణ లేకుండా పైప్ లైన్ సర్వే అయ్యింది, రిజర్వాయర్ సర్వే అయ్యింది. 700 కోట్ల రూపాయలతో సంవత్సర కాలంలో పథకం పూర్తి అవ్వాలి. ఇంకా పదేళ్లు పడుతుందో, పదిహేను ఏళ్లు పడుతుందో తెలియదు. తెలంగాణాలోని మూడు జిల్లాలకు నీళ్లు అందకుండా చేసి అయిదు రెట్ల ఖర్చుతో జనం నెత్తిన భారం మోపడం అన్యాయం. 250 కోట్ల రూపాయలు గత సంవత్సరం విడుదల చేశారు. ఈ సంవత్సరం కేవలం 250 కోట్ల రూపాయలు మంజూరయ్యింది బడ్జెట్లో. నిధులు విడుదల కాలేదు. పైప్ లైన్స్ కొని తెచ్చినట్లయితే, ఆ పైప్ లైన్స్ ను అక్కడి నుండి ఇక్కడికి తరలించండి. దీని కోసం "కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది" అన్నట్లు చేయకండి. హైదరాబాదు నగరంలో ఉన్న 84 లక్షల మందిని కాపాడండి. తెలంగాణాలోని మూడు జిల్లాలను కాపాడండి. బడ్జెట్ మీద భారం లేకుండా చేయండి. పార్టీలకు అతీతంగా గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్నటువంటి 24 ఎం.ఎల్.ఏలను ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారు. ఎం.ఐ.ఎం, బి.జె.పి, కాంగ్రెస్, తెలుగుదేశం ఇలా అన్నీ పార్టీల వారూ ఒప్పుకుంటున్నారు. దయచేసి ప్రతిష్టకు పోకుండా, ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అందరి శాసనసభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయండి. ఈ రాష్ట్ర ప్రయోజనాలను, తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను, హైదరాబాద్ నగర ప్రయోజనాలను కాపాడండి. వృధాగా డబ్బు పోనివ్వకండి. ఈ నగరాన్ని రక్షిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ యం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు జయప్రకాశ్ నారాయణ్ గారు హైదరాబాద్ మహానగర సంస్థకి సంబంధించి మంచినీటిని త్వరితగతిన అందించాలని వారు కన్సర్న్ ను తెలియపరచడం జరిగింది. కాంట్రాక్టర్ల కోసం, ఇంకొకరి కోసమో పథకాలను తీసుకొచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. కృష్ణా జలాలకు మూడవ దశకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలు రాలేదని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనికి

ఆర్థికపరమైన విషయాలు ఉన్నాయి. కేవలం భూసేకరణ మాత్రమే కాదు, నీటి లభ్యత, ఇతర అవసరాల లభ్యత, ఇతర ప్రాంతాల లభ్యత ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఎంత మేరకు మిగులు జలాలు అక్కడ ఉపయోగించుకుంటాము అనేది ముఖ్యం. రెండవది, ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటంటే, ఒకే సోర్స్‌తో ఇంత పెద్ద మహానగరం ఆధారపడకూడదు, ఇన్ని లక్షల మంది ప్రజానీకం ఇబ్బంది పడకూడదూ అనే ఉద్దేశ్యంతో రెండవ సోర్స్ క్రింద గోదావరి నీటిని గుర్తించడం జరిగింది. దానికి అనుగుణంగా టెండర్స్ పిలిచి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. పట్టుదలకు పోయి ఇబ్బంది పెట్టాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పనిసరిగా వారిచ్చిన సూచనలను, సలహాలను దృష్టిలో పెట్టుకుంటాము. వారితో మూడు రోజుల క్రితం ఈ విషయాలను మాట్లాడడం జరిగింది. సిటీకి సంబంధించి మంచినీటికి సంబంధించిన మున్సిపాలిటీలు ఏవైతే ఉన్నాయో, ఆ ప్రాంత శాసనసభ్యులు, శాసన పరిషత్ సభ్యులను, లోక్‌సభ సభ్యులను పిలిచి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వారికి తెలియజేస్తున్నాను. తప్పకుండా ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Please take it up in the next month. ఎందుకంటే ఈ ఇష్యూ చాలా సార్లు వచ్చింది. వచ్చే నెల టేకప్ చేస్తానని హామీ ఇవ్వండి.

శ్రీ యం. మహీధర్ రెడ్డి : 250 కోట్ల రూపాయలు 2009-10 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో అలకేట్ చేయడం, డబ్బును విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం 125 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది. అలాగే భూసేకరణకు సంబంధించి సుమారు యాభై ఒక్క కోట్లరూపాయల నిధులను విడుదల చేయడం, దీంట్లో భూసేకరణకు సంబంధించి నిధులు మిగిలున్నాయి. అయిదు వందల ఎకరాల పైచిలుకు భూసేకరణ పూర్తి స్థాయిలో చేయడం జరిగింది. వారు చెప్పిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకుంటూ, ఈ మహానగర ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా భవిష్యత్తులో ఈ పథకాలను పున : సమీక్షించి, త్వరితగతిన ఈ పట్టణ ప్రజలకు మంచినీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

MR. DEPUTY SPEAKER: The following Members may kindly present their petitions to the Staff:

1. Sri Jaipal Yadav
2. Sri Abdul Ghani
3. Dr. S. Venugopala Chary
4. Sri Palle Raghunatha Reddy garu

They may hand over their petitions to the Staff. Any other Members who wish to give the petitions can give them over to the Staff in the House.

We will now move on to Zero Hour.

ఉ.11.50

# జీరో అవర్

శ్రీ కందికుంట వెంకట ప్రసాద్(కదిరి): అధ్యక్షా, కదిరి నియోజకవర్గంలో ఒక సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ 2009లో ముఖ్యమంత్రిగారికి నా పేరు మీద నేను రెప్రజెంట్ చేస్తున్నట్లు తనకు కదిరి సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా ట్రాన్స్‌ఫర్ చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఆ నోట్ ఫైల్‌మీద సిఎం గారు ఎండార్స్‌చేసి డిజి అండ్ ఐజిపికి పంపించారు. దానికి అక్నాలెడ్జ్‌మెంట్‌గా నాకొక కాపీ కూడా పంపడంతో ఈ మధ్య కాలంలో ఆ లెటర్ విషయం నా దృష్టికి వచ్చింది. నేను చీఫ్ సెక్రటరీగారిని కలిసి ఈ విషయమై ఎంక్వైరీ చేసినపుడు వారు ఆ నోట్ ఫైల్ కాపీని నాకు కూడా ఇచ్చారు. నేనెప్పుడు కూడా అటువంటి నోట్ ఫైల్ పెట్టలేదు. కేవలం నా పేరు వాడుకొని పోస్టింగ్ తెచ్చుకున్నారు. తీరా నేను ఎంక్వైరీ చేస్తే ఆ కాలంలోని మట్కా వ్యాపారస్థులు కావచ్చు, మద్యం వ్యాపారులు కావచ్చు, లాటరీ మాఫియా కావచ్చు, వారందరూ కలిసికట్టుగా, ఆర్గనైజ్డ్‌గా అతనిని అక్కడికి తీసుకురావడం జరిగింది. ఇటువంటి యాటిట్యూడ్ ఉన్న సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌ను వెంటనే అక్కడ విధులనుంచి తప్పించి, అతనిపై ఎంక్వైరీ వేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని, హోంమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నేను నోట్ చేసుకున్నాను. వారికి సమాచారం తెలియజేస్తాను.

శ్రీ కె.నారాయణరెడ్డి (మార్కాపూరం): అధ్యక్షా, మా మార్కపురం నియోజకవర్గంలో పొగాకు సాగుచేస్తున్న రైతులు విపరీతంగా ఉన్నారు. నా నియోజకవర్గంలో సుమారు 75 వేల ఎకరాలలో పొగాకు పండిస్తున్నారు. కానీ గత సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాలవల్ల గాని, దళారుల రాజకీయంవల్ల గానీ పొగాకుకు తగిన ధర చెల్లించకుండా కేవలం 1500 నుంచి 2000 వరకు రేటు ఇవ్వడంతో రైతాంగం మొత్తం నష్టాల పాలయ్యారు. ఈ సంవత్సరం కూడా అకాల వర్షాలవల్ల పొగాకు రైతులు ఇప్పటికే చాలా నష్టపోయారు. వచ్చే దిగుబడి మాత్రం రంగుమారి క్వాలిటీ లేకుండా వస్తుంది. వచ్చిన దిగుబడిని అయినా సరైన రేటుకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని బి-గ్రేడ్ పొగాకుకు క్వింటాలుకు 8,000 రూపాయలు ఏ-గ్రేడ్ పొగాకుకు 13,000 రూపాయలు ముందే నిర్ణయించి ప్రభుత్వంద్వారా కొనిపించి మా నియోజకవర్గంలోని రైతాంగాన్ని కాపాడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.మహీధర్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రిగారికి తెలియజేసి సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్.రాజు (చోడవరం): అధ్యక్షా, గత ఒకటిన్నర సంవత్సర కాలంలో నాలుగైదు సార్లు ఈ అంశాన్ని ఇదే సభలో ప్రస్తావించడం జరిగింది. రాష్ట్రంలోని సహకార చక్కెర కార్మాగారాలలో లాభాయకంగా నడుస్తున్నది మా చోడవరం సహకార చక్కెర కర్మాగారం మాత్రమే. జాతీయ స్థాయిలో మా కర్మాగారానికి ఎక్కువ అవార్డులు వచ్చాయి. అవార్డులు షెల్ఫ్‌లలో పెట్టుకోవడానికి పనికివస్తున్నాయి తప్ప రివార్డులుమాత్రం అధికారులు, అనధికారుల జేబులలోకి వెళ్తున్నాయి. కర్మాగారానికి లాభాలు వస్తున్నాయి కానీ, ఆ లాభాలు రైతులకు గానీ, కార్మికులకు గానీ చేరడంలేదు. ఈ విషయాన్ని ప్రస్తావించడానికి మహాజన సభ పెట్టినపుడు మాకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదు. గలాటా సృష్టించి మహాజన సభ జరగనీయడంలేదు. ఆ విషయమై

అర్జీ ఇద్దామని నేను, మా సహచర శాసనసభ్యులు రామానాయుడు  గారు గత నెల 29వ తేదీన చక్కెర కర్మాగారానికి వెళితే మమ్మల్ని లోపలకు వెళ్లనీయకుండా, కారణం కూడా చూపకుండా గేట్లు మూసివేసి లోపలకు వెళ్లనీయకుండా ఆపి తరవాత అరెస్ట్ చేయించి రెండు రోజులు జైలులో పెట్టారు. చోడవరం సహకార చక్కెర కర్మాగారానికి వస్తున్న లాభాలను రైతులకు, కార్మికులకు ఇవ్వకుండా అనేకరకాల అవకతవకలు ఆ కర్మాగారంలో జరుగుతున్నాయి. దానిమీద చర్చించడానికి సమావేశం ఏర్పాటుచేయవలసిందిగా కర్మాగారం ఛైర్మన్ అయిన కలెక్టర్‌కు ఎన్నో సార్లు కోరినా ఇంతవరకు సమావేశం జరపలేదు. ఈ సభలో కూడా ఈ విషయాన్ని అనేకసార్లు ప్రస్తావించాను. కానీ దానిమీద ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.మహీధర్‌రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారితో సమాచారం పంపించడం జరుగుతుంది.

శ్రీ వి.రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు)ః అధ్యక్షా, విశాఖ మహానగర ప్రజలపై అధిక ఆస్తి పన్ను భారం మోపడం జరిగింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్‌లో 50 శాతం ఆస్తి పన్ను పెంపునకు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కానీ ప్రభుత్వం జీవో నంబరు 123/2006 మరియు 56/2007 ప్రకారం వంద శాతం నుంచి వెయ్యి శాతం ఆస్తి పన్నును పెంచడం జరిగింది దీనిమీద ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలనుంచి కూడా తీవ్ర నిరసన వ్యక్తమైంది. అప్పుడు మేయర్‌గారి ఆధ్వర్యాన అన్ని రాజకీయ పార్టీల నాయకులు 13.9.2010 నాడు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యగారిని, మునిసిపల్ శాఖమంత్రి రామనారాయణరెడ్డిగారిని కలవడం జరిగింది. తగిన న్యాయం చేస్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఏమీ జరగలేదు. అంతే కాకుండా మరలా జివిఎంసి కౌన్సిల్‌లో ప్రభుత్వంనుంచి మరలా ఆదేశాలు వచ్చేవరకు పన్నులు కట్టడానికి డిమాండ్ నోటీసులు జారీ చేయవద్దని మేయర్ రూలింగ్ కూడా ఇవ్వడం జరిగింది. దానికి విరుద్ధంగా ఆస్తి పన్నును వంద శాతం నుంచి వెయ్యి శాతం పెంచుతూ డిమాండ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. 55,000 మంది ప్రజలనుంచి రెవ్యూ పిటీషన్‌లు కూడా వచ్చాయి. వాటిపై కూడా ఇంతవరకు స్పందన లేదు. మీద్వారా ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని దయచేసి కోరేది ఒకటే, దయచేసి ఆస్తి పన్నును తగ్గించి విశాఖ నగర ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించాలని మరొకసారి మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.మహీధర్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఇది నా శాఖకు సంబంధించింది. గౌరవసభ్యులు ఈరోజు ఉదయమే ఈ సమస్య నా దృష్టికి తీసుకరావడం జరిగింది. ఈ విషయమై చర్చించడానికి వారికి మధ్యాహ్నం సమయం ఇచ్చాను. వారు చెప్పిన సమస్యను పరిష్కరించడం జరుగుతుంది.

శ్రీ పి.రాములుః థ్యాంక్యూ సర్. అధ్యక్షా, నాకు నాలుగుసార్లు టికెట్ ఈజీగా ఇచ్చారు కానీ మైక్ మాత్రం అతి కష్టంమీద వస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు సీనియర్ శాసనసభ్యులు. నూతనంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులకు ముందుగా అవకాశం ఇస్తున్నాం.

శ్రీ పి.రాములుః మాకు కూడా అవకాశం ఇవ్వండి సార్. నేను ప్రస్తావిస్తున్న అంశం రోడ్లు, భవనాల శాఖకు సంబంధించినది. మా అచ్చంపేట నియోజకవర్గంలో దిండిచింతపల్లి దగ్గర 2007లో రూ.4 కోట్ల అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. పనిని కూడా ప్రారంభించారు. కానీ ఇంచుమించు 5 సంవత్సరాలైనా ఇంతవరకు ఆ పని పూర్తి కాలేదు. పని గడువు పూర్తి అయినా కూడా సంబంధిత కాంట్రాక్టరుపై ఎలాంటి చర్య చేపట్టలేదు. మరలా ఈ మధ్య కాలంలో కొంత సమయం పొడిగించినట్లుగా తెలిసింది. సంబంధిత ఈఈ, డీఈల అసమర్థత వల్ల ఆ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కానందున సుమారు 15 గ్రామాల ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నది. దయచేసి గౌరవ మంత్రిగారు ఈ విషయంలో తక్షణమే చర్య చేపట్టి, బ్రిడ్జి నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారో, సంబంధిత అధికారులమీద ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు చెప్పిన పని ప్రగతిని సమీక్షిస్తాను. అవసరమైన ఆదేశాలు శాఖకు ఇచ్చి, అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని చెబుతున్నాను.

శ్రీ ఆరేపల్లి మోహన్ః అధ్యక్షా, కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలో నేదునూరు పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించడంతో అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య గారి చేతులమీదగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదైనప్పటికీ పెద్దలు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యగారు చర్యలు తీసుకొని ప్రారంభించారు. ఈ ప్లాంట్ స్థాపించినట్లయితే నాలుగు జిల్లాలకు చెందిన రైతులకు, ప్రజలకే కాక, రాష్ట్ర ప్రజలకు కూడా అందించే అవకాశముందని చెబుతూ, ఆ ప్రాజెక్ట్‌కు కావలసిన అనుమతులను తొందరగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంనుంచి మంజూరు ఇప్పించవలసిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వారికి సమాచారం పంపిస్తాను.

శ్రీ ఎం.విజయప్రసాద్ (విశాఖపట్నం పశ్చిమ)ః అధ్యక్షా, ఈ మధ్య కాలంలో రేషన్ కార్డుల విధి విధానాలవల్ల కొన్ని రేషన్ కార్డులను రద్దుచేయడం జరిగింది. నా నియోజకవర్గంలో అర్హుల కార్డులను కూడా తొలగించారు. అర్హులైన పేదవారు పెన్షన్లు రాని పరిస్థితుల్లో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు ప్రతిసారి ప్రజలు ఈ సమస్యను లేవనెత్తడం, పరిష్కారం కాకపోవడంతో ప్రభుత్వం మీద ఒక చెడు అభిప్రాయం ప్రజలలో ఏర్పడుతుంది. అందుకని అర్హులైనవారికి తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. అదే విధంగా వయసులో తేడా ఉందని వృద్ధులకు పెన్షన్లు కూడా క్యాన్సిల్ చేశారు. వారికి కూడా రీషెడ్యూలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షను ఇచ్చే విధంగా, తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సరైన సమాధానం వారికి పంపించడం జరుగుతుంది.

మ.12.00

డా.ఏ.సురేష్ (ఎర్రగొండపాలెం)ః అధ్యక్షా, ఎర్రగొండపాలెం నియోజక వర్గం, ఎర్రగొండపాలెం హెడ్ క్వార్టర్స్‌లో 30 పడకల యుపిహెచ్‌సి హాస్పిటల్ ఉంది. దాన్ని కట్టించి 40 సంవత్సరాలైంది. It is under dilapidated condition. దాన్ని రెనోవేట్ చేస్తూ కొత్త బిల్డింగు కట్టాలని ఆరు సంవత్సరాల క్రితం RIAD (Remote and Interior Area Development) క్రింద ప్రపోజల్ పంపిస్తే రూ.40 లక్షలకు టెండర్లు పిలిస్తే ఇంత వరకు టెండర్లు ఫైనలైజ్ కాలేదు. 7 సార్లు టెండర్లు పిలిచారు. Unworkable rates అని 1999 లో టెండర్ పిలిస్తే...... అంతకు నాలుగు సంవత్సరాలకు ముందు ఎస్ఎస్ఆర్ రేట్లతో ఎస్టిమేట్ ప్రిపేర్ చేయడం జరిగింది. కాబట్టి రెస్పాన్స్ లేదని 7 సార్లు టెండర్లకు పిలిచిన తరువాత క్యాన్సిల్ చేయడం జరిగింది. నేను శాసన సభ్యునిగా ఎన్నికైన తరువాత ఇప్పటి వరకూ కనీసం 3, 4 సార్లు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆ ఎస్టిమేట్‌ను కూడా రూ.1.95 కోట్లకు రీకాస్ట్ చేయడం జరిగింది. కానీ ఇంత వరకూ పనులు చేపట్టడం జరగలేదు. కాబట్టి దయచేసి ఈ హాస్పిటల్‌ను టేకప్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వారికి ప్రభుత్వం నుంచి సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీమతి పి. రాజేశ్వరీ దేవి (గన్నవరం)ః  అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.  రైతుల పరిస్థితి చూస్తుంటే చాలా అగోచరంగా ఉంది. వరదలు, వర్షాలు, జల తుఫాన్‌లతో ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో రైతులకు పంట మొదలు పెట్టినప్పటి నుంచి చేతికి వచ్చే పరిస్థితి వరకూ కూడా రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు ఈస్ట్ గోదావరి జిల్లా అమలాపురం వచ్చి చూడటం జరిగింది. పండిన పంట చేతికి రాని పరిస్థితుల్లో కూడా ఏదో విధంగా ఒకటి చేసుకుంటే మరలా వర్షాలు వచ్చి తడిసి పోయి ధాన్యం రంగు మారడం, గడ్డి కూడా పశువులకు ఉపయోగపడని పరిస్థితి. గడ్డి కూడా రంగు మారి పశువులు కూడా తినలేని పరిస్థితుల్లో పశువులకు గడ్డి లేదు. రైతుల పరిస్థితి కూడా చాలా అధ్వాన్నంగా ఉంది. కాబట్టి తొందరగా రైతులను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః అధ్యక్షా, దీనికి సంబంధించి జీరో అవర్ ముగియగానే నేను సమాధానం ఇవ్వబోతున్నాను.

శ్రీ ఎమ్.నీలకంఠం (ఎచర్ల)ః అధ్యక్షా, ఇటీవల పంట పూర్తిగా నష్టపోయి రైతులు చాలా బాధల్లో ఉన్నారు. అయితే ఉన్న పంట కూడా పొలాల్లోని నీటిలోనుంచి బయటకు తీయలేని పరిస్థితుల్లో పూర్తిగా కుళ్లిపోయి ఆ పంటలు తీయలేని పరిస్థితి ఉంది కనుక దయవుంచి ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయదార్లు ఎవరైతే ఉన్నారో వాళ్ల పంటలను పూర్తిగా బయటకు తీసి వారికి సహకరించడానికి ఈ పథకంలో అవకాశం ఉంది కనుక ఆ విధమైన ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ షేక్ మస్తాన్ వలి : అధ్యక్షా, గుంటూరు నగరంలో గుంటూరు తూర్పు నియోజక వర్గం గురించి, ఇది చాలా సున్నితమైన అంశం. ఆ నియోజక వర్గంలో 2 లక్షల మంది జనాభా వుంటే దాదాపుగా 157 ప్రాంతాలు మురికి వాడలో నివసించే పరిస్థితి ఉంది. అక్కడ మూడు మురికి వాడల మీద హైటెన్షన్ వైర్లు ఉండటం వలన నిరంతరం ఆ ఏరియాలో నివసించే పత్తి మిల్లులో, కార్ఖానాల్లో పనిచేసే కూలీలు, మిరపకాయల గోడౌన్లలో పనిచేసే కూలీల ఇంటి మీద నుంచి హైటెన్షన్ వైర్లు ఉండం వలన గడచిన మూడు, నాలుగు నెలల్లో నలుగురు మరణించడం జరిగింది. చివరకు వాళ్లుంటున్న ఇళ్లు కూడా రిజిస్టర్ కాని ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కాబట్టి హైటెన్షన్ వైర్లను డైవర్షన్ చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సమాధానం పంపడం జరుగుతుంది.

శ్రీ ఎస్.రాజేశ్వర్ రెడ్డి (మహబూబ్‌నగర్): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. దాదాపు మహబూబ్‌నగర్ పట్టణంలోనే 2 లక్షలకు మించి జనాభా వున్నది. ఈ ఆసుపత్రి మహబూబ్ నగర్‌లో సెంటర్‌లో ఉన్నది. 250 పడకల ఆసుపత్రి అది. దాదాపు 20 సంవత్సరాల నుండి బెడ్స్ పెంచలేదు. నేను ఎంఎల్ఏ అయిన తరువాత దాదాపు రెండు సార్లు సంబంధిత మంత్రి గారికి దాన్ని 350 పడకల ఆసుపత్రి చేయాలని కోరడం జరిగింది. ఇది చాలా అవసరం. ఎందుకంటే మాది బీద జిల్లా, కరువు జిల్లా, లేబర్ జిల్లా కాబట్టి ఈ పడకలను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి సమాధానం పంపిస్తాము.

MS. CHRISTINE LAZARUS: Sir, thank you for giving me the opportunity. Sir, through you, I am very glad to bring to the notice of every Member of this House a very important thing.

Sir, the Minorities Welfare Department vide a recent notification had stated that Christmas will be celebrated by all the Collectors in their districts inviting participation from all the communities. Sir, I hope and trust that all the MLAs will participate in the Christmas Celebrations in their respective districts.

Sir, all the District Collectors are requested to have Christmas Celebrations along with High Tea, as is done in Hyderabad. Sir, through you, I would also request the District Collectors to make necessary arrangements to see that churches, pathways leading to churches and also the Burial grounds would be kept very clean, so as to facilitate the Christmas celebration and gaiety to take place.

Sir, through you, I would like to hole-heartedly congratulate the Government for taking this decision. Sir, this decision is first of its kind in the entire country after independence.

Sir, I once again thank you for giving me this opportunity.

جناب احمد بن عبداللہ بلعلہ: ڈپٹی اسپیکر صاحب! یہ 2006 اور 2008، ڈی۔ایس۔سی۔ امتحانات کے لئے اردو میڈیم کورسس جو SCs, STs اور B.Cs. (Women) کے لئے محفوظ کئے گئے تھے، خاص طور پر اردو میڈیم میں وہ candidates نہیں آنے کی وجہ سے اس میں بہت سارے eligible candidates ہیں، اور وہ posts آج تک آج تک fill-up نہیں کئے گئے۔ جیسے ماضی میں de-reservation کے ذریعہ نوٹفکیشن جاری کرکے اور roster system لاگو کرکے ان کو fill-up کیا جاتا تھا، آج بارہا نمائندگی کرنے کے باوجود 2006 اور 2008 کے پورے کورسس کے امیدوار بغیر تقرر کے ویسے ہی پڑے ہوئے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ اردو میڈیم کے ان عہدوں کو جو SC/ST Community کے لئے محفوظ کئے گئے تھے، فوراً ان کو de-reserve کیا جائے، اور ماضی میں جس طریقہ سے روسٹر سسٹم لاکر نئے پوسٹس دئے جاتے تھے، اسی طریقہ سے عہدے دئے جائیں، کیونکہ ان میں کئی اردو میڈیم کے مسلم طلبا ہیں جو بغیر تقرر کے ویسے ہی بیٹھے ہوئے ہیں، اور یہ ان کا حق ہے کہ انہیں وہ عہدے حاصل ہوں۔ تو میں آپ کے ذریعہ کہوں گا کہ روسٹر سسٹم لاکر reserved seats کو de-reserve کیا جائے۔ شکریہ۔

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ వి.శ్రీనివాస రావు (విజయవాడ పశ్చిమ) : అధ్యక్షా, విజయవాడలో చెత్త మీద పన్నుని కొత్తగా ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఆస్తి పన్ను మీద 30 శాతం చెత్త పన్ను అని డిమాండ్ రైజ్ చేయడం జరిగింది. కౌన్సిల్‌లో అన్ని పార్టీలు కూడా దీన్ని వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో డిమాండ్ రెయిజ్ చేయడం, ప్రజల మీద భారం మోపడం జరుగుతున్నది. ప్రజల మీద భారం మోపకూడదని దీన్ని విత్‌డ్రా చేసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వారికి ప్రభుత్వం నుంచి సమాధానం పంపిస్తాము.

శ్రీ వి.యాదగిరి రావు (మునుగోడు): అధ్యక్షా, చేనేత కార్మికుల యొక్క ఆత్మహత్యల పైన గతంలో ప్రభుత్వం స్పందించి రూ.312 కోట్లు బడ్జెట్‌లో పెట్టి వాళ్లకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. కానీ ఇంత వరకు వివిధ కారణాల వల్ల చేనేత కార్మికుల సమస్య పెండింగులో ఉంది. బడ్జెట్‌లో పెట్టినా సమస్యను పరిష్కరించలేదు. ఇంకా నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజక వర్గంలో సంవత్సర కాలంగా పదుల మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని రకాల చేనేత కార్మికులు తీసుకున్న అప్పులను మాఫీ చేస్తూ ఆ కార్మికులను రుణ విముక్తులను చేయాలని ఆ చేనేత కార్మికుల సమస్యలపైన ప్రభుత్వం స్పందించి భవిష్యత్తులో వారికి మేలు చేకూర్చాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (ఐ.టి. శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. శాఖా పరమైన చర్యలు చేపట్టి జవాబును సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణః అధ్యక్షా, నిజామాబాద్ నగరంలో నగర శివార్లలో వున్న ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలేవి? గత 5 సంవత్సరాల నుండి ఏ అవసరాల నిమిత్తం ఈ భూములను ఎవరెవరికి ఇచ్చారనే వివరాలు కావాలి. అట్లాగే, అక్రమ భూ కబ్జాదారుల మీద నమోదు చేసిన కేసులెన్ని? ఎంతమందిని అరెస్టు చేశారు? ఈ ల్యాండ్ మాఫియా ఏదైతే వుందో, రెవిన్యూ ఆఫీసుకు సంబంధించిన రికార్డులను దగ్ధం చేశారు. ఆ కేసు విషయంలో ఉన్నత స్థాయి దర్యాప్తుకేమన్నా ఆలోచన వున్నదా అనేది కూడా తెలియజేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, బీడీ కార్మికుల విషయంలో..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః జీరో అవర్‌లో సింగిల్ అంశమండీ.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రశ్న చాలా వేగ్‌గా అడిగారు. ఈ రాష్ట్రంలో వున్న భూముల వివరాలన్నీ వారికి పంపాలంటే కష్టం. ఏదైనా గానీ...

(ఈ దశలో భా.జ.పా. శాసన సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారి నుండి అభ్యంతరం)

I got it my dear friend. ఆయన్ని (శ్రీ ఇ. లక్ష్మీనారాయణ గారిని) స్పెసిఫిక్ వ్రాసివ్వమని చెప్పండి, దానికి నేను రిప్లై ఇస్తాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసేవాళ్లు, కాంట్రాక్టు ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో లక్షలాది మంది పనిచేస్తున్నారు. వాళ్లకు కనీస వేతనాలు అమలుకావడం లేదు. చట్టాలు అమలుచేయడం లేదు. ఎలాంటి సౌకర్యాలు లేక, ఉద్యోగ భద్రత లేక, ఆరోగ్య భద్రత లేక  చాలా ఇబ్బందిపడుతున్నారు. వాళ్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని చెప్పి, వాళ్లు ప్రతిరోజూ వేలాదిమంది మన అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఇందిరాపార్కు దగ్గరకు వచ్చి ధర్నాలు, నిరాహారదీక్షలు చేయడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానంగా ఈ కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులకు సంబంధించిన న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయించడానికి, ఒక ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి. లక్షలాది మంది సమస్య అది, చాలా నిర్లక్ష్యం చేయబడుతోంది. వాళ్లందరూ ఎదురుచూస్తున్నారు. చాలామంది ప్రైవేటు సెక్టారులో వున్నారు, ప్రభుత్వ సెక్టారులో వున్నారు. ఇవాళ ప్రభుత్వ డిపార్టుమెంట్లలోనే వివిధ డిపార్టుమెంట్లలో ఔట్‌సోర్సింగ్‌లో, కాంట్రాక్టు బేసిస్‌లో 5 లక్షల మంది పనిచేస్తున్నారు. అందుకనే న్యాయబద్ధంగా మీరిచ్చిన జీఓలనే, మీరిచ్చిన చట్టాలనే వారు అమలుచేయమని అడుగుతున్నారు. అందువల్ల, వారి సమస్యలను పరిష్కారం చేయడం కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ఒక సెల్‌ను, ఒక యంత్రాంగాన్ని ఏర్పాటుచేసి వాళ్ల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడానికి కావాల్సిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం పరంగా వారికి సమాధానం పంపిస్తాం.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి తమకు అవకాశమివ్వాలని కోరారు)

## లఘుచర్చ

## ఇటీవలి వరదలు, భారీ వర్షాల మూలంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి

MR.DEPUTY SPEAKER: I have given enough opportunities. Please cooperate. Let us go on to the reply from the Government. గౌరవ ముఖ్యమంత్రి గారు...

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ పార్టీకి అవకాశమివ్వాలని కోరుతూ అంతరాయం కలిగించసాగారు)

MR.DEPUTY SPEAKER: Sufficient time has already been given to all the Members. Please cooperate.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, నిన్నా, మొన్నా ఈ రాష్ట్రంలో వచ్చిన తుఫాన్లు గాని, వాయుగుండాలు గాని లేక భారీ వర్షాలు గాని, దీంట్లో రైతులకు కలిగిన ఇబ్బందులు మొదలైన అంశాల మీద చర్చ జరిగింది...

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి తమకు అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ ఉప సభాపతిని కోరసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః చంద్రశేఖర్ రెడ్డి గారు.. టైం అయిపోయిందండీ. దయచేసి కూర్చోండి. You can come back at the time of clarifications.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడటం జరిగింది. సర్వశ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు,కె. సాంబశివరావు, విరాసత్ రసూల్‌ఖాన్, టి. హరీష్‌రావు, జి. కిషన్‌రెడ్డి, జూలకంటి రంగారెడ్డి, డా. జయప్రకాశ్ నారాయణ్, జోగి రమేష్, బంగారు ఉషారాణి, బి. శోభా నాగిరెడ్డి, బండారు సత్యానందరావు, కొండ్రు మురళీ మోహన్, మర్రి శశిధర్ రెడ్డి గార్లు ఈ చర్చల్లో పాల్గొనడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఒక్క నిమిషం మినిస్టర్ గారూ.. మీకు (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) ఇచ్చిన 45 నిమిషాల టైంలో మీరు ఉపయోగించుకున్నది 1 గంటా 45 నిమిషాలు. అందులో మీ పార్టీ నుండి ఇద్దరు సభ్యులకు అవకాశం ఇచ్చాను. Since, we have already been exhausted enough time, let us allow the Government to present its reply. దయచేసి, కూర్చోండి. Please sit down.

(ఈ దశలో తె.దే.పా. గౌరవ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, గాలి ముద్దు కృష్ణమ నాయుడు గార్లు తమ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారికి అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ ఉప సభాపతిని కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కుదరదండీ. You have taken lot of time. I cannot give you some more time.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, వాళ్లకు నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.నాగం జనార్ధనరెడ్డి(నాగర్‌కర్నూలు): సార్, రావుల చంద్రశేఖర్ రెడ్డి గారికి మాట్లాడేందుకు అవకాశమివ్వండి.

MR. DEPUTY SPEAKER: He can speak during clarifications. Please sit down.

(ఈ దశలో శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, డా. నాగం జనార్ధన రెడ్డి గార్లు తమ పార్టీకి చెందిన సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారికి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పట్టుబట్టారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే 2009, 2010 సంవత్సరాలను ప్రకృతి వైపరీత్యాల సంవత్సరాలుగా మనం చెప్పుకోవచ్చు. 2009 జూన్ నుండి సెప్టెంబరు దాకా రాష్ట్రంలో భయంకరమైనటువంటి కరువు చూశాము. 2009 సెప్టెంబరు నెలలో కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వచ్చినటువంటి వరదలవల్ల జరిగిన భారీ నష్టం, సగటున 30 నుండి 50 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైన విషయాన్ని కూడా చూశాము.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: This is not proper. మీరు తెలుసుకునే మాట్లాడుతున్నారా? మీకిచ్చిన 45 నిమిషాల సమయం కాకుండా, 1 గంటా 45 నిమిషాలు మీరు మాట్లాడారు. మీ తరఫున ఇంకో సభ్యుడికి అవకాశం ఇచ్చాను. This is not proper. Please go back to your seats. Please go back. This is not correct. ఈ విధంగా చేస్తే ఎట్లా? We have to regulate the Business of the House. It cannot go on like this. This is not proper. You cannot keep on dictating like that to the Chair. దయచేసి, ఆ విధంగా చేయొద్దండీ. Please go back to your respective seats.

(ఈ దశలో అప్పటికే పోడియం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులతోబాటు, ప్రజారాజ్యం పార్టీ సభ్యులు శ్రీ కె. కన్నబాబు గారు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: లేదండీ. మీ తరఫు నుండి మళ్లా మీ పార్టీకి అవకాశం వచ్చినప్పుడు క్లారిఫికేషన్స్‌లో మాట్లాడండి. అంతేగాని, ఇప్పుడైతే మాట్లాడేందుకు అవకాశం లేదు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు పోడియం వద్దకు వచ్చారు)

MR. DEPUTY SPEAKER: I have been very liberal and accommodative. Everybody has to cooperate with the Chair. మనమందరం కష్టపడి సభను ఈ స్థాయి వరకు తీసుకువచ్చాము. దయచేసి, ఇంకొంచెం కోపరేట్ చేయండి. మనం బిజినెస్ పూర్తి చేసుకోవచ్చు.

(5 నిమిషాలు సార్.. మీరు కూడా ఒప్పుకున్నారు సార్.. అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: తప్పండీ. అట్లా ఎవరన్నారు? Please do not say like that. We cannot deviate like this. ప్రతిరోజూ మీరు ఈ విధంగా చేస్తే ఎట్లా? Please go back to your seats. This is not correct.

(ఈ దశలో పోడియం వద్ద నిలబడి సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్న ప్రతిపక్ష సభ్యులు తమ, తమ స్థానాలకు తిరిగి వెళ్లారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి క్లారిఫికేషన్స్ అప్పుడు మాట్లాడండి. ఇప్పుడు కాదు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, 2010 మే నెలలో లైలా తుఫాన్ వచ్చింది. 2010 జూన్ నుండి సెప్టెంబరు వరకు భారీ వర్షాలు, వరదలు వచ్చాయి.

మ.12.20

(టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి తమ సభ్యులకు అయిదు నిమిషాలు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

MR.DY.SPEAKER: It is very very unfair. మీ పార్టీకి కేటాయించిన సమయం నలభై అయిదు నిమిషాలు కానీ మీరు ఉపయోగించుకున్నది గంటా నలభై నిమిషాలు. మళ్లీ మీరొచ్చి సమయం కావాలని అడిగితే అది ఏ మాత్రం కరెక్ట్ కాదు. It is very bad. It is very bad. You don't make it a habit. It is not fair. The Chair will not yield. I am very firm in my decision. I am not allowing. క్లారిఫికేషన్స్ సమయంలో మళ్లీ చంద్రశేఖర్‌రెడ్డిగారు మాట్లాడటానికి మరొక్కసారి అవకాశం ఇస్తాను, మీరు మీ స్థానాలకు దయచేసి వెళ్లండి. Please go back.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం కొనసాగించారు)

MR.DY.SPEAKER: You don't want the House to run? I am telling you the real statistics. మీకు కేటాయించిన సమయం నలభై అయిదు నిమిషాలు కానీ మీరు ఉపయోగించుకున్నది గంటా నలభై నిమిషాలు. మీరు ఇంకా సమయం కావాలని అడిగితే ఎట్లా? నేను చంద్రశేఖర్‌రెడ్డిగారు మాట్లాడటానికి మరొక్కసారి అవకాశం ఇస్తాను. మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Let the government finish. Each Member has his/her own opinion. Lot of Members here are very upset. We have to regulate the House. సభా సమయాన్ని మనం జాగ్రత్తగా నడుపుకోవాలి.

శ్రీ పయ్యావుల కేశవ్ (మైకు లేకుండా) ః రైతుల మీద దయ చూపండి సార్. రైతుల మీద కోపం వద్దు, వాళ్ల మీద కనికరం చూపండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదు. నేను నా డెసిషన్‌ను మార్చుకోను. I am once again telling you. I will accommodate Chandrasekhar Reddy Garu during clarifications.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం కొనసాగించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్రతి రోజు ఇదే విధంగా ఈ లాజిక్‌నే మీరు ఉపయోగిస్తున్నారు. సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. I will not change my decision. Please go back.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డిః అధ్యక్షా, గడచిన అయిదారు రోజులుగా ఈ రాష్ట్ర ప్రజానీకం రాష్ట్రంలో జరిగిన విపత్కర పరిస్థితులు, విపత్తుల మీద శాసన సభలో దాదాపు పధ్నాలుగు, పదిహేను మంది అన్ని పార్టీల సభ్యులు ఇప్పటికే వారి అభిప్రాయాలను తమరి ద్వారా ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. దానికి ప్రభుత్వం ఇచ్చే సమాధానమేంటి? ప్రభుత్వం ఏ విధంగా దీని మీద స్పందిస్తుందని రాష్ట్ర రైతాంగమంతా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇవ్వాళ సమాధానం చెప్పే సందర్భంలో ఈ విధంగా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అడ్డు తగలడం సరైన పద్ధతి కాదు. దయచేసి తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరేదేమిటంటే ముందు ప్రభుత్వం యొక్క సమాధానం చెప్పనివ్వండి. దానిమీద మళ్లీ మీరు క్లారిఫికేషన్‌లు ఇచ్చే అవకాశముంటుంది. క్లారిఫికేషన్‌లు ఇచ్చేటప్పుడు ఏ సభ్యులైతే మాట్లాడాలనుకుంటారో ఆ సభ్యులకు క్లారిఫికేషన్‌కు అవకాశమివ్వండి. ఒకవేళ వారు ఏమైనా విషయాలు చెప్పడం మర్చిపోయినా లేకపోతే చెప్పలేకపోయినా క్లారిఫికేషన్ సమయంలో ఆ పెద్దలు వాటిని ప్రస్తావన చేయొచ్చు. వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పరంగా సమాధానం చెప్పించే అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరేది అలాగే తమరిని కూడా కోరుకునేది దయచేసి ప్రభుత్వ సమాధానాన్ని కొనసాగించనివ్వండి. వాళ్లు కూడా ప్రశాంతంగా కూర్చుని ఇవ్వాళ ప్రభుత్వం ఇచ్చే జవాబును ఈ రాష్ట్ర రైతాంగమంతా ప్రభుత్వం ఏం సమాధానమిస్తుందోనని వారు చాలా ఆందోళన, ఆవేదనతో ఉన్నారు. కాబట్టి వాళ్ల మనసుకు నచ్చే విధంగా ప్రభుత్వం తీసుకునే చర్యల వల్ల వారికి మేలు కలిగే విధంగా, రైతాంగం తృప్తి పడే విధంగా సమాధానం చెప్పడానికి అవకాశం కలిగే విధంగా తగు చర్యలు తీసుకోండి. గౌరవ సభ్యులకు కూడా నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే వారు దయచేసి వారి వారి స్థానాలలో కూర్చుని ప్రభుత్వం సమాధానాన్ని చెప్పడానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కొనసాగించసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దీని మీద మాట్లాడటానికి అయిదు గంటలా యాభై అయిదు నిమిషాలు ఇప్పటివరకు కేటాయించాము, మీరు మాట్లాడేది ఏమైనా న్యాయమా? ప్రతి సభ్యుడికి అయిదు నిమిషాలు మాట్లాడటానికి అవకాశమివ్వాలంటే ఎలా సాధ్యమవుతుంది? మనం రెగ్యులేట్ చేసుకోవాలి దానికి మీరు

కూడా కో ఆపరేట్ చేయాలి. ప్రభుత్వం సమాధానం చెప్పిన తర్వాత క్లారిఫికేషన్స్ సమయంలో మీకు అవకాశమిస్తామన్నాం కనుక దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కొనసాగించసాగారు )

MR.DY.SPEAKER:- This is not correct. ప్రభుత్వం ఇచ్చే సమాధానం మీరు వినడానికి సిద్ధంగా లేరు. దానిని కూడా మీరు అడ్డుకుంటున్నారంటే ఈ సభను ఎలా నడుపుకుంటాము?

MR.DY.SPEAKER: House is adjourned for 10 minutes.

(The House then adjourned at 12.26 PM)

మ. 12.50

**(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.12.54 ని.లకు సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).**

* * *

## లఘుచర్చ

## ఇటీవలి వరదలు, భారీ వర్షాల మూలంగా రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి (కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: Chandrasekhar Reddy garu briefly...... ఒక నిమిషముండి చంద్ర శేఖర్ రెడ్డి గారు, Yes, Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, మీరు తీసుకున్న నిర్ణయం మేరకు ఇప్పటివరకు రైతు సమస్యలపై జరిగిన చర్చపై వివిధ పార్టీల వారు మీరు కేటాయించిన సమయం కంటే మించి మాట్లాడడం జరిగింది.

I am just bringing it to the notice of the House. It is the discretion of the Speaker whether to give or not? I am just putting the bare facts to the Members.

తెలుగుదేశం పార్టీ వారికి మీరు 45 నిమిషాలు కేటాయింపు చేస్తే, గం.1.38 ని.లు మాట్లాడారు. సంతోషమే, కాదనడం లేదు. ప్రజారాజ్యం పార్టీ వారికి 15 నిమిషాలు కేటాయింపు చేస్తే, 33 నిమిషాలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి వారికి పది నిమిషాలు కేటాయింపు చేస్తే, పదహేను నిమిషాల సమయం మాట్లాడారు. ఎం.ఐ.ఎం.పార్టీ వారికి పది నిమిషాల సమయాన్ని కేటాయిస్తే, తొమ్మిది నిమిషాల సేపు మాట్లాడారు. సి.పి.ఐ. వారికి పది నిమిషాల సమయాన్ని కేటాయిస్తే, ఇరవై నాలుగు నిమిషాలు మాట్లాడడం జరిగింది. భారతీయ జనతా పార్టీ వారికి ఐదు నిమిషాలు కేటాయింపు చేస్తే, 19 నిమిషాలు మాట్లాడారు. సి.పి.ఐ. (ఎం) వారికి ఐదు నిమిషాల సమయాన్ని కేటాయిస్తే, ఇరవైఒక నిమిషం మాట్లాడారు. అదేవిధంగా లోక్‌సత్తా పార్టీకి ఐదు నిమిషాల సమయాన్ని కేటాయిస్తే, డా.జయప్రకాష్‌నారాయణ్ గారు 36 నిమిషాల సేపు మాట్లాడారు. ఇండిపెండెంట్ సభ్యులు ఏడు నిమిషాల సమయంలో మాట్లాడారు. దయచేసి కోరుతున్నదేమిటంటే, మీరు తీసుకున్న నిర్ణయానికి మేము కట్టుబడి వుంటాం.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి (కొడంగల్) (మైక్ లేకుండా): కాంగ్రెస్ పార్టీ ఎంత సమయం తీసుకున్నదో కూడా చెప్పమనండి సార్.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి కూడా గంట పది నిమిషాల సమయాన్ని మీరు కేటాయిస్తే, గంట ఇరవై నాలుగు నిమిషాల సేపు మా సభ్యులు రైతు సమస్యలపై ప్రస్తావించడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

సార్, వాళ్లకు ఎంత ఆవేదన వుందో, ఆ జిల్లాలకు చెందిన మా పార్టీ గౌరవ సభ్యుల యొక్క నియోజకవర్గాల్లో కూడా అంత ఆందోళన వుంది. సభా సమయాన్ని వృథా చేయకుడదనే ఉద్దేశంతో నేను తెలుగుదేశం పార్టీకి చెందిన ఫ్లోర్ లీడర్ గారిని కోరుతున్నాం. మీరు చెప్పింది మేము వింటాం అధ్యక్షా.

కానీ, ఈ రోజు ఇంత పెద్ద చర్చ ఒక ప్రధానమైన అంశంపై జరిగిన తరువాత మా రెవెన్యూ మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు సభకు సమాధానం చెప్పిన తరువాతనే ఇంకేమైనా క్లారిఫికేషన్స్ ఇవ్వమని చెప్పండి. మీరు తీసుకునే నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం.

(అంతరాయం)

I am appealing before you. మేము గౌరవ స్పీకర్ గారిని అడుగుతున్నాం. మీరు చెప్పిన దానికి స్పీకర్ గారు ఒప్పుకున్నారు. దాని తదుపరి మీ ఉద్దేశాలేమిటో మాకు తెలియకుంటే హౌస్ ఎట్లా నడుస్తుంది అధ్యక్షా ? మేము మీ ద్వారా వారిని కోరుతున్నాం. ఇప్పుడు కౌన్సిల్‌లో కూడా రెవెన్యూ మంత్రి గారు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాల్సివుంది. అందుకే మీ సహకారాన్ని మేము కోరుతున్నాం.

MR.DEPUTY SPEAKER: I understand the situation. Yes, Chandrasekhar Reddy garu.

(అంతరాయం)

ప్లీజ్ అక్కడితో వదిలేయండి. మీరే అంటారు రన్నింగ్ కామెంట్రీ వద్దని, మరల ఇట్లా డిస్టర్బ్ చేస్తే ఎట్లా?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితిని శాసన సభలో చర్చించే సందర్భంలో నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, గౌరవ మంత్రి గారు ఆ, యా పార్టీలకు కేటాయించిన సమయం మీద వారు సభకు చెప్పారు. మంత్రి గారు లెజిస్లేటివ్ అఫైర్స్‌కు క్రొత్త కాబట్టి, వారిని నేను అభినందిస్తూనే ......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అక్కడితో వదిలేయండి, టైమ్ వేస్ట్ చెయొద్దు చంద్రశేఖర్ రెడ్డి గారు,

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : నేను వివాదాల్లోకి పోదలచుకోలేదు, పోను కూడా సార్. నేను వివాదం చేయను గానీ, సమయం గురించి వారు సభకు వివరించినందుకు వారి దృష్టికి తెచ్చేదేమిటంటే, ఇంకా కొంత కాలం వారు ఆ శాఖలో ఉండాలని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే ఇంకా ఎంత కాలం గవర్నమెంట్ వుంటుందో తెలియదు గానీ ..........

(ట్రెజరీ బెంచి వైపు సభ్యులచే అంతరాయం )

శ్రీ డి.శ్రీధర్ బాబు : అధ్యక్షా, వారు కూడా గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు చీఫ్ విప్‌గా పనిచేశారు. ఈ రోజు మా ట్రెజరీ బెంచ్‌కి సంబంధించిన గౌరవ సభ్యుల యొక్క ఆవేదన కూడా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ రెవెన్యూ మంత్రి గారు అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చే సమాధానం మాకు పూర్తి స్థాయిలో నమ్మకం వుంది. అందుకోసమే మీరు ఇచ్చే మంచి సలహాలు, సూచనలు తీసుకుందామనుకున్నాం గానీ, నిత్యం విమర్శలతోనే సభా సమయాన్ని వృధా చేయడం జరిగింది. కానీ, ఈ రోజున మేము చెప్పేదేమిటంటే, ప్రతిపక్షాలకు సంబంధించి కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ తీసుకోవాలనే అంశంతో వాళ్లకు సమయాన్ని ఎక్కువ వెచ్చింప చేయడానికి అవకాశం మీరిచ్చారు. కానీ, దాన్ని వాళ్లు స్పోర్టివ్ స్పిరిట్‌గా తీసుకోవాలిగానీ, అట్లాగాకుండా వాళ్లు చెప్పకుండానే చెప్పినట్టుగా అన్నీ చెబుతుంటారు. అందుకోసమే వాళ్లకు ఇచ్చే సమయాన్ని ఐదు నిమిషాలైతే, ఐదు నిమిషాల సమయం ముగియగానే తమరు వెంటనే బెల్ కొట్టాలి అధ్యక్షా.

(అంతరాయం )

MR. DEPUTY SPEAKER : No deviation, please go into the subject Chandrasekhar Reddy garu please begin.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, నేను డీవియేషన్ చేయను. కానీ గౌరవ మంత్రిగారికి సవినయంగా ఒకటే మనవి చేస్తున్నాను. ఏమిటంటే, మంత్రులిచ్చే సమాధానాలు కూడా పార్టీ అకౌంట్‌లో పడుతుందనే విషయాన్ని కూడా మీరు దయచేసి దృష్టిలో పెట్టుకోండి. ట్రెజరీ బెంచెస్‌కు తమరు అలాట్ చేసే సమయం

మంత్రులిచ్చే సమాధానం సమయం కూడా మీ పార్టీ స్టేంత్‌లో వస్తుంది. That is the Parliamentary practice. కావాలంటే చదివి వినిపించమంటే నేను చదివేందుకు సిద్ధం.

MR.DEPUTY SPEAKER: Do you want debate that now? మీరు డైరెక్ట్‌గా సబ్జెక్ట్‌లోకి వెళ్లండి. Please go into the subject.

SRI RAVULA CHANDRASEKHAR REDDY: I am going into the subject, మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే, శాసన సభా వ్యవహారాల మంత్రిగా ఇక్కడ మంత్రి గారు సమయాన్ని వివరించి చెప్పినారు కనుక బాధ్యత మా మీద వుంది. ప్రభుత్వం పక్షాన ఇచ్చే సమాధాన సమయం కూడా మీ పార్టీ అకౌంట్‌లో వుంటుంది. మరొకసారి చెబుతూనే ...........

(అంతరాయం )

MR. DEPUTY SPEAKER: Yes, Anam Ramanarayana Reddy garu,

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వారికి అవకాశం ఇస్తే, ఇచ్చినటువంటి సమయాన్ని వాళ్లు వాడుకుంటే పర్వాలేదు. కానీ, వారు దానికి బదులు కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడారు, మంత్రులు మాట్లాడారు, సమయాన్నంతా కలపండంటే ఎట్లా? ప్రభుత్వం తరఫున మంత్రులు మాట్లాడేది వేరే అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీ తరఫున మా సభ్యులు మాట్లాడేది వేరు అధ్యక్షా. ఈ సమయాన్నంతా కలిపి ఒక లెక్క తీసుకుని వాళ్లు చెప్పిందంతా చేయాలంటే, అధ్యక్షా, వాళ్లకు తమరు ఎక్కువ సమయం కేటాయించారు. అది మంచిదే. నేను కాదనడం లేదు. తమరు ఇచ్చిన 45 నిమిషాలకు బదులుగా ఒక గంట ముప్పై ఐదు నిమిషాలు మాట్లాడారు. దానికి కూడా మేము సరే అన్నాంగానీ, ఇంత మొండి వాదనకు వచ్చి ఇవాళ మంత్రులు మాట్లాడింది కలపండి, లేదా కాంగ్రెస్ పార్టీ అంతా మాట్లాడింది కలిపి లెక్క చెప్పండి అంటే ఇదెక్కడి వాదన అధ్యక్షా. ఇది సరైనటువంటి విధానం కాదు. పద్ధతి ప్రకారం వారికి తమరు ఇచ్చిన సమయాన్ని వారిని వాడుకోమనండి.

మ. 1.00

MR.DY.SPEAKER : Let us go on to the debate. Make it a healthy and constructive debate.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి : నేను వారి విజ్ఞతకు, మీ విజ్ఞతకు వదిలేస్తున్నాను. అధ్యక్షా, రాష్ట్రంలో 25వేల ఎకరాల్లో వరి పది లక్షల ఎకరాల్లో ప్రత్తి, లక్షల ఎకరాల్లో పప్పుధాన్యాలు, తోటలు నష్టపోయాయి. గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్స్ పెట్టారు. ఆ డిమాండ్స్‌లో సహేతుకత ఉందా? లేదా? ఒకసారి ప్రభుత్వ పక్షం ఆలోచన చేసేందుకే నావంతు ప్రయత్నం నేను చేస్తాను. మేము రైతుల సమస్యను జాతీయ విపత్తుగా పరిగణించాలని అన్నాము. ఒకే సీజన్‌లో ఐదు పర్యాయాలు వర్షాలు పడ్డాయి. ఈ కెలామిటీ కనీ విని ఎరుగని రీతిలో వచ్చింది. వర్షాలు మామూలుగా నాట్లు వేసినప్పుడో, కొంత పెట్టుబడి పెట్టిన తరువాత వచ్చి నష్ట పోతే అది వేరే సంగతి. కానీ, నేడు పంట చేతికి వచ్చింది, ఇంటికి తీసుకు రాబోయే ముందు, అమ్మే దశలో

పోయింది. కాబట్టే అతి పెద్ద విపత్తుగా దీన్ని పరిగణించాలని కోరుతున్నాను. జాతీయ విపత్తుగా ఎందుకు కోరామంటే, కేంద్ర ప్రభుత్వం నుండి కొంత సహాయం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది, మన రాష్ట్రానికి కేంద్రం నుండి కొన్ని నిధులు వచ్చే అవకాశం ఉంది కనుకనే అడిగాము. To strengthen the hands of the Government మేము ఈ డిమాండ్ పెట్టాము. డిమాండ్ ప్రతిపక్షం పెట్టింది కాబట్టి దాన్ని తిరస్కరించాలని అనుకొనే ధోరణిని మీరు వదులుకోండి. జాతీయ విపత్తు క్రింద ఏ విధంగా ప్రకటిస్తారన్న కొన్ని ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. వాటిని, మీకు పంపిస్తాను. మేము వరికి ఎకరానికి పదివేల రూపాయలను ఇవ్వాలని అడిగాము. ఒక ఎకరం వరి నాటాలంటే, పంట చేతికి వచ్చే దాకా రూ.25000 వరకు ఖర్చు ఉంటుంది. అలాగే ప్రత్తి పంటకు రూ.30వేలు ఖర్చు ఉంటుంది. పది వేల రూపాయల పరిహారం అడగడానికి మా వాదన చెపుతాము. ప్రధాన మంత్రి గారు నియమించిన 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటి' నిన్ననే ఒక నివేదికను ఇచ్చింది. ఇది కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖ ద్వారా పబ్లిష్ కాబడింది. ఒక హెక్టార్‌కి రూ.25ల చొప్పున ఇవ్వాలని ఈ కమిటీ రికమండ్ చేసింది. మా డిమాండ్ సహేతుకంగా ఉందని చెప్పడానికి ఈ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఇచ్చిన నివేదిక కూడా సహకరిస్తోంది. ఈ నివేదిక ప్రతిని మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను. అదే విధంగా ప్రత్తి ,చెరకు విషయాలను తీసుకొంటే, మన రాష్ట్రంలో పెట్టిన పెట్టుబడులను వస్తున్న దిగుబడులను, వస్తున్న ధరలను తీసుకొంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇస్తున్న సొమ్ము ఏ మాత్రమూ సరిపోదన్నది నిర్వివాదాంశం. అదే సమయంలో. వరికి గిట్టుబాటు ధర కోసం 'ఎ' గ్రేడు కి రూ. 1622లు ఇవ్వమని, రూ.1646 లు కామన్ వెరైటీకి ఇవ్వమని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదిక పంపించింది. ఈ రోజు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన నివేదిక బుట్టదాఖలైంది. మనం కేంద్రాన్ని వత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. రూ.1030 సరిపోని పరిస్థితి ఉంది. మీరు పంపిన విధంగా కేంద్రాన్ని ఒప్పించాలని కోరుతున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం 2004-05 నుండి 2010 ఆగస్ట్ వరకు రూ.42553 కోట్ల సహాయం అడిగాము. మన రాష్ట్రానికి వచ్చింది రూ. 1994కోట్లు మాత్రమే. ఎంత పర్సంటేజీ వచ్చిందో వారినే లెక్క కట్టమనండి. ఇతర రాష్ట్రాలకు అందుతున్న సహాయాన్ని చూస్తే, కర్నాటకకు రూ.2596కోట్లు, మహారాష్ట్రకు రూ.1598 కోట్లు, తమిళనాడుకు రూ.1654 కోట్లు, వచ్చింది. మన రాష్ట్రం పట్ల కేంద్రం సరైన న్యాయం చేయడం లేదనడానికి ఇదే నిదర్శనం. ఈ నివేదిక ప్రతిని కూడా ప్రభుత్వానికి పంపిస్తున్నాను. మేము వీటన్నిటిని కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్ నుండే మేము డౌన్‌లోడ్ చేసిన సమాచారం ఇది. మన రాష్ట్రం నుండి కేంద్రానికి సరైన నివేదికలు పోవడం లేదా? లేక మన నివేదికలను కేంద్ర ప్రభుత్వం నమ్మడం లేదా? నమ్మితే, మన పట్ల న్యాయం చేయడం లేదా? ఆలోచించాలని కోరుతున్నాను. ఎఫ్.సి.ఐ. నిబంధనలు ఎలా ఉన్నాయంటే, తమిళనాడులో తేమ శాతం 17 శాతం మించరాదని అంతకు ముందు పేర్కొంటే, దాన్ని 20శాతం ఉండవచ్చని కేంద్ర ప్రభుత్వం రిలాక్సేషన్ ఇచ్చింది. అదే విధంగా మొలకెత్తిన ధాన్యం నాలుగు శాతానికి మించరాదని ఉంటే, తమిళనాడులో ఇరవై శాతానికి ఎగ్జమ్షన్ ఇచ్చింది. రంగుమారిన, దెబ్బతిన్న దానికి నాలుగు శాతం మించకూడదని అంటే, దాన్ని ఐదు శాతానికి రిలాగ్జేషన్ ఇచ్చారు. పంజాబ్‌లో అయితే 20శాతానికి తేమకు రిలాగ్జేషన్ ఇచ్చారు. పంజాబు రైతులకు మొలకెత్తిన ధాన్యానికి పది శాతం రిలాక్సేషన్ ఇచ్చాం. మన రాష్ట్రం పట్ల కూడా కేంద్రం ఇదే ఔదార్యం చూపించాలి. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేయాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనివని నేననుకోవడం లేదు. కానీ, ఎందుకో మొహమాటం, అడిగడంలో సంకోచం వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అడగడంలో ఎక్కడైనా లోపం, జాప్యం ఉందా? అని ప్రశ్నిస్తున్నాను. మన అధికారులు మీకు సరైన విధంగా సూచనలను ఇవ్వడం లేదా? నివేదికలు సరిగా వెళ్లడం లేదా? చూసుకోవాలని కోరుతున్నాను. ఈ వివరాలన్నీ కూడా గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇటువంటి వాటన్నింటిలో రిలాక్సేషన్ తెచ్చాం. ఇవి కొత్తవి కావు. ఆయన కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి ఆఫీస్

ఆఫీస్‌కి తిరిగి రిలాక్సేషన్స్ తెచ్చి, ఈ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడారు. కాదా అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం జయతీఘోష్ కమిటీని వేసింది. వారు రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. ధాన్యాన్ని ఎప్పుడు, ఎంత ధరకు కొనుగోలు చేయాలని చెప్పింది. Timely and adequate procurement operations by the Central and State Government agencies are need to ensure remunerative prices to the cultivators and arrest distress sale. Market Stabilization Fund should be created ఇవేవీ జరగలేదు. Non exploitation arrangement in the market should be there. There should be suitable import prices that protect domestic cultivators and their livelihood. ఇవన్నీ కూడా ఈ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత, వేసిన కమీషన్ ఇచ్చిన రిపోర్టు ఇది. కొత్త ప్రభుత్వంలో కొత్త మంత్రులు ఉన్నారు. వారికంతా కొత్త కొత్తగా ఉంది. కాబట్టి ఈ రిపోర్టు కాపీని మీ ద్వారా వారికి పంపిస్తాను. దయచేసి చదవమనండి.

రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్న కారు రైతులకు పరిహారం ఇవ్వాలని ఇటీవల వచ్చిన జి.ఓ. చెపుతోంది. కానీ, కేంద్ర ప్రభుత్వం అలా చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం కెలామెటీస్ రిలీఫ్ ఫండ్ ఇచ్చేప్పుడు రైతులకు ఒక హెక్టార్ ఉంటే ఎంత? రెండు హెక్టార్స్ ఉంటే ఎంత? అన్నది వారు క్లియర్‌గా క్యాటగిరైజ్ చేశారు. అన్‌ఫార్చునేట్‌లీ మన రాష్ట్రంలో అది జరగడం లేదు. కేవలం, చిన్న, సన్నకారు రైతుల పేరుతో ఇలాంటి కలామెటీస్ వచ్చినప్పుడు రైతులందర్నీ, పరిహారమిచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ఆ సంబంధిత గైడ్‌లైన్స్‌ని కూడా నేను తమరికి పంపిస్తాను అధ్యక్షా.

రాష్ట్రంలో వచ్చిన విపత్తు వల్ల చేనేత కార్మికులు బాగా నష్టపోయారు. మగ్గాలు పోయాయి. నిత్యం సంపాదించుకొనే ఆధారమే పోయింది. వీరిని పెద్ద ఎత్తున ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి విపత్తులు వచ్చినప్పుడు తమిళనాడు, మహారాష్ట్రల్లో జాతీయ విపత్తుగా గుర్తించి చేనేత రంగాన్ని ప్రత్యేకంగా గుర్తించి ఆదుకొన్న సంఘటనలు ఉన్నాయి. చేనేతకు ప్రత్యేక ప్యాకేజీ మేం ఇవ్వాలని అడిగిన డిమాండ్ కూడా సహేతుకమైందని ఆయా రాష్ట్రాల్లో తీసుకొన్న నిర్ణయం గానీ, కేంద్రం ఇచ్చిన సహాయాన్ని కూడా తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.10

సార్, ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేతులను బలోపేతంచేసి కేంద్రం దగ్గర డిమాండ్ చేయడానికి పనికొస్తాయి. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పావలా వడ్డీ ప్రకటించి 2008 నుంచి ఇప్పటివరకు 55,000 కోట్ల రూపాయల రుణాలిచ్చారు. పావలా వడ్డీని లెక్కిస్తే రైతు మూడు శాతం, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం, కేంద్రం రెండు శాతం ఇవ్వాలి. ఆ విధంగా లెక్కిస్తే రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.2200 కోట్లు ఖర్చుపెట్టి ఉండాలి. దురదృష్టవశాత్తు రూ.60 కోట్లు కేటాయించారు కానీ, 30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ తేడాను గమనించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అట్లాగే మన రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మంది కౌలురైతుల గురించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. జయతీఘోష్ కమీషన్ గానీ, స్వామినాథన్ కమీషన్ గానీ, అలాగే మీరు నియమించిన రాంచెన్నారెడ్డి కమీషన్ గానీ, వారిచ్చిన రిపోర్టును ఒకసారి చూస్తే కౌలు రైతులకు సంబంధించిన సంక్షేమ చర్యలన్నీ తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. సమయం తక్కువగా ఉండడంతో ఆ వివరాలన్నీ పూర్తి చెప్పలేకపోతున్నాను. వాటికి సంబంధించిన para

extractను మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. పావలా వడ్డీ కింద మీరు చెల్లించింది రూ.30 కోట్లు మాత్రమే. మీరు ఎందుకు ప్రజలను మభ్యపెట్టాలనుకుంటున్నారో ఆలోచించాలని పెద్దలను కోరుతున్నాను.

మన రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులమీద వ్యాట్ విధిస్తున్నారు. వ్యాట్ వేసిన రాష్ట్రాలలో బహుశా మన రాష్ట్రమే ఉందనుకుంటున్నాను. కాబట్టి దానిని వెంటనే తొలగించాలని కోరుతున్నాను. ప్రతి రోజూ భోజనం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు, కష్టాలతో తల్లడిల్లుతున్న రైతుల ముఖాన్ని ఒకసారి మనం గుర్తుచేసుకోవలసిన అవసరముంది. ప్రభుత్వం వద్ద నిధులు లేక కాదు, ప్రభుత్వానికి రైతులను ఆదుకోవడానికి మనసు రావడంలేదు. మనసుంటే మార్గముంటుంది, అలాగే మనసుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా చేయగలదు. అలాగే, చేనేత కార్మికులతోబాటు గీత కార్మికులు, ఇతర చేతి వృత్తులవారు అందరినీ ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇవాళ మేం పెట్టిన 20 డిమాండ్లు ఒక్కొక్కదానిని సైంటిఫిక్‌గా ఆలోచించి వాటిని అమలుచేయదగ్గ రీతిలోనే మేం కోరుతున్నాం. అప్పుడు మీరెంత ఇచ్చారు, ఇపుడు మేమెంత ఇచ్చామని కాకుండా, ప్రస్తుతం పెరిగిన రాష్ట్ర ఆదాయాన్ని, లక్షా ముప్పై వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుని సహాయం చేయవలసిన అవసరముంది. ఆ రోజుల్లో ఆ సహాయం సహేతుకమనిపించింది. ఈరోజున వరి పంట వేయడానికి 15 వేల నుంచి 20 వేలు ఖర్చు అవుతుంది. ఎరువులకోసం రైతులు డబ్బులతోబాటు లాఠీ దెబ్బలు తినవలసిన పరిస్థితి ఉంది. గతంలో ఈ పరిస్థితులు లేవు, ప్రస్తుతం రైతులు, ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాల్సిన అవసరముంది.

మీరు ఎన్నికల సమయంలో దాన కర్ణుల్లా వాగ్దానాలు చేసి ఎన్నికలైన తర్వాత కుంభకర్ణుల్లా నిద్రపోతే ప్రజలు బాధపడరా? మత్స్యకారులకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు చేసి చేపల వేటకు వెళ్లవద్దు అంటారు, వారు చేపల వేటకు వెళ్లకపోతే వారికి జీవనోపాధి ఎవరు కల్పించాలి? కేంద్రం నిర్దేశించిన ప్రకారం వాళ్లకు కనీసం 50 కేజీల బియ్యం ఇవ్వాలి. అలాగే ఒకరోజుకు 5 కేజీల చొప్పున బియ్యం, 10 లీటర్ల చొప్పున కిరోసిన్ ఇవ్వాలి. రాష్ట్రం ఆ విధంగా ఇస్తే కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. అది కూడా ఇవ్వలేమా? ఇవాళ రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెల్లించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆ విధంగానైనా రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంమీద ఉంది, అంతకంటె ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. మేం చేసిన ప్రతి డిమాండ్ వెనుక శాస్త్రీయత ఉంది, సహేతుకత ఉంది. వీటన్నింటిని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం మంచి మనసుతో ఆలోచించి ముందుకు రావాలి. మేం చేసిన సహేతుకమైన డిమాండ్లను మంచి మనసుతో నెరవేర్చాలని, తగిన చర్యలు తీసుకోవాలని మరోమారు కోరుతున్నాను.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు మాట్లాడినవారి పేర్లు చెప్పాను. ఇపుడు చంద్రశేఖరరెడ్డిగారు కూడా మాట్లాడారు. వారికి ధన్యవాదాలు. మన రాష్ట్రంలో 2009-10 సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల సంవత్సరంగా మారింది. 2009 జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రాన్ని కరవు పట్టి పీడిస్తే, 2009 సెప్టెంబర్‌లో కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరదలు వచ్చి 30 నుంచి 50 సెం.మీ. వర్షపాతం నమోదై చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సంవత్సరం మే నెలలో లైలా తుపాను, జూన్ నుంచి సెప్టెంబర్‌వరకు భారీ వర్షాలు, వరదలు వచ్చాయి. ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాల్లో జల్ తుపాను వచ్చి మరొకసారి రాష్ట్రంలో బీభత్సం సృష్టించింది. డిసెంబర్ నెల మొదటివారంలో 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వాయుగుండం వచ్చి భారీ వర్షాలు పడడంతో చాలా విస్తృత స్థాయిలో రైతాంగం దెబ్బతిన్నారు. అంటే

2010లోనే నాలుగుసార్లు వర్షాలు, వరదలు, వాయుగుండాలు, తుపానులు అన్నీ రావడం జరిగింది. ఈ 15 మాసాల కాలంలో అంటే కర్నూలు జిల్లాలో వరదలు ప్రారంభమైనప్పటినుంచి 256 మంది చనిపోయారు. అది చాలా బాధాకరం. డిసెంబర్ నాటికి 20 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. వర్షాల కారణంగా అనేకమంది చేతివృత్తిదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. డిసెంబర్‌లో వచ్చిన వాయుగుండం వల్ల జరిగిన నష్టానికి సంబంధించి అంచనాలు తయారుచేస్తున్నారు. ఆ అంచనాలు ఈ నెల 18 లోగా తయారుచేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఆ వివరాలు రాగానే నష్టాల గురించిన నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంది. మొన్న నవంబర్‌వరకు వచ్చిన మూడు ప్రకృతి వైపరీత్యాలవల్ల సంభవించిన నష్టాన్ని కేంద్ర బృందాలు ఇప్పటికే పరిశీలించాయి. జల్ తుపానుకు సంబంధించి నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం ఈ నెల17, 18, 19 తేదీల్లో ఆయా జిల్లాలలో పర్యటించబోతున్నారు. అధికారులను నుంచి పూర్తి వివరాలు రాగానే నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. దాని ఆధారంగా వారు పరిశీలించే అవకాశముంది.

అధ్యక్షా, ఒకసారి ఈ రాష్ట్ర చరిత్రను పరిశీలిస్తే, రాష్ట్ర నైసర్గిక స్వరూపం రీత్యా మనకు కోస్తా తీర ప్రాంతం సుమారు 1083 కి.మీ. ఉంది. అంటే ఈ ప్రాంతాలలో ఎక్కువగా తుపానులు వచ్చే అవకాశముంది. గత 110 సంవత్సరాల్లో చూస్తే మన రాష్ట్రం తుపానులతో ఇబ్బందిపడిన చరిత్ర ఉంది. అదే విధంగా రాయలసీమ, తెలంగాణ జిల్లాలు కరవుతో తల్లడిల్లిపోతున్న పరిస్థితులున్నాయి. గత 15 సంవత్సరాల చరిత్ర చూస్తే అన్ని జిల్లాలలో గానీ, కనీసం కొన్ని జిల్లాలలో గానీ 11 సంవత్సరాలు కరవు వచ్చింది. రాయలసీమ, తెలంగాణ జిల్లాల్లో ఉన్న నేపథ్యం చూస్తే అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలు మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లాలో గత వంద సంవత్సరాల్లో 67 సంవత్సరాలు కరవులో నలిగిపోయిన పరిస్థితి ఉంది. సాంప్రదాయకంగా మనకున్న అలవాటు ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత పునరావాసంపైన మనం ఎక్కువ దృష్టి పెట్టేవాళ్లం. కానీ ఈనాటి పరిస్థితుల్లో విపత్తుల యాజమాన్యంపైన ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నాం. అంటే నష్టనివారణపైన దృష్టి పెట్టడం, ఆ నష్టాన్ని అధిగమించడానికి వారిని సంసిద్ధులను చేసి నష్టాన్ని వీలైనంత తగ్గించే పరిస్థితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం బాగా చర్యలు తీసుకొంటున్నదని కేంద్ర ప్రభుత్వమే చెప్పడం జరిగింది. మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలలో వరదలు, తుఫానులు వచ్చినపుడు అక్కడ ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని, నివారణ చర్యలు తీసుకోలేదని, వారికంటె మనమే బాగా నివారించగలిగామని కేంద్రం ప్రస్తుతించిన విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకొని దానిని ఇంకా నివారణను మరింత మెరుగుపరచవలసిన అవసరముందని నేను భావిస్తున్నాను.

మ.1.20

భావి భారత పౌరులు, విద్యార్థుల్లో కూడా దీన్ని గురించి అవగాహన పెంచాలనే ఉద్దేశంతో 2011-12 విద్యాసంవత్సరంలో 8వ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం వరకు అంటే, 8, 9,10, 11 తరగతుల వరకు ఆ నాలుగు సంవత్సరాలలో ' విపత్తు నిర్వహణ ' ను పాఠ్యాంశంగా చేర్పించబోతున్నాం . వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల్లో దీన్ని గురించి అవగాహన పెంచే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అలాగే కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకుల సహాయంతో మన రాష్ట్ర

ప్రభుత్వం National cyclone risk mitigation Project క్రింద దాదాపు రూ.810కోట్లతో infrastructure తయారుచేసే ఒక పెద్ద కార్యక్రమం కూడా తీసుకోవడం జరిగింది. వాళ్లు జనవరి వరకు టైము ఇచ్చారు, టెండర్లు కూడా ప్రాసెస్‌లో వున్నాయి. రాష్ట్రం నుంచి దీనికి కావలసిన రూ.100కోట్లు అంటే 25శాతం, మిగిలింది వాళ్లు ఇచ్చే కార్యక్రమం ఇది. దీంట్లో మౌలిక సదుపాయాలే గాకుండా తుఫాను హెచ్చరికల వ్యవస్థను మరింత మెరుగుపరచడమన్నది కూడా ఈ రూ.810కోట్లలో భాగంగా ఉందని మనవి చేస్తున్నాను. అదే విధంగా UNDP మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో Disaster risk reduction programme ను చేపట్టడం జరిగింది. అది ఆల్‌రెడీ ఆపరేషన్‌లో ఉంది. నిన్ననే మర్రి శశిధర్‌రెడ్డిగారు చెప్పారు . మంగళగిరి దగ్గర National disaster response force batallion ను ఏర్పాటు చేయడానికి రూ.250కోట్లు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. నిజానికి శశిధర్‌రెడ్డిగారికి ఈ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నాను. పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వారు ఈ విషయంపై ప్రధాన మంత్రి గారికి ఉత్తరం రాయడం జరిగింది, దానికి వారు ఒప్పుకోవడం జరిగింది. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రస్తుతం చెన్నై నుంచి ఆ బెటాలియన్ రావలసి వుంది. భవిష్యత్తులో అటువంటి అవసరం లేకుండా దాదాపు 15వందల మందికి ట్రెయినింగ్ ఇచ్చి, ఏదైనా ఉపద్రవం వచ్చినపుడు బాధితులను ఆదుకోవడానికి ఈ కేంద్రం ఉపయోగపడుతుంది. ఆ కేంద్రానికి మంగళగిరిలో ఇప్పటికే 50ఎకరాల భూమి కేటాయించడం జరిగింది. మరొక 20 ఎకరాలు అవసరం ఉందని అంటున్నారు, తప్పకుండా వాళ్లతో మాట్లాడి దీన్ని రిజాల్వ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. నష్టపోయిన వారందరినీ ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం తయారుగా వుంది. గతంలో చేశాం, ఇప్పుడూ చేస్తాం, రైతులనే కాదు అన్ని వృత్తుల వారిని, నష్టపోయిన వారందరినీ ఆదుకోవడం ఈ ప్రభుత్వం బాధ్యత .

ఈ సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే 483 మండలాలను వరద ప్రభావిత మండలాలుగా ప్రకటించాం, ఆ మేరకు జీ.ఓ. కూడా ఇవ్వడం జరిగింది. మళ్లీ ఇటీవల డిసెంబర్‌లో వచ్చిన వర్షాలతో నష్టపోయిన కొన్ని మండలాలను కూడా అందులో చేర్చవలసిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు కూడా చెబుతున్నారు. అటువంటి మండలాలుంటే వాటిని కూడా డిక్లేర్ చేయడం జరుగుతుంది. లోన్లు రీషెడ్యూల్ చేయడానికి, కొత్త లోన్లు ఇప్పించడానికి అది ఉపయోగపడుతుంది. మళ్లీ రబీలో పంట వేసుకోవడానికి కావలసినంత విత్తనం సబ్సిడీతో ప్రతి ఎకరానికి ఇవ్వడం ఈ ప్రభుత్వం ద్వారా జరుగుతుందని మనవి చేస్తున్నాను. రీషెడ్యూల్ చేసినటువంటి లోన్లకు సంబంధించి ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు భారత ప్రభుత్వానికి ఒక ఉత్తరం కూడా రాశారు. మామూలుగా subvention 11శాతం ఉంది, 4శాతం వాళ్లు subvention ఇస్తారు . రీషెడ్యూల్ అయిన లోన్లకు ఆ నాలుగు శాతం మీరు subvention ఇవ్వండని కోరడం జరిగింది. అది వచ్చిన తర్వాత, పావలా వడ్డీకి సంబంధించి రైతాంగాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అర్హులైన వారందరికీ కూడా ఇన్‌పుట్ సబ్సిడీ తప్పకుండా ఇస్తాం . ఇన్‌పుట్ సబ్సిడీ బాగా పెంచాలని అంటున్నారు. గతంలో ప్రధాన మంత్రిగారు ఇక్కడికి వచ్చినపుడు స్వయంగా మేము రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెప్రజెంట్ చేయడం జరిగింది. దాన్ని reiterate చేస్తూ ఒక వారం రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి ఉత్తరం కూడా రాయడం జరిగింది భారత ప్రభుత్వం ఇస్తున్నటువంటి దాన్ని బాగా పెంచాలని . ఎవరైతే నష్టపోయి, ఈ ప్రీమియం కట్టి ఉన్నారో వారికి పంటల బీమా రావాలని ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు ఇప్పటికే అధికారులతో కూర్చుని మాట్లాడి, మండల స్థాయి నుంచి ఇక్కడి వరకు వాళ్లందరినీ అప్రమత్తం చేయడం జరిగింది. చాలామంది పెద్దలు మాట్లాడుతూ దీంట్లో ప్రజాప్రతినిధులను కూడా ఇన్వాల్వ్ చేయాలని చెప్పారు. అటువంటి ఆదేశాలు ఇప్పటికే ఇచ్చి ఉన్నాం . మళ్లీ ఇస్తాం, ఒకరిద్దరు

అధికారులు పోయి చేసేది కాదు, అక్కడ వున్న సర్పంచో, యంపిటిసి మెంబరో, లేకపోతే రైతో, చుట్టుపక్కల వున్న రైతులో ఆ క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ బాగా చేసే విధంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డిసెంబర్ నెలలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం రంగు బాగా మారింది. ఆ రంగు మారిన ధాన్యాన్ని కొనాలని ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నటువంటి యఫ్‌సిఐ అధికారులతో మాట్లాడి, ఒక రిపోర్టు తీసుకుని మొన్ననే ఢిల్లీకి వెళ్లినపుడు అక్కడ కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి గారితో మాట్లాడారు. వాళ్లు వెంటనే స్పందించి ఒక టీమును కూడా ఇక్కడికి పంపారు. భారత ప్రభుత్వం నుంచి టీమును పంపించి ఎక్కడెక్కడ ఏ విధమైన పరిస్థితి వుందో వారు చూస్తున్నారు. బహుశా రేపో, ఎల్లుండో ముఖ్యమంత్రిగారు మళ్లీ ఢిల్లీకి వెళతారు, దానికి కూడా క్లియరెన్స్ తీసుకొస్తారు. మీరు చెప్పినట్లుగా ఎంత యఫ్ఏక్యు, ఎంత పర్సంటేజీ తీసుకుని రావాలో చూస్తారు. ఏదో ఇంత పర్సంటేజీ అని మనం వేగ్‌గా అడగడం సరైనది కాదు. క్షేత్ర స్థాయి నుంచి ఆ టీములో వెళ్లినపుడు ఎంత తేమ, ఎంత డిస్‌కలర్, ఎంత పాడైపోయిందో వాళ్లు సూచించిన తర్వాత అది తీసుకరావడం జరుగుతుంది. రంగుమారిన ధాన్యాన్ని కొనడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రకృతి వైపరీత్యాల కోసం మామూలుగా బడ్జెటులో డబ్బు కేటాయిస్తాం . ఈ సంవత్సరం రూ.508.84కోట్లు కేటాయించాం, కానీ ఇది ఏమూలకూ సరిపోలేదు. ఇప్పటికే రూ.1578.83కోట్లు రాష్ట్రప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరిగింది. That means to say దాదాపు వెయ్యి కోట్లకు పైబడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వ్యవసాయ అనుబంధ రంగాలైన హార్టికల్చర్, పశుసంవర్ధన తదితర వాటికి ఇన్‌పుట్ సబ్సిడీ రూ. 762 కోట్లు మంజూరు చేయడం జరిగింది. నవంబర్ వరకున్న పాత బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని ఇటీవల ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడంతో చీఫ్ సెక్రటరీ అటు ఫైనాన్స్, ఇటు డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు చెందిన వాళ్లను కూర్చోబెట్టి మాట్లాడి, డిసెంబర్ మినహాయిస్తే, నవంబర్ వరకు అణా పైసలతో సహా ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద ఇవ్వవలసిన మొత్తం డబ్బును రిలీజ్ చేయడం జరిగింది. ఆ డబ్బు రైతులకు వెళ్లవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

డబ్బు రైతులకు చేరిందని చెప్పడం లేదు. డబ్బు రిలీజ్ అయింది. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. Make a point, నేను మాట్లాడిన తర్వాత ఏదైనా వుంటే క్లారిఫికేషన్ అడగండి. నో ప్రాబ్లం . కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 687కోట్లు ఇచ్చింది. అంటే దాదాపు ఈ 15 మాసాల్లోనే రూ.3వేల కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు mitigation/relief కోసం ఖర్చు పెట్టడం జరిగింది. పెద్దలు చాలా మంది మాట్లాడారు. వరదల వల్ల, వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు సంబంధించి అనుకున్నాం . పెద్దలు చాలా అనుభవం వున్న వాళ్లు, వ్యవసాయం, రైతులకు సంబంధించిన మిగిలిన అంశాలను కూడా లేవనెత్తారు కాబట్టి వాటికి సమాధానం చెప్పవలసిన బాధ్యతను గుర్తించి చెబుతున్నాను. 2004వ సంవత్సరంలో ఎన్నికలైన తర్వాత, డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారు ప్రకటించింది ఏమంటే ... ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మొట్టమొదటగా ప్రకటించడం జరిగింది, దాన్ని ప్రజలందరూ, రైతులందరూ ఆదరించడం జరిగింది. 2004 , మే నెల నుంచి రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నా,

రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నా, ఈ రోజు కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నా ఇది రైతు రాజ్యంగా కొనసాగుతుంది, కొనసాగుతుంది, కొనసాగుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

మ.1.30

రైతుల కోసం mark my world రైతుల కోసం దేశంలో ఏ రాష్ట్రం కాని, రాష్ట్రంలోని ఏ ప్రభుత్వం కాని చేపట్టనన్ని కార్యక్రమాలు మా కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టింది.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

ఎంత దురదృష్టం అధ్యక్షా . ప్రతిపక్ష నాయకుడు ఈ విధంగా వారి సభ్యులను రెచ్చగొట్టి ఇలా అరవడం భావ్యం కాదు, ధర్మం కాదు. నేను ఏమి చేశానో చెబుతాను వినండి. ఎందుకంత తొందర?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ సిట్.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ఏమి చేశారని అడిగారు. ఏమి చేశామో చెబుతాము. చేసింది చెబుతాము, చేయబోయేది ముఖ్యమంత్రిగారు చెబుతారు, మూర్ఛ వచ్చి పడిపోతారు జాగ్రత్త. జరిగింది వినడానికి మీకు ఓపిక లేదు, సహనం లేదు. జరగబోయే దానికి ఆ ఫలితాలు రైతుకు అందితే సంతోషిద్దామని లేదు.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా.............

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: నరేంద్రా వద్దమ్మా, ఓవర్ యాక్షన్ వద్దమ్మా వద్దు. 2003-04వ సంవత్సరంలో 137లక్షల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధించాము. You please bring the House to order, otherwise, I don't want to continue.

శ్రీ పి. కేశవ్: వ్యవసాయ శాఖామంత్రిగారు చెబుతున్నారు. రెవెన్యూ శాఖా మంత్రిగా ఈ రోజు రైతులకు ఏమి చేస్తున్నారో చెప్పండి.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రభుత్వం తరపు నుండి మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. కొంచెం ఓపిక పట్టండి. ప్లీజ్ సిడౌన్. దయచేసి మంత్రిగారు చెప్పే సమాధానం వినండి. I don't want to name the Members. Please sit down. Please co-operate.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): తడిసిన ధాన్యాన్ని కొంటారా, లేదా చెప్పమనండి. రైతులకు ఏమి చేస్తాడో చెప్పమనండి.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయం అయితే ఎంత సమాధానం చెప్పాలో నాకు తెలుసు. షార్ట్ డిస్కషన్‌లో వాళ్ల నాయకుడు ఎంత సేపు, ఏ విషయాలు మాట్లాడారో గుర్తుకు తెచ్చుకోమనండి. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు నేను మంత్రిగా సమాధానం చెప్పకపోతే బాధ్యతా రాహిత్యం అవుతుంది.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః అది మీ పేటెంట్ హక్కు.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః మన ఆంధ్రరాష్ట్రం 2008లో 204 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాన్ని సాధించింది. 2010లో 209 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ తుఫాన్ల వల్ల, వరదల వల్ల కొంచెం నష్టం వచ్చినప్పటికీ మాకున్న ధైర్యం, నమ్మకం, విశ్వాసం ఏమిటంటే ఈ ప్రభుత్వం చేసే తోడ్పాటు వల్ల రాష్ట్రంలోని రైతన్నలందరికీ ఉన్న స్థైర్యం, శక్తి, సామర్థ్యం వల్ల రబీలో ఆ లోటును పూర్తి చేస్తారు. ఎందుకంటే ..........

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః నేను మాట్లాడితే పూనకం వస్తుందా, ఏమిటి? కూర్చోండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ః మమ్ములను కూర్చోమంటావా? నువ్వు కూర్చో. మాకు నువ్వు చెబుతావా?

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః ఈ ప్రభుత్వం ఏమి చేసింది, ఏమి చేసింది అని అంటున్నారు. It is not fair. This is not Fish Market. Don't make this as a Fish Market. నేను ఎంతో బాధ్యతగా వారడిగిన వాటికి సమాధానం చెబుతుంటే ఇదేమిటి? ఈ రాష్ట్రం చేసిన కొన్ని చారిత్రాత్మక కార్యక్రమాలు చెబుతాను. జలయజ్ఞం, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పంటల భీమా, బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు నాలుగు రెట్లు పెంచాము, పావల వడ్డీకే రుణాలు........

(ఈ దశలో టిడిపి సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః రూ.13,550కోట్ల రుణాలు మాఫీ, రూ.2వేల కోట్ల వడ్డీ మాఫీ అధ్యక్షా. రుణాలు సకాలంలో చెల్లించిన 18 లక్షల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు ఇచ్చాము. వ్యవసాయం దాని అనుబంధ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వెటర్నరీ యూనివర్సిటీ, హార్టీ కల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాము. రైతులలో చైతన్యాన్ని పెంచడానికి ప్రతి సంవత్సరం రైతు చైతన్య యాత్రలు రైతు సదస్సులు నిర్వహించినటువంటి ప్రభుత్వం మాది.

మ.1.40

రాష్ట్రంలో ఉన్న శాస్త్రవేత్తలందరినీ ప్రయోగశాలల్లో కాకుండా, పంట పొలాలకు వెళ్లాలని " రైతు పొలాల్లోకి శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మీరు 9 సంవత్సరాలలో ఒక్క పోస్టును కూడా ఫిలప్ చేయలేదు. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో నూటికి నూరు పాళ్లు ఖాళీలను భర్తీ చేసిన ప్రభుత్వమిదని సగర్వంగా చెబుతున్నాను. సూక్ష్మ , బిందు, తుంపర సేద్యానికి సంబంధించి 14 లక్షల ఎకరాలలో 90 శాతం సబ్సిడీని ఇచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షా. పశు క్రాంతి, జీవ క్రాంతి ఈ విధంగా చెబితే వారికి శోష వస్తుంది. బి.టి పత్తి విత్తనాలని ఉన్నాయని, వాటికి సంబంధించి 1850 రూపాయలు వసూలు చేస్తున్నారని అందులో 1200 రూపాయలు మాన్సెంటో కంపెనీ వారు దోచుకెళ్లారని తొమ్మిది సంవత్సరాలూ గుర్తురానటువంటి పెద్దలు వాళ్లు. మేము వచ్చిన తరువాత దానిని ఆరు వందల యాభై రూపాయలకు తగ్గించడం జరిగింది. ఆ చర్య ద్వారా, ప్రతిసంవత్సరం, ఈ భారతదేశంలోనే ఆ విత్తనాలలో దోచుకుపోయిన సొమ్ము అయిన నాలుగు వేల కోట్ల రూపాయలను మిగిల్చిన ప్రభుత్వం ఇది. వట్టి మాటలతో ఇవన్నీ జరగవు అధ్యక్షా. సొమ్ము కావాలి, సొమ్ము కావాలి అంటే రైతు పొలాలకు సొమ్ము ఖర్చు పెట్టాము. Public money is invested in farmers fields. ఆ ఆలోచన వాళ్లకు వచ్చిందా? వాళ్ల హయాంలో సంవత్సరానికి కేవలం 4,320 కోట్ల రూపాయలు మాత్రమే రైతు రంగానికి బడ్జెట్‌లో పెడితే మేము 38,000 కోట్ల రూపాయలు రైతుల కోసం బడ్జెట్‌లో నిధులను కేటాయించాము. వీటన్నింటినీ గమనించే .........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, వారికి వినడం ఇష్టం లేకపోతే వాళ్ల చెవిలో సీసం పోసుకోమనండి. మా రైతన్నలు వింటున్నారు, మా రైతన్నలు చూస్తున్నారు, వాళ్ల కోసం చెబుతాము అధ్యక్షా. అమ్మా పెట్టదంటా, అడుక్కు తిననివ్వదంటా, వీళ్ల వాలకం అలా ఉంది. ఎందుకయ్యా? వాళ్లు చేయలేకపోయింది మేము చేస్తున్నాము, వీటిని కాదని చెప్పగలిగేవాడు ఈ ఎనిమిది కోట్ల ముప్పై లక్షల మందిలో ఏ ఒక్కరినైనా చూపించగలరా అని అడుగుతున్నాను. మీరు రాజకీయంగా మాట్లాడవచ్చు. మీ పోరాటాలు రాజకీయ పోరాటాలు ...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (మైక్ లేకుండా) : ఏ ఊరికైనా పోదాం రావయ్యా!

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మీ ఊరికే వస్తాను పా, మీ ఊరికే వస్తాను పా ........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

Sir, I am going on record. నారావారి పల్లికి నేను వస్తాను. (చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి) మీరూ రండి. మాజీ ముఖ్యమంత్రిగా రండి, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా రండి, ప్రస్తుత ప్రతిపక్షనాయకులుగా రండి, ఆ ఊరిలో జన్మ తీసుకున్నటువంటి వారిగా రండి . నేను చెబుతున్నాను, It is not a challenge. మీ ఊళ్లో మీ కంటే రైతులకు ఏదైనా తక్కువ చేసామని నిరూపిస్తే నేను రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకోవడానికి తయారుగా ఉన్నాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

MR. DEPUTY SPEAKER: He has thrown a challenge and he (Hon'ble Minister) has reacted to that.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి నినాదాలు చేస్తూ సభకు అంతరరాయం కలిగించసాగారు)

Please co-operate with the Chair. Let him complete his reply. After that I will come back to you. All parties will get equal opportunity to speak. Definitely, I will give. please go back.

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేను అపీల్ చేస్తున్నాను. నేను మాట్లాడేటప్పుడు అడ్డుకోవడం మంచిది కాదు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Let him complete.

శ్రీ డి. నరేంద్రకుమార్ (మైక్‌లేకుండా) : తడిసిన ధాన్యం గురించి చెప్పమనండి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : కూర్చోండి. Please have some patience.

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేను చాలా బాధ్యతగా కేవలం సభ్యులు లేవనెత్తిన అంశం గురించి మాట్లాడుతున్నాను. పదే, పదే ఈ విధంగా అడ్డుకోవడం ధర్మం కాదు. ఇది న్యాయం కాదు. ఈ రాష్ట్ర శాసనసభ ద్వారా రైతులందరూ గత ఆరు రోజుల నుండీ మాకు ఏదైనా న్యాయం జరుగుతుందా అని ఎదురుచూస్తున్నారు. అది చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. మీరు చెప్పిన వాటన్నింటికీ సమాధానాలను ఇస్తాము. నేను చెప్పవలసింది నేను చెబుతున్నాను, మా ముఖ్యమంత్రి గారు చెప్పేది వారు చెబుతారు. నేను ఎందుకు ఇవన్నీ చెబుతున్నానంటే, ఈ భారతదేశంలో రైతాంగానికి చాలా పెద్దఎత్తున చేయూతనిస్తున్నటువంటి ప్రభుత్వమని గమనించే .........................

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ యం.లింగారెడ్డి చే తీవ్ర అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మీ పార్టీకి అవకాశం ఇచ్చినప్పుడు మీ ఒపీనియన్‌ని చెప్పండి. Your leader will speak.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

ఆయన మాట్లాడడం అయిపోగానే I will give the opportunity to speak. Please go back. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి. I don't have any problem. It is between you and the Government. మీరు మీ సీట్లలోకి వెళ్తే మినిస్టర్ గారు వారి జవాబును పూర్తి చేస్తారు తరువాత మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

(INTERRUPTIONS CONTINUED)

చంద్రబాబు నాయుడు గారు మాట్లాడతానంటే నేను అవకాశం ఇస్తాను. Please go back. If your leader wants to speak I will give. ఆయన నన్ను అడగొచ్చు. He has every right to ask me. Please go back.

శ్రీ పి. కేశవ్ (పోడియం వద్దనే ఉండి మైక్ లేకుండా) : మంత్రి గారు అనంతపురం రాకుండా తిరుగుతున్నారు.

MR. DEPUTY SPEAKER: Please go back.

మ.1.50

(INTERRUPTIONS CONTINUED)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దే ఉండి అంతరాయం కలిగించసాగారు)

(మంత్రి గారు ఛాలెంజ్ చేశారని స్పీకర్‌తో చెప్పసాగారు)

(అంతరాయం)

(శ్రీ బొత్స సత్యనారాయణ గారు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు)

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః దయచేసి మీరు మీ మీ సీట్లకు వెళ్లి తెలపండి. Please go back. Let's complete. మీ పార్టీకి అవకాశం ఇస్తాను కదా, అప్పుడు మాట్లాడండి. Please go back. Whatever you want to say, you can say when you are given an opportunity. రైతుల గురించి ప్రభుత్వం ఇచ్చే సమాధానం వినాలని మీకు ఏమాత్రం లేదా? ఎట్లా అండీ. ప్రభుత్వం ఇస్తున్న సమాధానం మీరు వినకపోతే ఎట్లా చెప్పండి.

(అంతరాయం)

Please go back.

Minister for Legislative Affairs.

శ్రీ డి.శ్రీధర్‌బాబుః అధ్యక్షా, వారు ఎందుకు తొందరపడుతున్నారో తెలియడంలేదు. రెవిన్యూ మంత్రి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు తెలియజేస్తున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సబబేనా? చాలా ముఖ్యమైన డిబేటును cutting across party lines రైతుల విషయంలో మనమందరం కూడా సమగ్రంగా చర్చించుకోవాలన్న ఉద్దేశం తో రెవిన్యూ మంత్రిగారు స్పష్టంగా రైతుల విషయంలో చేపట్టిన చర్యల గురించి ఒకటి తరవాత ఒకటి మేం చేసిన కార్యక్రమాల గురించి

చెబుతున్న తరుణంలో గౌరవ ప్రతిపక్షనాయకులు గ్రామాలలోకి వెళ్లి 2004కు ముందు రైతుల పరిస్థితి ఎలా ఉంది, 2009 సంవత్సరం వచ్చే సమయానికి ఏ విధంగా ఉన్నదీ చెప్పడానికి మేం రెడీగా ఉన్నామని చెపితే దానిని స్వీకరించడానికి వారికున్న అభ్యంతరం ఏమిటి?

MR.DEPUTY SPEAKER: You don't do that. Please go back.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ఏ గ్రామానికి సంబంధించిన రైతు విషయమైనా సరే నేను వారిని కోరుతున్నాను. రెవిన్యూ మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. వారు అడిగిన అనేక విషయాలపై స్పందిస్తూ సమాధానం చెబుతున్న సమయంలో ఈ విధంగా చేయడం మంచిది కాదు.

(అంతరాయం)

రైతులపై ఎవరికి ఎంత చిత్తశుద్ధి ఉందో అందరికీ తెలుసు. దయచేసి వారిని వారి సీట్లకు వెళ్లి కూర్చోమనండి. రెవిన్యూ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు సమాధానం తర్వాత క్లారిఫికేషన్స్ విషయంలో మీకున్న ఇబ్బంది చెప్పండి.

MR.DEPUTY SPEAKER: You don't do that. Please go back. ప్రభుత్వం ఏ విషయమైనా వినడానికి సిద్ధంగా ఉంది. I am again appealing through you, let the opposition members get back to their seats.

(అంతరాయం)

రెవిన్యూ మంత్రి గారు సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

MR.DEPUTY SPEAKER: You want to reiterate that I told you that I will give it to your leader. He is the one who passed remarks.

(అంతరాయం)

శ్రీ పయ్యావుల కేశవ్ః (పోడియం వద్ద నిలబడి) ఈ ప్రభుత్వానికి దమ్ముంటే...........

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You don't do that. Please go back.

(అంతరాయం)

Please go back. I am pleading all the Members సభాసమయాన్ని ప్రత్యేకంగా ఈ అంశంపైన చర్చించుకోవలసిన అవసరం అందరికీ ఉంది. ప్రతి శాసనసభ్యుడికి అవకాశముంది. Please go back.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తిరిగి తమ తమ సీట్లకు వెళ్లారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః (మైక్ లేకుండా) అధ్యక్షా, మీమీద గౌరవంతో అందరినీ వెనక్కి పంపించాం. మైక్ ఇవ్వండి.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో ఇంత పెద్దఎత్తున 2004 తర్వాత కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టే, రైతు సంక్షేమం గురించి చర్యలు చేపడుతున్నాం కాబట్టే, ప్రధానమంత్రిగారు రాష్ట్రానికి వచ్చినపుడు జూబ్లీ హాలులో దాదాపు నాలుగైదు గంటల సేపు సమావేశమై రైతులగురించి ఏమి చేస్తున్నారని అడిగి తెలుసుకొనే ప్రయత్నం చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్ గారు అభినందించారు.

(అధికారపక్షం నుంచి చప్పట్లు)

ఈ మధ్యనే రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్‌గారు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖమంత్రిగా నన్ను వ్యవసాయం గురించి, మెట్ట సేద్యం గురించి, రైతులకున్న ఇబ్బందుల గురించి, రాష్ట్రంలో మనం తీసుకున్న ఇనీషియేటివ్స్ గురించి తెలుసుకొని, వాటిని భారతదేశ వ్యాప్తంగా ఏ విధంగా చేయగలుగుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రిగా ఉన్న నన్ను రాష్ట్రపతి భవన్‌కు పిలిపించి నాలుగు గంటలసేపు చర్చించడమే కాక మనం చెప్పిన అనేక అంశాలను భారత ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ గారు భారతదేశ సందర్శనకు వచ్చినపుడు మన రాష్ట్రానికి వచ్చి వ్యవసాయ క్షేత్రాలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి వెళ్లారనే విషయాన్ని కూడా గమనించాలని కోరుతున్నాను. జయతీఘోష్ కమీషన్, స్వామినాథన్ కమీషన్‌లను ఏర్పాటుచేసినది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే. మీరు వేసినవి కావు. స్వామినాథన్ కమిషన్ నివేదికలో చేసిన సిఫార్సులను అమలుపరచడంలో ముందున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అనే విషయం కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

మిగిలినవి కూడా తప్పకుండా అమలుచేస్తాం. ఇవన్నీ చేశామని సర్టిఫై చేసుకోవడం కాదు. మేం చేసినవాటిని గురించి మీరు పదే పదే అడిగారు కాబట్టి చెప్పవలసివస్తుంది. Best agriculture Leadership Award was awarded to Andhra Pradesh during 2008 by Government of India. అదే విధంగా 2009-10లో కూడా ఉద్యానవన రంగంలో కూడా లీడర్‌షిప్ అవార్డు మన రాష్ట్రానికి వచ్చిందనే విషయం కూడా మీకు గుర్తు చేస్తున్నాను. ఇంకా రెండు మూడు పాయింట్లు చెబుతాను. రుణాల విషయానికొస్తే, 2003-04 లో రైతులకు కేవలం 7900 కోట్ల రూపాయలు మాత్రమే రుణం ఇస్తే, దానిని మేం ప్రస్తుతం 24,845 కోట్ల రూపాయలకు పెంచాం. వారు అధికారంలో ఉన్న కాలంలో రైతుల రుణాలపై వడ్డీ 14 నుంచి 15 శాతం ఉంటే, భారత ప్రభుత్వం దానిని 7 శాతానికి తగ్గిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 3 శాతం వడ్డీకే అనగా పావలా వడ్డీకే రుణాలు ఇచ్చిందని చెబుతున్నాను.

(అంతరాయం)

మ.2.00

విత్తనాలకు సంబంధించి వాళ్ల పది సంవత్సరాల పాలనలో ఎన్‌టి రామారావు గారితో కలిపి మొత్తం వాళ్ల హయాంలో విత్తన సబ్సిడీ ఇచ్చింది కేవలం రూ.245 కోట్లు అయితే మేము ఈ ఆరున్నర సంవత్సరాల్లో రూ.1725 కోట్ల విత్తన సబ్సిడీ ఇచ్చాము. ఫెర్టిలైజర్స్ కి సంబంధించి 2003-04 లో కేవలం 39 లక్షల మెట్రిక్

టన్నుల ఎరువులను మాత్రమే ఇస్తే ఆ రోజు ఇచ్చిన సబ్సిడీ రూ.1955 కోట్లు. ఈ సంవత్సరం 72 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను మేము సప్లై చేస్తే, దాని కొరకు ఇచ్చిన సబ్సిడీ రూ.11500 కోట్లు . పంటల భీమా విషయంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకు వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అంతే కాదు, 9 సంవత్సరాల పాలనలో 7 సంవత్సరాలు కరవు వచ్చి కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా కూడా ఎండిపోతే ఆ రోజు పంటల బీమా 10 సంవత్సరాల్లో కేవలం రూ.916 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ ఖరీఫ్‌ది కాకుండా, రబీ కాకుండా కేవలం 2009 ఖరీఫ్ వరకు మాత్రమే ఈ రాష్ట్రంలో బాగా కరవు వచ్చింది. ఇప్పుడు కొన్ని జిల్లాల్లో ఇబ్బందులు వచ్చినవి మినహాయిస్తే బాగా పంటలు పండాయి. అయినా పంటల బీమా ద్వారా వచ్చింది కేవలం రూ.2700 కోట్లు కేవలం 2009 ఖరీఫ్ వరకు మాత్రమే ఈ రైతాంగం ఇచ్చామని చెబుతున్నాను.

అనంతపూర్‌కి ఎక్కువ వచ్చింది, వస్తుంది, రావాలి. దాంట్లో రాజీ ఏమీ లేదు (తెలుగు దేశం పార్టీ సభ్యులనుద్దేశించి) మీ లీడర్ అనంతపూర్‌కి వచ్చి ఏమి మాట్లాడారో కనుక్కోండి. చెప్పమని చెప్పండి. ఇక్కడొక మాట, అక్కడొక మాట కాదు. అధ్యక్షా, మేము చెప్పిందే చేస్తాం, చేసిందే చెప్తాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రొమ్ము వడ్డి ఎదుర్కొనే శక్తి మాకుంది. వీళ్ల మాదిరిగా పూట కొక మాట మాట్లాడం మేము. రబీ విషయంలో గ్రామం యూనిట్‌గా ప్రతి జిల్లాలో ప్రధానమైన పంటను కొనసాగిస్తున్నాం. ముఖ్యమంత్రి గారు పంటల భూమి రైతులకు అనుకూలంగా ఉండాలని ఇప్పటి నుంచే రెండు, మూడు మీటింగులు పెట్టారు. దీనితో పాటు మొన్ననే కేంద్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని సవరించింది. రాజశేఖర్ రెడ్డి గారు, రోశయ్య గారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి వత్తిడి తీసుకుని వచ్చారు. నేను ఆ వివరాల్లోకి పోను. సవరించిన పంటలను ప్రకాశం, నెల్లూరు, వరంగల్ జిల్లాల్లో ఈ రబీ నుంచి అమలు పరుస్తున్నామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. వాతావరణ బీమా తీసుకు వచ్చాం. అందులో మిర్చి, కాటన్, ఆయిల్ పామ్, కొరియాండర్, మ్యాంగో, స్వీట్ లైమ్, ఇవన్నీ తీసుకు రావడం జరిగింది. I totally agree కేవలం గ్రామానికే కాదు, అవసరమైతే సర్వే నెంబరు కైనా రావాలి. అవసరమైతే ప్రతి పంటకూ రావాలని నేను కూడా గట్టిగా భావిస్తున్నాను. మనమందరం కూడా ప్రభుత్వం ద్వారా ప్రయత్నం చేద్దాం, ప్రతిపక్షాలు కూడా ఉన్నాయి. తప్పకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేయాలి.

ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో 2003 లో కేవలం హెక్టార్‌కు రూ.1500/-లు మాత్రమే ఇచ్చారు. దాన్ని పెద్దలు రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు 300 రెట్లు పెంచి హెక్టార్‌కు రూ. 4500/-లు ఇస్తున్నామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. భారత ప్రభుత్వం హెక్టార్‌కి కేవలం రూ.4000/- మాత్రమే ఇస్తున్నది. అయినా మేము రూ.4500/- మాత్రమే ఇస్తున్నాం. దీన్ని బాగా పెంచాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భారత ప్రభుత్వానికి కూడా రాశారు. బహుశా వచ్చే సీజన్ నుంచి అయినా దాన్ని పెంచే ప్రయత్నం చేస్తామనే విషయం చెబుతున్నాను. వాళ్లు పరిపాలించిన 9 సంవత్సరాల్లో 7 సంవత్సరాలు కరవు వచ్చినా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది కేవలం రూ.445 కోట్లు. ఇప్పుడు ఈ డిసెంబరు కాకుండా ఈ ఆరున్నర సంవత్సరాల్లో రూ.1790 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మేము ఇవ్వడం జరిగింది. మద్దతు ధర గురించి చాలా మాట్లాడారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర కేవలం రూ.580/- ఉండేది. దాన్ని రూ.1030/- కి పెంచాం. దీన్ని ఇంకా పెంచాలని ఇప్పటికే సివిల్ సప్లైస్, అగ్రికల్చర్ డిపార్టుమెంటు రెండూ కలిపి భారత ప్రభుత్వానికి పంపడం జరిగింది. దాన్ని ఇంకా పెంచడానికి మా వంతు కృషి చేస్తామని విషయం చెబుతున్నాను.

పత్తి విషయంలో వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర రూ.1900/- ఉంటే ఈ రోజు రూ.3000/- కనీస మద్దతు ధర చేయడం జరిగింది. వరి, పత్తి మాత్రమే కాదు మిగతా వాటిల్లో కూడా కనీస మద్దతు ధర పెంచాలని మేము కూడా భావిస్తున్నాం, ఆ ప్రయత్నం చేస్తున్నాం. ప్రధానంగా మాట్లాడుకోవలసింది 20 లక్షల మందా, 30 లక్షల మందా, చంద్రశేఖర్ రెడ్డి గారు చెప్పినట్లు 50 లక్షల మందా ఎందరున్నారు అని. కౌలు రైతులది ప్రధానమైన సమస్య. వాళ్లు నష్టపోతున్నారు. బ్యాంకుల నుంచి అప్పులు దొరకవు. నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ రాదు, ఇన్సూరెన్సు రాదు, విత్తనాలు రావు, ఇన్‌పుట్ సబ్సిడీ దొరకడం కష్టం. ఈ ఇబ్బందుల్లో ఈ రోజున్నారు. అధ్యక్షా, మారుతున్న ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా కౌలు రైతుల సంఖ్య నానాటికి పెరిగిపోతున్నది. దీనికి సంబంధించి మొదటిసారి భారత దేశంలోనే కౌలు రైతుకు కూడా అప్పు ఇప్పించడం ప్రారంభం చేసిన ప్రభుత్వం మాది అని with all humiliation నేను చెబుతున్నాను. అందరికీ ఇప్పించామా, లేదు. ఈ ఖరీఫ్‌లో 75 వేల మందికి మాత్రమే ఇప్పించాం. అది కూడా కేవలం రూ.139 కోట్లు మాత్రమే ఇప్పించ గలిగాం. దీన్ని ఇంకా ఎక్కువగా ఇప్పించాలి, ఇప్పించే ప్రయత్నం చేయాలి. ఈరోజు నష్టం జరిగింది. నష్టపోయినప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడైనా కౌలు రైతులకు వచ్చిందా? ఎప్పుడైనా చూశారా? Never, we started 3 years back.

(టిడిపి సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్‌చే అంతరాయం)

కూర్చోండి. అధ్యక్షా, గతంలో కౌలు రైతుకు అప్పు ఇచ్చిన సందర్భాలు లేవు. గత మూడు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నాం, ఈ సంవత్సరం ఒక ప్రొఫార్మా ఇచ్చి ఏ సర్వే నెంబరులో ఏ పంట పెట్టారు, ఆ రైతు ఎవరు, ఏ పంట ఎంత నష్టం జరిగిందనే వివరంతోబాటు ఆ సాగు చేసిన వారెవరు ఆ భూమికి సంబంధించిన వాడా, ఆ కౌలు రైతు వివరాలు కూడా అధికారికంగా రికార్డు చేస్తున్నాం.

(శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం)

మిడిమిడి జ్ఞానంతో మాట్లాడితే నేను చెయ్య గలిగింది ఏమీ లేదు (టిడిపి సభ్యులనుద్దేశించి). ఈ ఖరీఫ్ నుంచి దీన్ని ప్రారంభం చేశాం. నేను మీకందరికీ మనవి చేసేది ఏదైతే రికార్డు చేస్తున్నామో.......

MR.DEPUTY SPEAKER: Let us not indulge in cross conversation. Please sit down.

(శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, వాళ్లు అరవడానికి వచ్చారు. మేము ప్రజలకు సమాధానం ఇవ్వడానికి వచ్చాం. కౌలు రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పించడమే కాదు, బాధ్యతరహితంగా ప్రధాన ప్రతిపక్షం అదే పనిగా పొలిటికల్ మైలేజ్ కోసం సస్పెండ్ చేయించుకొని బయటకు వెళ్లినా మేము బాధ్యత కలిగిన వాళ్లుగా ఉన్నాము.

మ.2.10

అధ్యక్షా, స్వయం సహాయక సంఘాలకు సంబంధించి, అలాగే చాలా మంది కౌలు రైతులున్నారు. వాళ్లకు ఒక చట్టభద్రత కల్పించి అటు రైతుకు ఇబ్బంది లేకుండా, లేక ఇక్కడ కౌలు రైతులకు ఇబ్బంది లేకుండా ఒక చట్టాన్ని మేము తీసుకుని రావడం జరిగింది. తద్వారా రాబోయే రోజుల్లో దీనికి ఒక శాశ్వతమైన పరిష్కారం లభిస్తుందనేటువంటిది మాకున్నటువంటి విశ్వాసం. దానితోబాటు పెద్దలు డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ ధర్మాన ప్రసాదరావు గారు ఆ రోజున రెవిన్యూ మినిస్టర్‌గా వున్నారు, నేను వ్యవసాయ శాఖామంత్రిగా వున్నాను, మా సబితమ్మ హోం మినిస్టర్‌గా వున్నారు. మా ముగ్గురితో కలిపి ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ వేస్తే, ఈ కౌలు రైతులకు ఒక శాశ్వతమైన పరిష్కారం దొరకాలనేటటువంటి ఆలోచనతో, జయప్రకాశ్ నారాయణ్ గారు కూడా చాలా ఇన్‌పుట్స్ ఇవ్వడం జరిగింది. మేము అన్ని రాజకీయపార్టీలతో, అన్ని రైతు సంఘాలతో మాట్లాడి ఈ రోజు కౌలు రైతులకు కార్డులిచ్చే ప్రయత్నంలో భాగంగా వచ్చే మార్చి, ఏప్రిల్ నుంచి ఇచ్చే కార్డులిచ్చే ప్రయత్నం చేస్తున్నాము. నేను మిమ్మల్ని అందర్నీ కోరేది ఒక్కటే అధ్యక్షా. ఈ కౌలురైతులకు మనం కార్డులు ఇప్పించగలిగితే వారికి ఒక శాశ్వతమైన పరిష్కారం దొరుకుతుంది. వాళ్ల సమస్యలు పరిష్కారమౌతాయి. తద్వారా బ్యాంకుల్లో లోన్లు దొరుకుతాయి, తద్వారా విత్తనాలు దొరుకుతాయి, ఆల్ ఇన్‌పుట్స్ దొరుకుతాయి. అదేవిధంగా ఇన్‌పుట్ సబ్సిడీ దొరుకుతుంది, ఇన్సూరెన్స్ దొరుకుతుంది. మిమ్మల్ని అందర్నీ రెండు చేతులు జోడించి అడుగుతున్నాను. మన, మన నియోజకవర్గాల్లో వున్నటువంటి ప్రతి కౌలు రైతుకు కూడా కార్డులిప్పించడానికి మీరందరూ సహకరించండి, మా ప్రభుత్వ యంత్రాగం మొత్తం కూడా అంటే రెవిన్యూ అండ్ అగ్రికల్చర్ డిపార్టుమెంట్, entire District Administration will be on that job. వచ్చే ఫిబ్రవరి, మార్చిలో వాళ్లందరికీ కార్డులు ఇప్పించగలిగితే అదే మనం వాళ్లకు చేసినటువంటి మేలనేటువంటిది చెబుతూ, అందుకు మిమ్మల్ని అందర్నీ సహకరించమని కోరుతున్నాను. అధ్యక్షా, ఇవన్నీ కూడా ఇంతవరకు మేము చేసింది, చేస్తోంది చెప్పాము.

గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న వచ్చిన భారీ వర్షాలకు మూడు జిల్లాలకు వెళ్లివచ్చారు. అంతకుముందు వచ్చిన వర్షాలకు నేను ఆల్‌మోస్ట్ ఆల్ డిస్ట్రిక్ట్స్ నేను వ్యవసాయ శాఖామంత్రిగానో, లేక మరో రకంగానో ఆ జిల్లాల్లో తిరిగాను. అదేవిధంగా అందరు మంత్రులు, అందరు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆఫీసర్లు ఇబ్బంది వస్తూనే అక్కడికి వెళ్లడం జరిగింది. కొంతమంది నిజంగానే, నిజాయితీగానే రైతులకు ఇబ్బంది జరిగింది, వాళ్లను అధికారంలో వున్న వాళ్లు ఆదుకోవాలి, లేక ప్రతిపక్షంలో వున్నవాళ్లు సమస్యలను ప్రభుత్వ యంత్రాగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే ప్రయత్నం చేయాలనేటటువంటి ఆలోచన చేస్తున్నారు. మరికొంతమంది మాత్రం దీన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు అధ్యక్షా. ఎంత నీచమంటే.. రైతులే దొరికినారా మీకు? ఎందుకు వాళ్ల మీద మీకు అంత కక్ష అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

అధ్యక్షా.. చూడండి. అప్పుడే భుజాలు తడుముకుంటున్నారు. ఎవరనేది అప్పుడే భుజాలు తడుముకుంటున్నారు. కాదు అధ్యక్షా. చంద్రశేఖర్ రెడ్డి గారు ఒక డిమాండ్స్ పట్టిక చెబుతూ ఇది చాలా న్యాయసమ్మతమైంది అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు కూడా చాలా ఎంఫసైజ్ చేసి మాట్లాడుతూ నన్ను వడ్డీ మాఫీ చెయ్యమని అడిగినారు, రుణాలు మాఫీ చెయ్యమని అడిగినారు, కానీ నేను మీకు ఆ డిమాండ్ చేయడం లేదు. కానీ ప్రాక్టికల్‌గా అవకాశమున్నటువంటి డిమాండ్లు మాత్రమే మీ ముందు పెడుతున్నాను, వీటిని మీరు

చెయ్యాలని వారు సెలవిస్తే, చంద్రశేఖర్ రెడ్డి గారు దానికి జస్టిఫికేషన్ చేసే ప్రయత్నం కూడా చేస్తున్నారు. థాంక్యూ వెరీమచ్.. థాంక్యూ వెరీమచ్..

(ఈ సందర్భంలో తె.దే.పా. సభ్యులు శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

థాంక్యూ వెరీమచ్ మైడియర్ రేవంత్. నేనొక్కటే అడుగుతున్నాను. మంత్రిగా పక్కన పెట్టండి. ఒక రైతుగా నేను అడుగుతున్నాను. ఇవన్నీ సాధ్యమైనప్పుడు... 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు అధికారంలో వున్నారు కదా, వరదలు వచ్చాయి కదా, మరి ఎందుకు ఇవి చేయలేకుండా పోయినారు? నేనొక రైతుని అధ్యక్షా. వాళ్లంత తెలివిమంతుడిని కాను, వాళ్లంత తెలిసిన వాడిని కూడా కాదు. అధ్యక్షా, ఈ రోజు ఖమ్మం జిల్లాకు ఒక ప్రతిపక్ష నాయకుడిగా పోతే, రేపు అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి, ప్రభుత్వం ద్వారా మీకు న్యాయం చేస్తానని చెప్పడంలో అభ్యంతరం లేదు. మమ్మల్ని నిలదీస్తామని చెప్పడంలో కూడా అభ్యంతరం లేదు. కానీ అక్కడికి పోయింది ఎందుకు? నేను ముఖ్యమంత్రిని అవుతాను. ఏం నువ్వు ముఖ్యమంత్రివైతే వాళ్లకు కడుపు నిండుతుందా అయ్యా!

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

60 సంవత్సరాల తరువాత, 1978 నుండి రాజకీయాల్లో వుండి ప్రజాస్వామ్యంలో నిరాహారదీక్ష అనేది ఒక భాగమనేటువంటి విషయం ఈ రోజుకు మీకు కనువిప్పు కలిగిందా? ఇది రైతుల కోసమా, లేకపోతే మీ రాజకీయమైన ఎగ్జిస్టెన్స్ కోసం చేసే ప్రయత్నమా? మేము కరెంటు చార్జీలు తగ్గించమని 90 మంది నిరాహారదీక్ష చేస్తే, ఎంత కర్కశంగా మీరు ప్రవర్తించారండీ! నలుగురు రైతులు ప్రాణాలు తీసుకున్నారు. చివరికి మీ వాళ్లు వచ్చి 'వద్దు.. మీరు దీక్షలకు కూర్చోవాల్సిన అవసరం లేదు' అని చెప్పి, కనీసం మీ అధికారులను పంపి – 'దీక్షలు వద్దు, మేమేదో ఒకటి చేస్తాం' అని కనీసం చెప్పిన సందర్భం ఏదన్నా మీకు గుర్తుందా? ఈ రోజు అబ్బో ఎన్ని మాట్లాడుతున్నారు సార్ వీళ్లు. మేము వీటన్నింటికీ సమాధానం ఇవ్వవలసి కాదు. మాది బాధ్యత కలిగిన ప్రభుత్వం. We are directly answerable to the people. వాళ్లమాదిరి పథకాలు పార్టీలకు పెట్టలేదు. వాళ్ల పథకాలన్నీ వాళ్ల పార్టీ జేబులు నింపే ప్రయత్నం చేస్తే, మా పథకం ప్రతి ఒక్కటీ కూడా పార్టీలకు అతీతంగా ఇచ్చిన ప్రభుత్వం. గతంలో వరదలు వస్తే, కరువులు వస్తే వాళ్లు చెప్పిందేమిటి అధ్యక్షా? కరువు పెన్షన్లు ఇస్తాము, యాభై రూపాయల పెన్షన్లు ఇస్తామని చెప్పారు. దానికి శాశ్వత పరిష్కారం మేము చూపించామండీ. మీరు 19 లక్షలు మాత్రమే పెన్షన్లు క్రింద ఇస్తే, ఈ రోజు 72 లక్షల మందికి రూ.200, 500 చొప్పున పెన్షన్లు ఇస్తున్నటువంటి ప్రభుత్వం మాది. మీరు కరువు కూపన్లు ఇస్తామన్నారు. మీరు ప్రజలను అప్పుడు ఎట్లా చూశారు! గంజికేంద్రాలు పెడతామన్నారు. ప్రజలను ఎట్లా చూశారు మీరు. మీరు కేవలం ఒక కోటీ ముప్పై లక్షల మందికి కార్డులిస్తే, రెండు కోట్ల మందికి తెల్లకార్డులిచ్చిన ప్రభుత్వం మాది. శాశ్వత పరిష్కారం, శాశ్వత ఉపశమనం చేస్తున్నటువంటి ప్రభుత్వం మాది. ఇప్పుడు చేసినటువంటివి, జరుగుతున్నటువంటివి నేను చెప్పాను. మళ్లీ చేయవలసినటువంటి అవసరాల గురించి కూడా మా నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు, వారు చెబుతారు. దయచేసి, నేను మాట్లాడేటప్పుడు గనుక అల్లరి చేస్తే, నాకు గొంతు ఎక్కువగా వుంది కాబట్టి, మీలాంటి వాళ్లు ఎందరొచ్చినా వారికి సమాధానం చెప్పగలుగుతాను గాని, ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు అక్కడ ప్రజలు చూస్తుంటారు. నాకు తెలిసి అధ్యక్షా.. నేను ఈ సభలోకి వచ్చినప్పటి నుండి 1989 నుండి, ప్రత్యేకంగా 1999 నుండి చూస్తున్నాను. నేను అక్కడ (ప్రతిపక్ష స్థానంలో) నిల్చుని మాట్లాడితే

ఇట్లానే కెవ్వున లేస్తారు. ఇక్కడ (అధికార పక్ష స్థానంలో) నిల్చుని మాట్లాడుతున్నా కెవ్వున లేస్తున్నారు. ఆ కాంటాక్ట్, రిలేషన్‌షిప్ ఏమిటనేది నాకు అర్థం కాలేదు. ఏదేమైనా, ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి వుందనే విషయాన్ని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉపసభాపతిని కోరసాగారు)

MR. DEPUTY SPEAKER: See, when the Leader of the House is speaking, you should show some respect. ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః నేను మాట్లాడటమయ్యాక, you can take it up. Please take your seats.

MR. DEPUTY SPEAKER: Please sit down. Please take your seats. ఇది పూర్తయిన తరువాత, you can take it up. Please resume your seats.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః 15 మాసాల నుంచి 5 సార్లు మనం...

శ్రీ పి. కేశవ్ః ముఖ్యమంత్రి గారు 'అధ్యక్షా' అనలేదు సార్.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః స్పీకర్ సార్ అన్నాను. స్పీకర్ సార్, అధ్యక్షా.. 15 మాసాల్లో 5 సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంభవించిన వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, తుఫాన్లు వీటివల్ల రైతులు చాలా ఇబ్బందులపాలు కావడం శోచనీయం. ఈ విషయమై ప్రధానమంత్రి గారికి కూడా ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఇది నేషనల్ కెలామిటీగా ట్రీట్ చేయాలని ప్రధానమంత్రి గారికి కూడా ఉత్తరం వ్రాయడం జరిగింది. నేను రాబోయే రెండు, మూడు రోజుల్లో ఢిల్లీలో వుంటున్నాను కాబట్టి మరోమారు కలవడం కూడా జరుగుతుంది. ఇంతకుముందు కలిసినప్పుడు కూడా అప్పటికి ఈ 5 వ సారి వచ్చిన వర్షాలు రాకముందు నేను ప్రధానమంత్రి గారిని నేరుగా కలిసినప్పుడు కూడా దీని విషయం ప్రస్తావన చేయడం జరిగింది. మనమందరం ఈ రోజు ఈ హౌస్ నుంచి రైతులందరికి కలిసికట్టుగా ఒక అప్పీల్ చేయాల్సిన అవసరముంది. 'ధైర్యంగా వుండండి. ఈ ప్రభుత్వం మీకోసమే వుంది. మేమంతా కూడా ప్రజాప్రతినిధులు మిమ్మల్ని రక్షించేదానికి మేమున్నాము' అనే ఒక మెసేజ్ కూడా ఖచ్చితంగా ఇవ్వాల్సి వుంది.

మ.2.20

మనకు 6వ తేదీన వానలు మొదలయ్యాయి, 7వ తేదీన మరోమారు ఢిల్లీకి వెళ్లినప్పుడు నేను శరద్‌పవార్ గారిని కలిశాను. అప్పటికే మన రాష్ట్రంలో నాలుగు విడతలుగా సంభవించిన వర్షాలకు వరి ధాన్యం బాగా దెబ్బ తిన్నది. నష్టపరిహారం అంచనా వేయడానికి తుపానులు, వరదలు, అధిక వర్షాలు వచ్చిన ప్రాంతాలలో నాలుగు బృందాలు పర్యటించాయి. ఆ బృందాలు మిగిలిన అన్ని ప్రాంతాలకు కూడా సందర్శించి

నష్టాన్ని అంచనా వేయాలని మన రాష్ట్ర ఎంపీలతో కలిసి వెళ్లి FCI ఛైర్మన్‌ను, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్‌ను కోరాను. FCI ఛైర్మన్ రేపు హైదరాబాదుకు రాబోతున్నారు. మనం కోరినవన్నీ ఆయన అంగీకరిస్తారని భావిస్తున్నాను. I hope most of them he will agree and I think he will agree. దీనికి సంబంధించిన మీటింగ్ కూడా నిన్న పూర్తయిందని చెప్పారు. ముఖ్యంగా, ప్రధానమంత్రి గారిని, శరద్ పవార్‌గారిని కోరిందేమిటంటే వరి ధాన్యం దెబ్బతిన్నా, లేదంటే రంగు మారినా, మొలకలెత్తినా వాటిని 4% నుంచి 8% వరకు, రంగు మారిన బియ్యానికి 3% నుంచి 7% వరకు, దెబ్బ తిన్న బియ్యానికి 3% నుంచి 4.75% వరకు, నూకలకు 25% నుంచి 30% వరకు ఇచ్చేందుకు FCI వ్యాల్యూ కట్టేదానికన్నా ఏదైతే మినిమం సపోర్ట్ ప్రైస్ ఉందో వాటితోనే ఈ కన్‌సెషన్స్ ఇస్తూ ,మద్దతు దరకే కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. రేపు ఉదయం FCI ఛైర్మన్ కూడా హైదరాబాదుకు వస్తున్నారు. మినిమం సపోర్ట్ ప్రైస్‌కే వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామనే నమ్మకం నాకున్నది.

ఇవి కాక ఇంకా చాలా విషయాల గురించి మంత్రివర్యులు చెప్పడం జరిగింది. ప్రభుత్వం నుంచి సమాధానం అడిగినప్పుడు సబ్జెక్ట్ లేకున్నా కూడా ప్రభుత్వం నుంచి సమాధానం చెప్పాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంటుంది. అందుకనే, నేను మంత్రివర్యులు చెప్పిన అంశాల గురించి మళ్లీ చర్చించడం లేదు.

ఎవరైతే తుపానులు, వరదలవల్ల నష్టపోయారో వారికి ఇన్సూరెన్స్ ఇచ్చే విషయం కూడా వారితో మాట్లాడటం జరిగింది. వీలైనంత వరకు వారికి సహాయం చేయాలని కోరడం జరిగింది. ఇది కాకుండా రైతులకిచ్చే లోన్స్ విషయంలో వరదల వల్ల తుఫానులు, వరదల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికే 483 మండలాలలో re-schedulement of loans గురించి చెప్పాం. ఇప్పుడు కురిసిన వర్షాలకు ఇంకా ఖమ్మం, నల్గొండ జిల్లాలలోని కొన్ని మండలాలు కూడా వీటికి యాడ్ అయ్యే పరిస్థితి ఉన్నది. రీ షెడ్యూల్‌మెంట్ ఒక పక్క చేస్తూ ఇంకొక పక్క రబీకి సంబంధించిన ఫ్రెష్ లోన్స్ కూడా వాళ్లకు ఇవ్వాల్సిన అవసరం ఖచ్చితంగా ఉన్నది కనుక వాటిని త్వరగా అమలు చేయాలని కోరడం జరిగింది.

రెండవ అంశమేమిటంటే కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఏం చేసిందో, ఇక్కడి ప్రభుత్వం రైతులకు ఏం చేసింది అన్న దాని గురించి అంత లోతుగా పోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మంత్రిగారు ఇప్పటికే అన్ని విషయాలను కవర్ చేశారు. మన రాష్ట్రంలో పదిహేను మాసాలలో అయిదు సార్లు తుపానులు, వరదలు వచ్చాయి. రాష్ట్రంలో దెబ్బతిన్న రైతులు మళ్లీ మళ్లీ దెబ్బతినే పరిస్థితులు ఏర్పడ్డాయి. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండు, మూడు రోజులలోనే సంబంధిత అధికారులతో రెవ్యూ చేస్తే చాలా వరకు నష్టపోయిన రైతులకు డబ్బు చెల్లించలేదని తెలిసింది. వీటికి సంబంధించిన లిస్టులన్నీ వచ్చాయి గానీ నాలుగవ విడత వరకు డబ్బులు పెండింగులో ఉన్నాయంటే ఈ నాలుగు విడతలకు సంబంధించి 2007-08 సంవత్సరాలకు సంబంధించి కూడా పెండింగులో ఉన్న వాటిని కూడా కలిపి మొత్తం రూ. 685 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం )

ఒక్క నిమిషం, అన్ని విషయాలను చెబుతాను. ఇందులో రైతులకు సంబంధించి రూ.484 కోట్లు, మిగిలినవి రెస్టోరేషన్ వర్క్స్‌కు రూ.250 కోట్లకు సబంధించి పెండింగులో ఉన్నవన్నీ క్లియర్ చేయడం జరిగింది.

ఈ మధ్యనే వచ్చిన తుపానులు, వరదలకు సంబంధించి ఇంకా ఎస్టిమేట్స్ రావలసి ఉన్నది. మొట్టమొదట కలెక్టర్లకు కూడా వీటికి సంబంధించి ఆదేశాలివ్వడం జరిగింది. ప్రతిసారి ఎన్యూమరేషన్‌లో ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. ఎన్యూమరేషన్ ఖచ్చితంగా చేయించాల్సిన అవసరమున్నది. రైతులు, కౌలు రైతులను కూడా కవర్ చేసి దానితోబాటు ఎవరైతే వీవర్స్, ఫిషర్‌మెన్‌లు ఉన్నారో వీళ్లకు సంబంధించి కూడా ఎంత నష్టం జరిగిందనేది కూడా ఎన్యూమరేట్ చేసి పంపించాలని ఆదేశాలివ్వడం జరిగింది. ఇందులో ఎటువంటి పొరపాట్లు జరిగినా ఏ స్థాయిలో పొరపాటు చేసినా వారందరిపైన కఠినమైన యాక్షన్ తీసుకోవాలని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఎవరైతే రైతులు, కౌలు రైతులు ఉన్నారో వారి పేర్లను కరెక్ట్‌గా నమోదు చేసి పంపించాల్సిందిగా ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది. దీని మీద ఇంకొక రెండు మూడు రోజులలో పూర్తి సమాచారం వస్తుంది. గతంలో రెండు సార్లు వచ్చిన తపానులు, వరదలకు కేంద్రం బృందాలు వచ్చి ఇప్పటికే ఇన్‌స్పెక్ట్ చేసి వెళ్లాయి. ఒక దానికి సంబంధించి ఇన్‌స్పెక్ట్ చేసి మనకు రిపోర్ట్ కూడా ఇచ్చారు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు రావలసి ఉన్నది. దాన్ని గురించి ఎదురుచూడకుండా మన రాష్ట్ర బడ్జెట్ నుంచి డబ్బు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. నాల్గవసారి వచ్చిన తుపాను, వరదలకు సంబంధించి కేంద్ర బృందం ఇన్‌స్పెక్ట్ చేయడానికి రేపో, ఎల్లుండో వస్తున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలు, తుపానులు, వరదల గురించి అయితే మనం రిపోర్టు ఇచ్చిన తర్వాత వారం, పది రోజుల తర్వాత సెంట్రల్ టీమ్ వచ్చి ఇన్‌స్పెక్ట్ చేయడం జరుగుతుంది. ఇది ఒక ప్రొసీజర్ ప్రకారం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంతవరకు మనం ఎంత ఎక్కువ డబ్బు తెచ్చుకోగల్గుతామో అంత ప్రయత్నం చేస్తాము. ఎలాగూ, మేమంతా AICC మీటింగ్‌కు ఢిల్లీ వెళుతున్నాం, అక్కడ కేంద్ర మంత్రులను కూడా కలిసి ఒత్తిడి తెచ్చి, ఎంపీలను కూడా ఉపయోగించుకుని ప్రయత్నం చేయడం జరుగుతుందని మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు హామీ ఇవ్వడం జరుగుతుంది.

కేంద్రం నుంచి వచ్చే నిధులు ప్రొసీజర్స్ వల్ల ఆలస్యమైనా కూడా మేమైతే ఆగడం లేదు. రాష్ట్ర బడ్జెట్ నుంచి మనం ఏం చేయగల్గుతామనేది స్పష్టంగా చూసి వీలైనంతవరకు రైతులకు సహాయం చేయాలి, ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకునే ప్రభుత్వమిది. రైతుల కోసమే ఈ ప్రభుత్వమున్నదని స్పష్టంగా మేం చెప్పదల్చుకున్నాము. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు 2004 సంవత్సరంలో ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పిన విధంగా అదే కొనసాగిస్తాం, ఇంకా మెరుగైన సేవలు రైతులకు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

ఇన్‌పుట్ సబ్సిడీలో 2004 సంవత్సరం వరకు హెక్టారుకు పదిహేను వందల రూపాయలు ఉండేది. దానిని అంచెలంచెలుగా పెంచుకుంటూ పోతే ఇప్పుడు నాలుగు వేల అయిదు వందల రూపాయలుగా ఉన్నది. రాష్ట్రంలో ఇప్పుడు కురిసిన వర్షాలు, వరదల వల్ల పది లక్షల హెక్టార్లకు నష్టం వచ్చిందంటున్నారు కనుక దీనిని హెక్టారుకు ఆరు వేల రూపాయలుగా పెంచడం జరుగుతున్నది. వరి ధాన్యానికి, వేరుసెనగకు, పత్తి, చెరకు, మిరప, ఉల్లి వంటివాటికన్నింటికీ ఆరు వేల రూపాయలు హెక్టారుకు పెంచడం జరిగింది. దీనివల్ల పది లక్షల హెక్టార్లలో పంటలు నష్టపోయిన రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది, వెసులుబాటు కలుగుతుందని పెంచడం జరిగింది. కేంద్రం హెక్టారుకు కేవలం నాలుగు వేల రూపాయలే మనకు ఇస్తున్నందున ఇది చాలా తక్కువ కనుక పెంచాలని కూడా ప్రధానమంత్రిగార్కి ఒక లేఖ రాయడంతోబాటు వారు కలిసినప్పుడు కూడా చెప్పడం జరిగింది.

మ. 2.30

ఇదిగాక కేంద్ర ప్రభుత్వం నాలుగు వేల రూపాయలిస్తున్నప్పటికి కూడా మనం ఆరు వేల రూపాయలిస్తున్నాం. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ఏదైతే గేదెకు గానీ, ఆవుకు గానీ ఇప్పటి వరకు పది వేల రూపాయలిస్తున్నారు, దాన్ని పదిహేను వేల రూపాయలకు పెంచడం జరిగింది. దూడకు ఐదు వేల రూపాయలిస్తున్న దాన్ని పది వేల రూపాయలకు, గొర్రెకు, మేకకు వెయ్యి రూపాయలున్నదాన్ని రెండు వేల రూపాయలకు పెంచడం జరుగుతోంది. పౌల్ట్రికి వున్న ముఫై రూపాయలను నలభై రూపాయలకు పెంచడం జరుగుతోంది. అదే విధంగా చేనేత కార్మికులకు సంబంధించి ఏదైతే వెసులుబాటు వుందో, అంటే మగ్గాలకు సంబంధించి ఉందో, రిప్లేస్‌మెంట్‌కు ఇప్పుడున్న రెండు వేల రూపాయలను ఐదు వేల రూపాయలకు పెంచడం జరుగుతోంది. డ్యామేజ్ నూలుకు, రంగు మారిన నూలుకు సంబందించి ఇప్పటికే వున్న రె ండు వేల రూపాయలను ఐదు వేల రూపాయలకు పెంచడం జరుగుతోంది. ఇదిగాక ఏదైతే మత్స్యకారులున్నారో, వాళ్ల సంక్షేమం కోసం పూర్తిగా డ్యామేజ్ అయిన నాటుపడవలు, వలలకు ఇప్పుడున్న రూ.2,500/-లను రూ.5,000/-లకు పెంచడం జరిగింది. పెద్ద పడవలు, నాటు పడవలుండి, డ్యామేజ్ అయినట్లైతే వాటి కొరకు ఇప్పుడున్న ఆర్థిక సహాయం రూ.7,500/-లను పది వేల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ విధంగా అందరిని కవర్ చేసి, ఈ సబ్సిడీని, మనకు ఇబ్బందికర పరిస్థితులు ఆర్థికంగా వున్నా కూడా, వారికి వచ్చిన నష్టాన్ని పూరించేందుకు ఈ కార్యక్రమాలను ప్రభుత్వం టేకప్ చేయడం జరిగింది.

ఆ రకంగా పెద్దయెత్తున ఒక ప్రక్క వ్యవసాయదారులకు, మరొక ప్రక్క కౌలు రైతులకు కూడా ఉపయోగకరంగా వుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సిడిని పెంచడం జరుగుతోంది. ఇవన్నీ ఒక ఎత్తైతే ఇంకో వైపు పెద్దయెత్తున బ్యాంకుల నుంచి లోన్స్ తీసుకోవడం జరిగింది. రాష్ట్ర మంతా చూస్తే, దాదాపుగా 16,500 కోట్ల రూపాయల మేరకు లోన్స్‌ను బ్యాంకుల నుంచి రైతులు తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో ఏ జిల్లాలైతే దెబ్బతిన్నాయో, ఇప్పటికే కొన్ని జిల్లాల్లోని మండలాలను ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ మధ్యే కురిసిన వర్షాలకు కూడా మరికొన్ని మండలాలు దెబ్బతిన్నాయి. వాటిని కూడా సత్వరమే ప్రభుత్వం గుర్తించడం జరుగుతుంది. వీటన్నింటికి కూడా అంటే వరదలు, భారీ వర్షాలకారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లోని రైతులు ఈ సంవత్సరం బ్యాంకుల నుండి తీసుకున్న పంట ఋణాలపైన వడ్డీ మాఫీ చేయడం జరుగుతోంది. రీషెడ్యూల్ చేసేంతవరకు దీనివల్ల రైతులకు అప్రాక్సిమేట్‌గా రూ.350.00 కోట్ల దాక మనం ప్రభుత్వం నుంచి వెసులుబాటు కల్గించినవాళ్లమౌతాం. నాకు తెలిసినంతవరకు ఈ విధంగా రాష్ట్ర స్థాయిలో జరగడం ఇదే ప్రథమం. ఎప్పుడైనా కూడా, వడ్డీ మాఫి చేయడం ఇదే మొదటిసారి అని సభకు తెలియజేస్తున్నాను.

తదుపరి రోడ్స్‌కు, ఇన్‌ఫ్రస్ట్రక్చర్‌కు సంబంధించి వెయ్యి కోట్ల రూపాయలదాక ఎక్స్‌టర్నల్ ఎయిడ్ క్రింద కేంద్రం నుంచి తీసుకుని వచ్చి రొడ్డు మరియు భవనాల శాఖకు మరియు పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించి ఇప్పటికే ప్లాన్స్‌ను అధికారులు తయారు చేసినారు. త్వరలోనే ప్రభుత్వం ఆ దిశగా కార్యక్రమాలను చేపట్టబోతోంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం సభ్యులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. రూ.810.00 కోట్లకు సంబంధించిన పనులకు త్వరలోనే టెండర్స్‌ను కూడా పిలుస్తున్నారు. అందులో రాష్ట్ర వాటా 25%, మిగిలినది కేంద్ర ప్రభుత్వం నుంచి ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా రైతులకు మనం ఒకప్రక్క వీలైనంత వరకు ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్దయెత్తున వెసులుబాటు కల్పించడం జరుగుతోంది. ఇంకా ఎక్కువగా ఆర్థిక సహాయం రైతులకు ఇవ్వాలనే అభిప్రాయాన్ని సభలో వున్న మిత్రులు ప్రభుత్వానికి

సూచించినప్పటికీ, ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితిని బట్టి ప్రభుత్వం ఇంతదాక చేయగల్గుతోంది. కాబట్టి రాష్ట్ర రైతాంగం అర్థం చేసుకోవాలని నేను సభాముఖంగా స్పష్టంగా కోరుతున్నాను.

ముఖ్యంగా ఆ విషయంలో ఐదారు అంశాలు ఖచ్చితంగా గౌరవ సభ్యులందరికి తెలియాల్సివుంది. మనమంతా రైతుల సమస్యలపై కలిసికట్టుగా నడవాలి. రైతులు సక్రమంగా వుంటేనే, రాష్ట్రంగానీ, దేశంగానీ సుభిక్షంగా ఉంటుందనే విషయాన్ని అందరు ఖచ్చితంగా గమనించాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా ఇందులో మరో రెండు, మూడు అంశాలను ప్రధానంగా మీ దృష్టికి తేవాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. ఏమిటంటే, రాజకీయం తక్కువ చేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎక్కువ మాట్లాడితే బాగుంటుంది. దయచేసి, I appeal to every one...........

(కాంగ్రెస్ పార్టీ సభ్యులకు చెప్పండి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాలు, సభకు అంతరాయం)

అందరికి, I appeal to every one, ఒక్కరికే కాదు, సభలో వున్న అందరికి కూడా, దీంట్లో ఇబ్బందికరమైనదేమిటంటే, మేము ఒకటవ తారీఖున క్యాబినెట్‌ను ఫార్మ్ చేసుకుని రెండవ తేదీన సమావేశాన్ని నిర్వహించుకున్నాం. కేవలం పదిహేను రోజుల్లో రైతుల సంక్షేమానికి రూ.1680.00 కోట్లను రైతులకివ్వాల్సిన పాత బకాయిలు తదితరవాటికి రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పుడు అప్రాక్సిమేట్‌గా మరో 910.00 కోట్ల రూపాయలను ఈ మధ్యే కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం తరఫున ఇవ్వడం జరిగింది. అంటే రూ.1590.00 కోట్లు రైతాంగం సంక్షేమం కొరకు విడుదల చేసేందుకు మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని గురించి ఎందుకు చెబుతున్నానంటే...........

(అంతరాయం)

నేషనల్ కెలామిటి ఫండ్, I think కొంచెం క్లారిటీ మీకు కూడా రావాలి. చాలా మందికి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏ విధంగా పరిస్థితి ఉండిందో కూడా తెలియదు. అందుకని ఒకసారి మీకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది. నేషనల్ కెలామిటి ఫండ్ క్రింద్ర మరియు నేషనల్ కెలామిటి అండ్ కంటిన్‌జెన్స్ ఫండ్ క్రింద, కెలామిటి రిలీఫ్ ఫండ్ క్రింద తెలుగుదేశం తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు కేంద్రం నుంచి రాష్ట్రానికి 1644.00 కోట్ల రూపాయలు నిదులు వచ్చాయి. వారు ఆ తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కేంద్రం ఇచ్చిన నిధులే గాకుండా అదనంగా రాష్ట్ర బడ్జెట్‌తో సహా కలిపి ఖర్చు పెట్టింది రూ.1677.00 కోట్లు. అంటే మనం అంటే మన రాష్ట్ర బడ్జెట్ నుంచి తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎంత కేటాయించారంటే, కేవలం 33.00 కోట్ల రూపాయలు మాత్రమే. ఆ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక అంటే, ఐదున్నర, ఆరు సంవత్సరాల కాలంలో కేంద్రం నుంచి రూ.3,204.00 కోట్లు రాష్ట్రానికి వస్తే, ఇక్కడ ఖర్చు పెడుతున్నది రూ.910.00 కోట్లే గాకుండా, ఇప్పటికే విడుదల చేసిన మొత్తం రూ. 6,579.00 కోట్లు. అంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.3,375.00 కోట్లు రైతాంగం సంక్షేమం కోసం ఖర్చు పెట్టడం జరిగింది.

(సభలో ట్రెజరీ బెంచి వైపు సభ్యులనుంచి చప్పట్లు)

అంటే దీన్ని బట్టి ఎవరు రైతుల సంక్షేమం కొరకు లేకుంటే రాష్ట్రంలో ఎవరు వారి డబ్బును ఖర్చుపెట్టి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల నుంచి కాపాడుతున్నారనే విషయాన్ని ఒకసారి తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని నేను మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. దాని కోసమే నేను మాట్లాడాల్సి వచ్చింది. అంతేగాని, నాకు వేరే ఉద్దేశం ఆ విషయంలో లేదని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మొన్ననే, లీడర్ ఆఫ్ అపొజిషన్ సర్క్యాస్టిక్‌గా ఒక కామెంట్ చేశారు. నేను కొంచెం హార్ష్‌గా ఒక మెంబర్‌ను గురించి మాట్లాడితే, క్యాబినెట్ అంతా ఒకటే, మెంబర్స్ అంతా కలిసి వుండాలి అని ఒక సూచన చేస్తే, నీవు వచ్చి పదిహేను రోజులైంది, నీ గురించి నేను నేర్చుకోవాలా, అని వారు అనడం జరిగింది. మీరు తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్ట్ర రైతాంగానికి కేవలం 33.00 కోట్ల రూపాయలిస్తే, మేము కేవలం పదహేను రోజుల్లోనే దాదాపు రూ.1,500.00 కోట్లను వారి కొరకు ఇవ్వగల్గామంటే, మా చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచన చేసుకోమని నేను సభాముఖంగా వారిని కోరుతున్నాను. నేనే కాదు........

(అంతరాయం)

ఒకటే మనం కోరుకునేదేమిటంటే, రైతులకు చిత్తశుద్ధితో, అభిమానంతో, వారికి మేలు చేయాలనే ప్రయత్నం చేయాలనేదే ప్రధాన విషయమని, కేవలం న్యూస్ వాల్యు కోసం.........

(అంతరాయం)

కేవలం వార్తా పేపర్లోనో, టి.వి.లోనో మనం కనపడాలని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కొట్లాడినట్టు వుండాలని, వారి కోసం మనం పోరాడినట్లుండాలనే ఉద్దేశంతో రోడ్లపైన కూర్చొని పోరాటాలు చేయడమనేది మంచి ఉద్దేశం కాదని నా భావన.

మ.2.40

కేవలం న్యూస్ వ్యాల్యూ కోసం, టీవీల్లోనూ, పేపర్స్‌లోనూ వార్తలు రావాలని, లేక టీవీల్లో కనిపించాలని, రైతుల విషయంలో పోట్లాడినట్లు ఉండాలని, రోడ్డుపైన కూర్చొనీ, లేక వేరే విధంగా చేస్తే, రైతులు హర్షిస్తారా? ఆలోచించాలని కోరుతున్నాను. శాసనసభలో చర్చిద్దాం అంటే, ఇక్కడ చర్చ చేయకుండా రోడ్డుపై కూర్చొన్నారు. 'అరెస్ట్ చేసి, ఆరు గంటల సమయంలో మీరు ఇంటికి వెళ్లండని' అంటే వారు అక్కడే ఉండి రాజకీయం చేయండం సమంజసమా? మంచిదా? అనే విషయమై ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మీరు ఇటువంటి తప్పులు చేయడం మొదటి సారి కాదు. తెలంగాణాలో ఎన్నికలు జరుగుతుంటే, బాబ్లీ సమస్య తీసుకొని మహారాష్ట్రాకి వెళ్లి కొట్లాడి వచ్చారు. ఈ విషయం నేనెందుకు ప్రస్తావించాల్సి వస్తోందంటే, వీరు మహారాష్ట్ర నుండి ఇక్కడకు విమానంలో వచ్చినందుకుగాను ప్రజల సొమ్ము 20 లక్షల రూపాయలు కట్టాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన ఫైల్‌పై నేను మొన్ననే సంతకం చేశాను. అందుకే చెప్పాల్సి వస్తోంది.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. రాజకీయాలను మనం ఎన్నో అంశాల్లో చేసుకోవచ్చు. కానీ, రైతులు ఇంతటి దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటూ, ఇబ్బందుల్లో ఉంటే, మనం రాజకీయాల గురించి ఆలోచన చేయడం దుర్మార్గమని, మంచిది కాదని, తెలియజేస్తున్నాను. వీలుంటే మీరు సలహాలు ఇవ్వండి. సాధ్యమైనంత వరకు మేం పాటిస్తాం. వీలైనంత వరకు వాటిని తీసుకొని ముందుకు పోతామని స్పష్టంగా ప్రతిపక్ష పార్టీలకు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. ఎన్ని ఇబ్బందులున్నా మేము వీలైనంత వరకు చేస్తున్నాం. ఇదేమీ చాలా ఎక్కువ అని నేను చెప్పడం లేదు. వీలైనంత వరకు మేం సహాయం చేయగలిగాం. రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన పరిస్థితులు ఉంటే, రైతుకి, రైతు కూలీలకు ఇంకా సహాయం చేయడానికి మేం ముందుంటామని తెలియజేస్తున్నాను.

ఎమ్.ఎస్.పి.కి సంబంధించి రేపు, ఎల్లుండిలోపు నిర్ణయం వస్తుంది. ఎమ్.ఎస్.పి. కంటే తక్కువకి ఎవరైనా మిల్లర్స్ కొంటుంటే ప్రభుత్వం కఠినమైన చర్యలను తీసుకొంటుంది. ఎఫ్.సి.ఐ. నుండి క్లియరెన్స్ రావాలి. రేపు ఉదయాన ఛైర్మన్ వస్తున్నారు. మనకు అనుకూలంగా వస్తుందని నేను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను. ఈ పరిస్థితుల్లో రైతుకి చేదోడువాదోడుగా ఉండాలే తప్ప, వారిని ఇబ్బంది పెట్టరాదని రైస్ మిల్లర్స్‌ని కోరుతున్నాను. ఎందుకంటే, మన రాష్ట్రంలో ఐ.కె.పి. ఉన్నా కూడా, ప్రొక్యూర్‌మెంట్ ఎక్కువ శాతం రైస్ మిల్లర్స్ ద్వారానే చేస్తాము. మన స్టైల్ ఆ విధంగా ఉంది. పంజాబ్‌లో అయితే, స్టేట్ ప్రొక్యూర్ చేస్తుంది. దానికి, దీనికి కొంత తేడా, ఇబ్బందులు కూడా ఉన్నాయి. 'రైతుల కోసమే ఈ ప్రభుత్వం' ఉందని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. మీ ప్రభుత్వం ఇది. కాటన్ విషయంలో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడుతున్నాం. వారికి మంచి ధర వచ్చేలాగా చేయడం జరుగుతుంది. ఇది రైతు ప్రభుత్వం. మీ ప్రభుత్వం. మీరు ఆత్మ స్థైర్యాన్ని కోల్పోవద్దు. ఈ ప్రభుత్వానికి మీ అండ ఉంది. ఈ శాసనసభ అంతా మీకు అండగా నిలుస్తుంది. దయచేసి మీరు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ఈ కష్టమైన పరిస్థితుల్లో మనమంతా కలసి కట్టుగా ముందుకు తీసుకువెళ్లడానికి మేము ఉన్నామని భరోసా ఇస్తూ, ఈ అవకాశం ఇచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, శెలవు తీసుకొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మేం కౌన్సిల్‌లో కూడా సమాధానం చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మంత్రి గారు కోరిందేమంటే, కౌన్సిల్లో మంత్రులు సమాధానం ఇవ్వాలి. దయచేసి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను. చంద్రబాబనాయుడు గారు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయాలు ఏ మాత్రం రైతులకు ఉపయెగపడే విధంగా లేదు. అది చాలదు. ఎందుకంటే, చరిత్రలో ఎప్పుడూ లేనటువంటి విపత్తు వచ్చింది. ఈ ఖరీఫ్‌లో 'జల్ తుఫాను', ఇటీవల వచ్చిన వాయుగుండం, అదీ కాక ఆ ముందు వచ్చిన వర్షాలు రైతులను అతలాకుతలం చేశాయి. మీరిచ్చిన లెక్కల ప్రకారం 25 లక్షల హెక్టార్స్ అంటే సుమారు 62 లక్షల ఎకరాల్లో పంట మునిగిపోయిందనే విషయం తెలుస్తోంది. నేచురల్ కెలామెటీస్ కోసం ముఖ్యమంత్రి గారు ఒక ఉత్తరం ప్రధాన

మంత్రి గార్కి వ్రాశారని చెప్పడం జరిగింది. నేచురల్ కెలామెటీస్ ఛైర్మన్ రేపు వస్తారని చెప్పారు. వారు కొనేది నాలుగు నుండి ఎనిమిది శాతం ఉంటే, మనకు వచ్చిన ధాన్యం కానీ, రంగుమారిన ధాన్యాన్ని కానీ కొనే పరిస్థితి వస్తుందా? అని అడుగుతున్నాను. దీని వల్ల ఏ మాత్రం లాభం లేదు. 2003వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, 25 శాతం మొలకెత్తిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని కొన్న రికార్డ్స్ ఉన్నాయి. వాటిని ఒకసారి మీరు పరిశీలించండి, దాని ద్వారా మీరు కొంత ఆలోచన చేయడానికి ఆస్కారం ఉంటుంది. ఇన్స్యూరెన్స్ విషయం గురించి ముఖ్యమంత్రి గారు ఏమీ మాట్లాడ లేదు. వారు ఇచ్చిన రూ.685 కోట్లు 2007 నుండి 2009 కి పాత బకాయిలుగా ఉన్నాయి. పాత బకాయిలకు ఆయన రూ.685 కోట్లు ఇచ్చి గొప్పగా చెప్పుకొంటున్నారు. మంత్రి గారు మాట్లాడుతూ, మేం బ్రహ్మాండంగా చేశాం. ఇది రైతు ప్రభుత్వం అని బ్రహ్మాండంగా భుజాలు కొట్టుకొంటూ ఆయన మాట్లాడే పరిస్థితి ఉంది. రైతుకి మూడు సంవత్సరాలుగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేని ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? ఏ విధంగా సమర్ధించాలో అర్ధం కావడం లేదు. ఈ రోజు రూ.685 కోట్లు పాత బకాయిలను ఇచ్చిన ఎన్యూమరేషన్ విషయం చూస్తే, చాలా దారుణంగా ఉంది. మేము స్పష్టంగా చెప్పాము. కంపేర్ చేసి చెప్పాం. మేము వరి ధాన్యానికి ఎకరానికి పది వేల రూపాయలు ఎందుకు అడుగుతున్నామో మేము జస్టిఫై చేశాం. జయతీఘోష్, స్వామినాథన్ కమిటీలను, నిన్న మినిస్టర్ ఆఫ్ గ్రూప్స్‌తో మేమే కమిటీలు వేశామని మీరు చెప్పుకొంటున్నారు. ప్రధాని వర్కింగ్ గ్రూప్‌లో ఉన్న కమిటి ఎకరానికి పది వేల రూపాయలు ఇవ్వమని చెప్పింది. మీరు హెక్టారుకి ఇచ్చే ఆరు వేల రూపాయలు ఏ మూలకు సరిపోవని చెపుతున్నాను. 25 వేల రూపాయలు హెక్టార్‌కి అడిగితే మీరు ఇచ్చింది కేవలం ఆరు వేల రూపాయలే. అంటే, 24 శాతం మాత్రమే మీరు ఇచ్చారు. దానికే మేం బ్రహ్మాండంగా ఇచ్చామని అంటున్నారు.

(అంతరాయం)

ఆ రోజు ఉన్న పరిస్థితులు వేరు. ఈ రోజు ఉన్న పరిస్థితులు వేరు. స్వామినాథన్ కమిటీ నివేదిక ప్రకారం, ఖర్చులన్నీ లెక్కించిన తరువాత రైతు, కౌలుదారు కూలీలను, సూపర్‌వైజర్ ఛార్జీలను కూడా లెక్కించుకొని 50 శాతం లాభమిస్తే తప్ప వ్యవసాయం చేయరని చాలా స్పష్టంగా చెప్పారు. మీగ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కూడా అదే రికమండ్ చేశారు. అంటే వారు రికమండ్ చేసిన దానికి వీరు ఇచ్చిన దానికి ఎక్కడా పొంతన లేదు.

మ.2.50

నేను ఇంతకు ముందే చెప్పాను. 2004 లో రంగుమారిన ధాన్యం పది శాతం, మొలకెత్తిన ధాన్యం పది శాతం దెబ్బతిన్న గింజలు నాలుగు శాతం మొత్తం కలిపి ఇరవై నాలుగు శాతం కొన్నాము. కావాలంటే మీరు లెక్కలు చూసుకోండి. అట్లాగే మెచూరిటీ కాని గ్రీన్ ధాన్యం మూడు శాతం నుండి ఆరు శాతం పెంచాము. ఈ రోజు మీరు ఎందుకు చేయలేకపోతున్నారని అడుగుతున్నాను. ఆ మాట ముఖ్యమంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది. ఆ రోజున బడ్జెట్ ముప్పై వేల కోట్లు, నలభై వేల కోట్లు ఉంటే ఈ రోజున లక్షా ముప్పై వేల కోట్లు ఉంది. స్పెక్ట్రమ్‌లో మొత్తం అవినీతి ఒక లక్షా డెబ్బై ఆరు వేల కోట్లు జరిగింది. మీరేదో గొప్పలు చెప్పుకుంటున్నారు. అట్లాగే కామన్‌వెల్త్ గేమ్స్‌లో డెబ్బై వేల కోట్లు తిన్నారు. జలయజ్ఞం కాదు ధనయజ్ఞం కాదని మీ ఎం.ఎల్.ఏనే చెప్పే పరిస్థితికి వస్తున్నారు.

(అంతరాయం)

ఎన్యూమరేషన్ ఇప్పుడే చేస్తామనే పరిస్థితికి వచ్చారు. ఇవన్నీ కూడా ఏమాత్రం కరెక్ట్ కాదు. మేము నిర్దిష్టమైన డిమాండ్స్ పెట్టాము. వరికి, శెనగకు, వేరుశెనగకు ఎకరాకు పది వేల రూపాయల చొప్పున ఇవ్వాలి. పండ్ల తోటలకు, కూరగాయలకు పన్నెండు వేల అయిదు వందల రూపాయలు ఇవ్వాలి. అదే మాదిరిగా పత్తి, పొగాకు, చెరకు ఇలాంటి పంటకు ఎకరానికి పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని చాలా స్పష్టంగా మేము డిమాండ్ చేసాము. మీరు ఇవన్నీ మాట్లాడుతున్నారు. నేషనల్ కెలామిటీ ఫండ్స్ ఎందుకు ఉన్నాయని అడుగుతున్నాను. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం ఆ విధంగా ప్రకటించలేకపోవడంలో ఎందుకు చర్యలు తీసుకోలేకపోతుందని అడుగుతున్నాను. మీకు 33 మంది ఎం.పీలు ఉన్నారు. మొన్న వరదల సమయంలో ప్రధానమంత్రి వచ్చి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. కాని, ఆరు వందల ఎనభై అయిదు కోట్లు మాత్రమే ఇప్పటివరకూ ఇచ్చామని, అది కూడా అడ్వాన్స్‌గా ఇచ్చామని వారు చెప్పడం జరిగింది. ఈ రోజు కౌలు రైతులకు ఈ సదుపాయాలన్నీ అందాలి. కేంద్రం ఇస్తున్న దానికంటే రెండు వందల రూపాయలు కర్నాటకలో ఒక క్వింటాల్‌కు అదనంగా ఇస్తున్నారు. ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో కొన్ని చోట్ల పంటలు పూర్తిగా పోయాయి. కొన్ని చోట్ల కొంత ధాన్యం వచ్చింది. పోయిన సంవత్సరం బి.పి.టి ధాన్యం 1600-1800 రూపాయల మధ్య అమ్మితే ఈ సంవత్సరం 800-900 రూపాయల లోపు అమ్మారు. మీరు ఏ మాత్రం ఆదుకోలేకపోయారు. ఎఫ్.సి.ఐ వస్తుంది అని చెబుతున్నారు. ఇప్పుడు వచ్చి ఏమి చేస్తారు? ఈ రోజున రైతులు డే బై డే దీనావస్థలో ఉండి అంతో ఇంతో పండిన ధాన్యాన్ని ఇంట్లో పెట్టుకోలేక డిస్ట్రస్ సేల్‌కు అమ్మారు. ఈ ధాన్యం అమ్మేసిన తరువాత ఎఫ్.సి.ఐ వాళ్లు వచ్చి ఇప్పుడేమి చేస్తారని అడుగుతున్నాను. అందుకని తెలంగాణా ప్రాంతంలో ఎవరైతే అలా అమ్మారో వారందరికీ కూడా క్వింటాల్‌కి రెండు వందల రూపాయల చొప్పున అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేసాము. ఇంకొక పక్క గోడౌన్స్ గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు. ఇంతవరకూ కేంద్రంలో అధికారంలో ఉన్న మీ ప్రభుత్వంలో మీ ఇన్‌ఫ్లుయెన్స్ ఎలా ఉందంటే నార్త్ ఇండియాలో పండిన గోధుమలను ఇక్కడకి తీసుకొచ్చి ఇక్కడి ఉప్పుడు బియ్యాన్ని వేరే రాష్ట్రాలకు అమ్మిస్తుంటే మీరేమీ చేయలేకపోయారు. దానిపై సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో మీరున్నారు. ఇంకొక పక్క ఇంటర్నేషనల్ మార్కెట్‌లో పత్తి ఎనిమిది వేల చొప్పున అమ్ముకుంటే మీరిచ్చేది మూడు వేలు . మొన్నటి వరకూ నాలుగు వేలు అమ్ముతుంటే ఎక్స్‌పోర్ట్స్ బ్యాన్ చేసి దానిని మూడు వేలకు తగ్గించి అమ్మించిన ఘనత మీ కేంద్రప్రభుత్వానిది. కేంద్రం ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్స్‌కు కక్కుర్తి పడి, అవినీతికి కక్కుర్తి పడి రైతుల పొట్ట కొడుతున్నారు తప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు పొగాకు బ్యారెన్‌కు ముప్పై మూడు వేలు ఇన్‌పుట్స్ ఇచ్చారు. దానిని పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకూ చేయలేకపోయారు. ఏదో చేసామని గొప్పగా చెపుతున్నారు తప్ప మీరిచ్చిన పావలా వడ్డీ రుణాలు చూస్తే మూడు వేల కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి మీరు ఇచ్చింది ముష్టి ముప్పై కోట్ల రూపాయలు మాత్రమే. కాని వాటి గురించి పేపర్స్‌లో గొప్పగా వేసుకుంటున్నారు తప్ప ఇక్కడ ఏమీ జరిగే పరిస్థితి లేదు. ఇన్సూరెన్స్ గురించి ముఖ్యమంత్రి గారు ఒక మాట కూడా మాట్లాడలేదు. ఏదో కొత్త గైడ్‌లైన్స్ వస్తున్నాయి అన్నారు తప్ప ఇంకో మాట చెప్పలేదు. 2009 ఇన్సూరెన్స్ ఇంతవరకూ రాలేదు. విలేజ్ యూనిట్ అన్నారు కాని చాలా దారుణంగా మండలం ఒక యూనిట్‌గా పెట్టారు. కాని అది కూడా ఎక్కడా అమలులో లేదు. ఇప్పుడేమో ఒక పంట, ఒక గ్రామం అంటున్నారు. కాని రైతులు మాత్రం మూడు శాతం, నాలుగు శాతం, ఏడు శాతం, ఎనిమిది శాతం డబ్బు కడుతున్నారు తప్ప వారికిచ్చే పరిస్థితి లేదు.

అధ్యక్షా, మీరు నియమించిన జయతి ఘోష్ రికమండేషన్ మొత్తం అన్ని పంటలకూ యాభై శాతం ఇన్సూరెన్స్ సబ్సిడీ ఇవ్వమని చెప్పినా మీరిచ్చేది పది శాతం మాత్రమే. ఆ పరిస్థితుల్లో ఉంటే కావాలని గొప్పలు

చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంకో పక్కన రాజశేఖర రెడ్డి గారు విద్యుత్‌సరఫరాకి సంబంధించిన ఫైలు పై మొదటి సంతకం పెట్టారని గొప్పగా చెబుతున్నారు. తొమ్మిది గంటలు కరెంట్ ఇస్తామని గొప్పగా చెప్పిన మీరు ఆ తొమ్మిది గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారని అడుగుతున్నాను. మీరు తొమ్మిది గంటలు కరెంటు ఎక్కడా ఇచ్చిన పరిస్థితి లేదు. మీరు ఏదైతే ఇస్తామని చెప్పారో ఆ తొమ్మిది గంటల కరెంట్ సరఫరా చేయమని కోరుతున్నాను. వ్యవసాయ ఉత్పత్తుల పైన దేశంలో ఎక్కడా లేని విధంగా నాలుగు శాతం వ్యాట్ పెట్టారు. అది తీస్తామని చెప్పారు. కాని అట్లాగే ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో ముప్పై లక్షల ఎకరాల్లో మొత్తం పంటలన్నీ పోయి మేము ఆందోళన చేస్తుంటే దానిని హేళన చేస్తున్నారు. మీరు ఆందోళన చేస్తే చాలా సబబైన ఆందోళన. మేము చేస్తే మాత్రం సక్రమం కాదు. రైతుల సమస్యల మీద జర్నలిస్టులు ముఖ్యమంత్రి గారిని ఒక మాట అడిగితే పేకాటతో పోల్చి పేకాటలో కార్డ్స్ చూసి ఆడతాము అన్న ముఖ్యమంత్రి ఈ ముఖ్యమంత్రి అధ్యక్షా ...................................................................

(ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడానికి ప్రయత్నం చేశారు)

No.......I am not yielding........ I am not yielding........

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ఏమి మాట్లాడుతున్నారు ఆయన? అసెంబ్లీలో ఎలా మాట్లాడాలో మినిమమ్ కర్టసీస్ నేర్చుకోమనండి. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ విధంగా మాట్లాడడం చాలా శోచనీయం. సభలో మాట్లాడేటప్పుడు సభ్యత, సంస్కారాలు లేకుండా మాట్లాడే ఇటువంటి బిహేవియర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకు వచ్చారు)

MR.DEPUTY SPEAKER: He is the Chief Minister. He is replying to the Statement made by the Leader of the Opposition and he is very much entitled to it.

( పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులు తమ స్థానాల వద్దకు వెళ్లారు)

మ.3.00

శ్రీ యన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, పేదవాళ్లు ఇబ్బంది పడుతున్నారు. చాలా గ్రామాలకు వెళ్లి చూశాం . మీరు ఇమ్మీడియేట్‌గా రిలీఫ్ ఇవ్వవలసి వస్తే కేవలం 20కేజీలు ఇస్తామన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారం 50కేజీలు ఇవ్వమన్నారు, పది రోజులకు ఐదు కేజీల చొప్పున ఇవ్వమంటే మీరు ఇచ్చింది పది కేజీలు . చేనేత కార్మికులకు కూడా పది కేజీలు ఇచ్చిన మీరు ఎందుకు సమర్థించుకుంటున్నారు? పక్కా ఇళ్లకు రూ.35వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.10వేలు ఇవ్వమన్నారు. మీ గైడ్‌లైన్స్‌లోనే వుంది. మీరు ఏమాత్రం కూడా ఇచ్చే పరిస్థితుల్లో లేరు. పక్కా ఇళ్లన్నింటికీ ఐఎవై క్రింద డబ్బులు వస్తే ఆ డబ్బులను రెగ్యులర్ హౌసింగ్‌కు డైవర్ట్ చేసిన ఘనత మీ ప్రభుత్వానిదే. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ సందర్భంగా ... షేమ్ షేమ్ అని అన్నారు.)

పేదవాళ్ల కోసం ఇళ్లు ఉచితంగా ఇవ్వమన్నారు. ఉచితంగా ఇవ్వమంటే వీళ్ల ఇష్టప్రకారంగా ఇచ్చే పరిస్థితి వచ్చింది. అందుకే పేదవాళ్లకు ఉచితంగా ఇళ్లు కట్టించాలి, పూర్తిగా డ్యామేజీ అయిన వాళ్లకు ఐఎవై క్రింద ఇళ్లు కట్టించి ఇవ్వాలి, పాక్షికంగా డ్యామేజీ అయిన వాళ్లకు రూ.10వేలు ఇవ్వాలి. వస్తు సామగ్రికి రూ.5వేలు ఇవ్వాలి. చనిపోయిన వారికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఒక్క మత్స్యకారులే కాదు, చేనేత కార్మికులు, కులవృత్తుల వారు, చేతి వృత్తుల వారు పూర్తిగా దెబ్బతిన్నారు. అలాంటి వారందరికీ రూ.5వేలు, 50 కేజీల బియ్యం, పది లీటర్ల కిరోసిన్ ఉచితంగా ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. మేము బాబ్లీకి పోయినపుడు రాష్ట్రంలో, మహారాష్ట్రలో, కేంద్రంలో, మీ ప్రభుత్వం వుండీ కూడా మీరు బాబ్లీ ప్రాజెక్టును ఆపలేకుంటే, మేము దాన్ని ఆపడానికి పోరాడితే ఆ సర్కార్ మమ్ములను అరెస్ట్ చేస్తే , •ఙఙవాళ్లతో కొల్యూడ్ అయి మమ్ములను ఇక్కడికి తీసుకొస్తే, ఈ రోజు వాళ్లు రూ.20లక్ష కట్టమని అడుగుతున్నారని అంటున్నారు, అంటే ఈరోజు ఆంధ్రప్రదేశ్ పరువును రూ.20లక్షలతో మీరు కంపేర్ చేసే పరిస్థితి వచ్చింది. మమ్ములను ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలి. మేము అక్కడే ఉండేవాళ్లం, బాబ్లీని ఆపేవరకు మేము అక్కడి నుంచి వచ్చేవాళ్లం కాదు. అవసరమైతే జైలుకు పోయి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేవాళ్లం .

శ్రీ యస్. కిరణ్‌కుమార్ రెడ్డిః without withdrawing his words, he cannot continue. ఆయనకు బి.పి. ఎక్కువైనట్లుంది. Let him control his B.P., he can not talk as he wants. నువ్వు కంట్రోల్‌లో వుండి మాట్లాడు, నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు, ఏమి మాట్లాడుతున్నావ్? That is not correct. He has to withdraw his words. •ఙఙ, it is not Parlimentary.. Let him withdraw his words or you remove it. అసెంబ్లీలో ఏవిధంగా ప్రవర్తించాలో, ఏమి మాట్లాడాలో మరచిపోయినట్లున్నాడు. I think he has lost his balance. There is nothing more I can tell about it.

(At this juncture, TDP Members trooped into the well)

MR. DEPUTY SPEAKER: Any thing which is unparliamentary will be expunged. Please, go back.

(On the advice of Hon'ble Dy.Speaker, TDP Members went back and resumed their seats.)

శ్రీ యస్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మహారాష్ట్రలో పోలీసులు మామీద చేసిన దౌర్జన్యానికి, అక్కడి తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతీసే పరిస్థితి వస్తే, మేము మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం పోతే, మీరు ఆ ప్రాజెక్టును ఆపడానికి ప్రయత్నం చేయడం మానేసి, మహారాష్ట్ర ప్రభుత్వంతో లాలూచీపడి, కేంద్ర ప్రభుత్వానికి భయపడి, మీరు మమ్ములను దొంగదెబ్బ తీయడానికి వారితో లాలూచీపడి ఇక్కడకు

• Expunged as ordered by the Chair.
• Expunged as ordered by the Chair.

తీసుకొచ్చారు. మొత్తం 16 ప్రాజెక్టులు వాళ్లు అక్కడ కడుతున్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల ఉత్తర తెలంగాణా ప్రాంతం ఎడారిగా మారిపోయే పరిస్థితి వస్తుంది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. DEPUTY SPEAKER: I have already given my Ruling. Any thing unparliamentary will be expunged.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడుః ఈ సంవత్సరం వర్షం పడవచ్చును గానీ శాశ్వతంగా ఈ ప్రాంతం ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉంది. మీకు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా చేసుకోవడంలో ఉన్న ప్రేమ మన రాష్ట్ర హక్కులను కాపాడడంపై లేదు, మీరు పూర్తిగా ఫెయిలయ్యారు. మీరు కాపాడలేకపోయారు, కాపాడలేరు. ఎందుకంటే 33మంది యంపీలను గెలిపించారు, 33మంది యంపీలను గెలిపిస్తే కేంద్రంలో మీరు సాధించింది ఏమిటి? అని అడుగుతున్నాను. అదే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో, రాష్ట్ర హక్కులు కాపాడడంలో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాన్ని మీరొకసారి గుర్తుకు తెచ్చుకోవాలి.

మీకు ఢిల్లీని చూస్తే భయం . మీరు ముఖ్యమంత్రి అయి 15రోజులే అయింది కాబట్టి మీగురించి ఏమీ మాట్లాడడం లేదు. లేకపోతే చాలా మాట్లాడేవాణ్ణి. మీసత్తా ఏమితో పోర్ట్‌ఫోలియోలు ఇచ్చినపుడే తేలిపోయింది. వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం చేయలేని మీరు మమ్ములను విమర్శించే పరిస్థితికి వచ్చారు. నేను వ్యక్తిగత విమర్శలకు పోవడం లేదు. నేనొకటే చెబుతున్నాను, ఒక ప్రభుత్వమన్నది వీళ్ల సొంతం కాదు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ఈ రోజు రాష్ట్రంలో ఎప్పుడూ రాని విపత్తు వచ్చింది. రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి, హెక్టారుకు రూ.6వేలు చాలదు. ప్రతి హెక్టారుకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . మీరు ఇస్తున్నది ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు.

ఎవరైతే బ్యాంకుల నుంచి లోన్లు తెచ్చుకున్నారో వారికే మీరు వడ్డీ మాఫీ ఇస్తున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుంచి రుణాలు తెచ్చుకున్న వారికి, కౌలుదారులకు మీరు ఏ విధంగా న్యాయం చేస్తారని అడుగుతున్నాం . చాలా మంది రూ.3లు, రూ.4ల వడ్డీకి రుణాలు తెచ్చుకున్నారు, కొంతమంది మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో లోన్లు తెచ్చుకున్నారు. వారికి ఏ విధంగా న్యాయం చేస్తారు? ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర రుణాలు తెచ్చుకున్న వారికి కూడా మీరు వడ్డీ మాఫీ చేస్తారా? అని అడుగుతున్నాను. నేను ఇన్ని జిల్లాలు తిరిగితే మీరు ఆకాశంలో ఒకటి, రెండుసార్లు తిరిగి మమ్ములను విమర్శించే పరిస్థితికి వచ్చారు. ఇక్కడ వుండే మంత్రులకంటే ఎక్కువగా నేను జిల్లాలలో తిరిగాను. ఫీల్డ్‌కు వెళ్లాను, మీ ఎమ్మెల్యేలు పోకపోతే తెలుగుదేశం పార్టీ వాళ్లు వెళ్లారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్నాం . అక్కడి పరిస్థితులను చూసిన తర్వాత చాలా బాధేసింది. కళ్ల వెంట నీరొచ్చే పరిస్థితి వుంది, వాళ్లు పూర్తిగా నష్టపోయారు. ఆత్మస్థైర్యం కోల్పోయారు. చాలా కష్టాలలో ఉన్నారు. అలాంటి వ్యక్తులకు రాజకీయాలకు అతీతంగా అందరమూ అండగా నిలువవలసిన అవసరంవుంది. ఇది పద్ధతి కాదు, అందుకే మేము అడుగుతున్నాం . మేము అడిగిన డిమాండ్స్ అన్నీ కూడా న్యాయసమ్మతమైన డిమాండ్లే . మీరు ఈ డిమాండ్లను గనుక నెరవేర్చకపోతే నేను నిరవధిక నిరాహార దీక్షలో కూర్చుంటానని చెప్పాను . ఎందుకు చెప్పానంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటిలో కూడా మార్పు రావాలి. ఆదాయాలు వస్తున్నాయి, దేశంలో సంపద పెరుగుతోంది. కేంద్రానికి లక్షల కోట్ల రూపాయల ఆదాయం

అనుకోని విధంగా వస్తుంటే అవన్నీ కూడా అవినీతిలో పూర్తిగా స్వార్థపరుల చేతుల్లోకి పోయే పరిస్థితి వచ్చింది. అందుకే రైతుకు న్యాయం జరగాలి, పేదవారికి న్యాయం జరగాలి . ఈ రోజు దేశంలో, రాష్ట్రంలో ఎజెండా మార్చుకోవాలి ప్రభుత్వాలు . నేను ఏడిమాండ్స్ అయితే చెప్పానో అవి న్యాయసమ్మతమైనవి. మొన్న కూడా చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను . మేము అధికారం కోసం పోరాడుతున్నాం, తప్పకుండా పోరాడుతాం . ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి దీనికంటె మెరుగైన ప్యాకేజీ ఇస్తామే తప్ప వదలిపెట్టే సమస్యే లేదు. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మీ పార్టీ ఏమైందో చూసుకుంటున్నారు, అక్కడ మీపార్టీ అడ్రస్ లేదు. మీరే చూస్తారు. నేను ఒకటే చెబుతున్నాను. Ventilation లో ఉండేది వీళ్ల ప్రభుత్వం, మమ్ములను విమర్శించే హక్కు వీళ్లకు లేదు. అందుకే మిమ్ములను కోరుతున్నాను. రాజకీయాలు మరచిపోదాం.

మ.3.10

రాజకీయాలు మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చు. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి 12 సీట్లుంటే నాలుగు సీట్లు వచ్చాయి. రేపు నాలుగు సీట్లు ఇక్కడ వచ్చినా ఆశ్చర్యం లేదు. ఆ పరిస్థితిలో మీరు ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా నా స్పీచ్ ఉంది. కావాలంటే ఒకసారి చూడండి. నా స్పీచ్‌లో ఎక్కడా ప్రభుత్వాన్ని కాని, ప్రస్తుత ముఖ్యమంత్రిని కాని ఎక్కడా విమర్శించలేదు. ఎందుకంటే ఇంకా ఒక నెల కూడా పూర్తి కాలేదు. వారిని విమర్శించడం కరెక్ట్ కాదు. ఆయన కావాలని ప్రతిపక్షాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు కాబట్టి నేను ఈ విషయంలో చెప్పవలసి వచ్చింది. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో రైతుల కోసం మేము అన్ని విధాల పోరాడాము. మీరు కూడా కలిసి రండి. అవసరమైతే ఢిల్లీకి వస్తాము. జాతీయ విపత్తుగా డిక్లేర్ చేపిద్దాము. అన్ని విధాల గ్రాంట్ తీసుకువద్దాము. పూర్తిగా చితికి పోయిన రైతుకు న్యాయం చేద్దాము. ఇక్కడ కూర్చుని చప్పట్లు కొట్టుకోవడం కాదు, రైతులు చప్పట్లు కొట్టే విధంగా మనం పని చేయవలసిన అవసరం ఉంది. రబీ పంట వేయవలసిన అవసరం ఉంది. మనం ఆసరాగా ఉంటే ఫరవాలేదు. వారికి ఆత్మవిశ్వాసం కల్పించాలి. రబీ వేయాలంటే మనం ఇచ్చేది ఏ మూలకు చాలదు. పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. మనం ఇచ్చే బెనిఫిట్ అంతా కౌలుదారుకు పోవాలి. కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఆదర్శ రైతులని పేర్లు పెట్టుకొని మనం ఇచ్చే డబ్బులు తినాలని చూస్తున్నారు. అంతేకాక బినామీ పేర్లు పెట్టుకొని డబ్బులు తీసుకుంటున్నారు. అధికారులే ఎన్యూమరేషన్ చేసి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ప్రతి ఎకరాకు రు.10 వేల నుండి రు.15 వేలు ఇవ్వాలి. కమిటీలు చెప్పిన విధంగా ముందుకు పోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ............

(ఈ దశలో టిడిపి నుండి అరుపులు కేకలు )

MR. DEPUTY SPEAKER: This is not proper. కూర్చోండి మీరు. అందరికీ ఇస్తాము. He just wants to clarify on a point. Only one clarification............

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని వాళ్లు అపార్థం చేసుకున్నారు. వాళ్లు కొన్ని క్లారిఫికేషన్సు అడిగారు.

MR. DEPUTY SPEAKER: You can give clarifications later on. Others have also to speak.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డిః నేను కౌన్సిల్‌కు వెళ్లాలి. అందుకని నాకు సమాధానం చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అన్ని క్లారిఫికేషన్సు తరువాత సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ కె. చిరంజీవి (తిరుపతి)ః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం వస్తుందో, రాదో అని టెన్షన్‌తో కూర్చున్నాను. కొంచెం రిలీఫ్ అనిపించింది. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఫస్ట్ మాట చాలా కార్డియల్‌గా అన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి లాభం చేకూరేలా చేద్దామని రైతుకు భరోసా ఇద్దామని అన్నారు. చాలా సంతోషం . అదేమాట విపత్తు జరిగినప్పుడు పూర్వ ముఖ్యమంత్రిగారు కాని, తరువాత వచ్చిన వారు కాని అప్పుడే మాట్లాడి ఉంటే ఇంతమంది చనిపోయే అవకాశం ఉండదు. లేదా మన అసెంబ్లీ సమావేశాల మొట్టమొదటి రోజు రైతు సమస్యలు చర్చ జరిగి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. 45 గంటల ముందు గుంటూరులో ఆరుగురు, ఖమ్మంలో ఐదుగురు చనిపోయారు. ఆ చావులనైనా మనం నివారించగలిగే వారము. 28 గంటల ముందు ఈ నిర్ణయం తీసుకున్నా కొన్ని ప్రాణాలు మిగిలి ఉండేవి. ప్రాణం విలువ తెలిసి బాధ్యత ఎరిగి త్వరగా చర్చ జరిగి ఉంటే బాగుండేది. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ రోజు చర్చలో స్పందన గురించి చెప్పాలని అనుకుంటున్నాను.

హెక్టారుకు రూ.10వేలు ఇస్తే చాలా బాగుంటుందని రైతులు అన్నారు. కాని ప్రభుత్వం హెక్టారుకు రూ.6వేలు ఇస్తామన్నారు. అంటే ఎకరానికి రూ.2400 వస్తుంది. అది ఏమాత్రం సరిపోదు. ఒక్కో ఎకరానికి రూ.4500 ఇస్తే చాలా బాగుంటుందని రైతులు అన్నారు. లేదా హెక్టారుకు రూ.10వేలు ఇస్తే చాలా ఊరట కలిగిస్తుందని మా డిమాండ్. తడిసిన పనలను కూలీలు పొలం నుండి తీయాలంటే రెండింతలు, మూడింతలు అడుగుతున్నారు. ఒక్కో ఎకరానికి తడిసిన పనలను తీయడానికి కనీసం రూ.3వేలు ఖర్చు అవుతుంది. కాబట్టి మనం ఇచ్చే డబ్బు ఏ మాత్రం సరిపోదు. ప్రభుత్వానికి ఎంత భారమైనా కనీసం ఎకరానికి రూ.4500, ఇంకా మీకు కష్టమనిపిస్తే హెక్టారుకు రూ.10వేలు అయినా ఇస్తే రైతులకు ఎంతో భరోసా ఉంటుంది. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యం కొనేటప్పుడు దళారీలు చాలా దారుణంగా దోచుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిఘా ఉంటే రైతులకు భరోసా ఉంటుంది. జిల్లాకు ఒక ఐఎఎస్ అధికారిని డెప్యూట్ చేసి, కనీసం మండలానికి ఒకటి లేదా రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పూర్వ ముఖ్యమంత్రిగారు 4500 కొనుగోలు కేంద్రాలు పెడతామని హామీ ఇచ్చారు. అలా అయితే మండలానికి ఒకటి లేదా రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చు. అధికారుల పర్యవేక్షణలో వారి ధాన్యానికి మద్దతు ధర రూ.1030 లు వచ్చేలా చేసి, దానికి అదనంగా రూ.200 బోనస్ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రక్క రాష్ట్రమైన తమిళనాడులో అలాగే ఇస్తున్నారు. మనం కేంద్రం మీద ఆధారపడి మాట్లాడుతున్నాము. కేంద్రం ఇవ్వకపోయినా మనం ఇద్దామని అన్నారు చాలా సంతోషము. మనకు ఎంపిలు అంతమంది ఉన్నా ఫలితం ఆశించతగిన రీతిలో లేదు. అది చాలా శోచనీయము, చాలా విచారకరము. గత ఆరు సంవత్సరాలలో ఇలాంటి విపత్కర పరిస్థితులలో నష్టపరిహారంగా అంచనాలు వేసి కేంద్రాన్ని రూ.43వేల కోట్లు కోరినా, కేంద్రం ఇచ్చింది

రూ.4వేల కోట్లు మాత్రమే. అంటే పది శాతం కూడా మనం రాబట్టుకోలేని పరిస్థితిలో ఉన్నాము. కేంద్రం ఇచ్చే సహాయం ఎంతవరకు వస్తుంది? దాని మీద ఎవరికీ ఆశలు లేవు. ఎంత ఖర్చు అయినా రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. ప్రజల మీద నిబంధనలు, షరతులు పెట్టి సహాయం చేయడం కాదు. ఇటువంటి పరిస్థితులలో ప్రత్యేకమైన ప్యాకేజి ద్వారా వారికి సహాయం చేయాలి. ముఖ్యంగా ఎక్కువగా నష్టపోయింది 80 శాతం మంది కౌలురైతులే. వారు బిక్కుబిక్కుమంటున్నారు. వారు బ్యాంకు నుండి రుణాలు తీసుకోలేని పరిస్థితి. బీమా వస్తుందో, రాదో తెలియని పరిస్థితి. రాదని తెలుసు.

మ.3.20

చాలా మంది బడుగు వర్గాల వారే సన్నకారు రైతులుగా, కౌలు రైతులుగా ఉన్నారు. అలాంటి వాళ్లు ఎక్కెక్కి ఏడుస్తూ మా దగ్గర వాళ్ల బాధలను వెళ్లగక్కుతుంటే హృదయవిదారకంగా ఉంటుంది. అలాంటి వాళ్లకి, నిబంధనలు ఒప్పుకోవు, చిన్న ఇబ్బందులున్నాయి అనకుండా అవన్నీ సడలించి, మానవీయ కోణంతో ఆలోచించి ప్రత్యేకమైన ప్యాకేజ్‌ను ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సీజన్‌లో అయినా సరే కౌలు రైతులను ఆదుకునే విధంగా వాళ్లకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము.

అధ్యక్షా, వాళ్లకిచ్చే మద్దతు ధరతోబాటు, వాళ్లకు ఉచితంగా విత్తనాలను అందజేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని మా డిమాండ్. చనిపోయిన వారికి అయిదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. వారి ప్రస్తావన ఇందాక మాట్లాడినప్పుడు రాలేదు. అలాంటి కుటుంబాలకు తీరని నష్టం వాటిల్లింది. వాళ్ల మీద ఆధారపడిన వాళ్లను అన్ని రకాల ఆదుకునే విధంగా అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఇంత కంటే ఎక్కువ మాట్లాడడానికి సమయం లేదు. రైతులు ఇంత కంటే ఎక్కువ కోరుకోవడం లేదు. గతం, భవిష్యత్తు గురించి కాదు, ఇప్పుడు, ఈ రోజున, మాకు ఆకలి అవుతుంది, అన్నం పెడతారా పెట్టరా అని వాళ్లు అడుగుతున్నారు. ఫోకస్డ్‌గా, మనం చేయవలసిన ఈ నాలుగైదు కార్యక్రమాలను వాళ్లకు త్వరితగిన అందించాలి. ఇందులో అరకొరగా, మా ఖజానాలో డబ్బు లేదని, మాకు నిధులు తక్కువ అనకుండా కచ్చితంగా ఎక్కడ నుండైనా సరే అప్పోసొప్పో చేసి తీసుకొని వాళ్లకు పూర్తి స్థాయిలో సహాయం అందించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఎప్పుడూ ఆదుకుంటుందనే నమ్మకాన్ని వారికి కల్పించాలి. " రైతాంగం వద్దు రా" అనే పరిస్థితికి తీసుకురాకుండా చూడాలి. వాళ్లు వేరే దగ్గరకు వెళ్లి రెండు వేల రూపాయలకు పనిచేసుకుందాము అనే పరిస్థితికి తీసుకురాకుండా రైతులను బ్రతికించుకుందాము. రైతులంటే మీసాలతో, తలకట్టుతో, హుందాతనంతో,చేతిలో కర్రతో, చెప్పులతో ఉండే ఆ రోజులను ఊహించుకుంటే నిజంగా అంతా ఇంతా కాదు. అలాంటి రైతును మళ్లీ మనం చూడాలి. ఈ రోజున తలకట్టు లేదు, మీసాలు లేవు. బక్కచిక్కిన రైతు దీనంగా చేతులు చాచి ఉన్నాడు. అలాంటి రైతుకు చేయూతనిచ్చి మానవత్వాన్ని చూపించుకుందాము. ఆ రకంగా ప్రభుత్వం వాళ్లని కాపాడాలి. రోడ్లెక్కి ఉద్యమాలు చేసే పరిస్థితికి తీసుకురావద్దు. త్వరితగతిన వారికి సహాయం అందేలా చేయండి. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, ఆలస్యమైనా ఆఖరి రోజు ఈ సమస్య పైన, సుదీర్ఘమైన చర్చ జరిగి, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నూతనోత్సాహంతో మంచి సమాధానం వస్తుందని నేను ఊహించాను. ఆయన యువ ముఖ్యమంత్రి. వారికి సమస్యలు తెలుసు, వారి స్పందన బాగుంటుందని

మనసారా వాంఛించిన వాడిలో నేను ఒకడిని. వారిని చాలా కాలం నుండీ చూస్తున్నాను. వారు చీఫ్ విప్‌గా చాలా సమర్థవంతంగా శాసనసభలో పనిచేసారు. . తరువాత ఆయన్ని కట్టేసినట్లుగా, స్పీకర్ సీట్లలో కూర్చోబెట్టారు. ఏమీ మాట్లాడలేని పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి అయిన తరువాత అన్ని అనుభవాలను క్రోడీకరించి, సమస్యల పై స్పందించి, సభను సరైన హుందాతనంతో నడిపించగల ఉత్సాహం ఇప్పుడు కూడా ఉంది. మనకు పోటా పోటీగా అడ్వొకేట్ వాదనలు వద్దని నేను మనవి చేస్తున్నాను. రైతులు ఏ రకంగా ఉన్నారు, వ్యవసాయ రంగ పరిస్థితి ఏమిటి, రైతులకూ, వ్యవసాయ రంగానికీ ఉన్న ఇబ్బందులు ఏమిటి? వారిని ఎట్లా రక్షించాలనే బాధ్యత ప్రభుత్వమే స్వీకరించాలి. కాని దురదృష్టం ఏమిటంటే, మీకు తెలుసు, మాకు తెలుసు, వారికి కూడా తెలుసు. రఘువీరా రెడ్డి గారు మైక్ లేకుండా మాట్లాడితే అసెంబ్లీ అంతా వినబడుతుంది. అంత గొంతు ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు మళ్లీ డిబేట్‌లోకి వెళ్తున్నారు. క్లారిఫికేషన్స్‌లోకి రండి.

శ్రీ జి. మల్లేష్ : నా రిక్వెస్ట్ ఏమిటంటే సార్, వారు సబ్జెక్ట్ మీద మాట్లాడినప్పటికీ పరిష్కారం గురించి మాట్లాడలేదు. ఇందులో అనుమానం లేదు. చాలా గట్టిగా మాట్లాడతారు మీ ఇంటికి వచ్చి ధాన్యాన్ని కొంటాను, రైతుల ఆదాయాన్ని పెంచడం మా లక్ష్యం, అందుకోసమే మేము పుట్టామని గొంతు చీలిపోయే లాగ మాట్లాడతారు. నేను అనే మాట కాదు, రైతులే అంటున్నారు. నేను విమర్శ కోసం విమర్శ చేస్తున్నాము తప్ప, ఏదో నాలుగు రాళ్లు వేయడం లేదు. విపత్తు వస్తే ప్రజలు ఏమనుకుంటున్నారో మీకు తెలుసు, నాకు తెలుసు. ప్రభుత్వాల కంటే స్వచ్ఛంద సంస్థలే ఎక్కువ మద్దతు ఇచ్చాయి. లారీలలో ధాన్యం తీసుకొచ్చి, పంచారు. అవి కూడా పరాన్నభుక్కులుగా, ప్రజల సొత్తును కాజేశారని ప్రజలే మాకు చెప్పారు. మేము కూడా సి.పి.ఐ పార్టీ తరపున లారీలలో ధాన్యం తీసుకొచ్చి పంచి తే జనం నుండి మంచి స్పందన వచ్చింది. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థల కంటే ప్రభుత్వం చేసింది చాలా తక్కువ అని గుర్తించాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : క్లారిఫికేషన్స్ అడగండి. What do you want the Government to clarify?

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, చాలా దారుణమైన పరిస్థితి ఉంది. ప్రభుత్వం విఫలమయ్యింది. 2009 లో నష్టపోయిన వాళ్లను కాపాడడంలో ప్రభుత్వ అసమర్థత బయట పడింది. ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. వారికి అన్ని విషయాలు తెలుసు, తెలియక కాదు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చావు కబురు చల్లగా చెప్పినట్లు హెక్టారుకు ఆరు వేల రూపాయలు ఇస్తామన్నారు. ఒక ఎకరానికి రైతులు ఎంత పెట్టుబడి పెడుతున్నారు? పెట్టిన పెట్టుబడికి ఆదాయం రాక ఒకవైపు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. హెక్టారుకు ఆరు వేల రూపాయలంటే న్యాయం కాదు. ఎకరానికి ఆరేడు వేల రూపాయలు ఇవ్వాలి. ఎకరానికి ఇవ్వాలి, నాట్ హెక్టార్. మొన్న వరదలకు చాలా మంది చనిపోయారు. వారి కుటుంబాలు కన్నీళ్లపాలయ్యాయి. వాళ్లకు మనం ఏ విధమైన సహాయం చేయలేకపోయాము. చనిపోయిన కుటుంబాలకు, కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు వడ్డీ మాఫీ చేస్తామని ప్రకటించారు. వడ్డీ మాఫీ చేస్తామంటే ఎవరికి సంతోషం సార్? అప్పు మీద మారటోరియం ప్రకటించండి. వారు అప్పులను తిరిగి చెల్లించే పరిస్థితులలో లేరు. మీరు కొంత కాలం వాయిదా వేయండి. బ్యాంకులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. మైక్రో ఫైనాన్స్ సంస్థల గురించి చూసాము. ప్రభుత్వం, బ్యాంకులు ఒత్తిడి చేస్తే రైతులు క్రుంగిపోతున్నారు. ఇదేదో కల్పించి చెప్పే మాట కాదు. మీరు ఒకసారి ఆలోచించండని మనవి చేస్తున్నాను. మార్కెట్ యార్డులను మేము

పరిశీలించి వచ్చాము. ఆసియాలోనే పెద్ద మార్కెట్ యార్డ్ అయిన వరంగల్ మార్కెట్ యార్డు వెలవెల పోయింది. మేము ఈ మధ్య వెళ్లి చూసి వచ్చాము. మద్దతు ధర ప్రకటించి ఎక్కడా కొనుగోలు చేయలేదు.

మ.3.30

పత్తికి గత సంవత్సరం ఉన్న రేటు ప్రస్తుత సంవత్సరం లేదు. అలాగే వరి పంటకు, ఇతర ఏ పంటలకు కూడా సరైన ధర లేదు. సిసిఐ ఎక్కడా కూడా పత్తిని కొనుగోలు చేయడంలేదు. ఎఫ్‌సిఐ ఎక్కడా వరి ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముంది. కౌలు రైతులను ఆదుకోవడానికి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించాలి. గ్రామీణ ప్రాంతాలలోని చేతివృత్తులమీద ఆధారపడి బతుకుతున్న సామాన్య ప్రజలు వరదలు, వర్షాల వల్ల దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. వారిని ప్రభుత్వం ఆర్థికంగా రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి ఏవీ చేయకుండా వరదల గురించి మాట్లాడమంటే మీకు సంతోషం కలగవచ్చు కానీ రైతులకు సంతోషం ఉండదు. మీరు రాజకీయం చేయవచ్చు గానీ అందువలన వ్యవసాయ రంగాన్ని కాపాడండి, రైతులను రక్షించండి. లేకపోతే భవిష్యత్తులో మీకు ఇబ్బందులు అతి తొందరలోనే వస్తాయని మనవిచేస్తూ , సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఈ సంవత్సరం మే నెలనుంచి మన రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు ప్రారంభమయ్యాయి. 18.5.2010లో లైలా తుపాను వచ్చింది. లైలా తుపాను వచ్చి ఇప్పటికి ఏడు నెలలు అయింది. దురదృష్టమేమంటే, ఈ ఏడు నెలల కాలంలో లైలా తుపానుతోబాటు మూడు, నాలుగు ఇబ్బందులు కూడా రాష్ట్ర రైతాంగం ఎదుర్కొన్నది. లైలా తుపాను వల్ల 14 జిల్లాలు, నైరుతి రుతుపవనాల వల్ల 17 జిల్లాలు, జల్ తుపానువల్ల 21 జిల్లాలు, ఇపుడు వచ్చిన జల్ తుపాను వల్ల 12 జిల్లాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరదలు, వర్షాలు, తుపానుల వల్ల 169 మంది చనిపోయారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 17,72,621 హెక్టార్లలో ఈ ఏడు నెలల కాలంలో రైతులు పంటలు నష్టపోయారు. వరద సహాయక చర్యలకోసం మీరు కేంద్రం నుంచి సాయం కోరారు. ఏడు నెలల కాలంలో ఇంత పెద్దఎత్తున నష్టం జరిగితే కేంద్రం సాయంగా ఇచ్చినది కేవలం 81 కోట్లు మాత్రమే. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. రాష్ట్రం ఇన్ని రకాలుగా నష్టపోతే కేంద్రం కేవలం 81 కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది? మన రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఏమి చేస్తున్నారు? మన రాష్ట్రానికే చెందిన కేంద్ర మంత్రులు ఏమి చేస్తున్నారు? ప్రధానమంత్రి ఏమి చేస్తున్నారు? ఆంధ్రప్రదేశ్ ప్రజలు దేశంలో భాగస్వాములు కారా? ఆంధ్రప్రదేశ్ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద లేదా? కాంగ్రెస్ పార్టీ వీటన్నింటికీ జవాబు చెప్పాల్సిన అవసరముంది. నేను చిన్న ఉదాహరణ చెబుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కిషన్‌రెడ్డిగారూ, కేవలం క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, కృష్ణా నదికి వరదలు వచ్చి ఇప్పటికి 14 నెలలు అయింది. అప్పటి లెక్కల ప్రకారం కర్నూలు, జిల్లాలో 85 వేల ఇళ్లు కూలిపోతే, ప్రభుత్వ లెక్కల ప్రకారం కేవలం 15,580. కృష్ణా, గుంటూరు, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం కలిపి 25,813 ఇళ్లు కూలిపోయాయని ప్రభుత్వం లెక్కలు చెప్పింది. వాటిని వెంటనే నిర్మిస్తామని, శాంక్షన్ చేశారు. శాంక్షన్ చేసినా మీరు ఈ పద్నాలుగు నెలల కాలంలో కట్టినవి 219 మాత్రమే. 25,813 ఇళ్లు శాంక్షన్ చేస్తే మీరు నిర్మించింది కేవలం 219 మాత్రమే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కిషన్‌రెడ్డిగారూ, కేవలం క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రకంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం పొందడంలో విఫలమైంది. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు మాట్లాడుతూ, ఎఫ్‌సిఐతో ధాన్యం కొనుగోలుకు, పత్తి కొనుగోలుకు సిసిఐతో మాట్లాడుతున్నామని చెప్పారు. ఈ వరదలు ఈ రోజు వచ్చినవి కాదు, గత ఏడు నెలల క్రితం వచ్చినవి. అప్పటినుంచి ఈ రోజువరకు ఎఫ్‌సిఐ, సిసిఐ ఏమి చేస్తుంది? రంగుమారిన ధాన్యాన్ని గత ఏడు నెలల నుంచి ఎక్కడా కొనలేదు. ఈ విషయం మూడు నెలల క్రితం గత సమావేశాలలో కూడా చెప్పాం. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వంతో, ఎఫ్‌సిఐ, సిసిఐతో మాట్లాడుతున్నామని ప్రభుత్వం చెబుతుంటే అసలు కేంద్రంలో ప్రభుత్వం ఉందా, లేదా? దీనిలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కనిపిస్తుంది. దీనిలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, సవతి తల్లి ప్రేమ, వివక్షత కనిపిస్తుంది. మీలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడే సత్తా లేకపోతే శాసనసభ్యులందరినీ ఢిల్లీకి తీసుకవెళ్లండి. మేమందరం మీకు మద్దతుగా వస్తాం. ఆ రకంగా అయినా రాష్ట్ర హక్కులు, ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపైన ఉంది. అందుకు అనుగుణంగా మీరు ఆలోచించాలి. వరి పంటకు బోనస్ ఇవ్వమని అడిగాం. కర్ణాటకలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వరికి 200 బోనస్ ఇస్తున్నది. కానీ మన రాష్ట్రంలో మీరు ఎందుకు బోనస్ ఇవ్వడంలేదు? ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రరైతాంగాన్ని ఎందుకు ఆదుకోవడంలేదు?

ఇందాక రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, జ్వరం వచ్చిందంటే గతంలో గుండె ఆపరేషన్ చేశామని చెబుతున్నారు. రైతుకు జ్వరం వచ్చి ప్రాణం పోయే స్థితిలో ఉంటే అతనికి మందులు ఇవ్వమంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలేదు. రైతుకు నష్టం జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం సరిగా స్పందించాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వంనుంచి రావలసిన నిధులు గానీ, హక్కులు గానీ రాబట్టుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉందని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి: అధ్యక్షా, ఇక్కడున్న గౌరవసభ్యులందరం ప్రజలచేత ఎన్నికై వచ్చినవారం. సభ్యులందరూ కూడా 90 శాతం రైతు కుటుంబాలనుంచి వచ్చినవారమే. రైతుల కష్టాలు ఏమిటో, రైతులు ఏ రకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో మనకందరికీ తెలుసు. ప్రతి రోజూ మనం కళ్లారా చూస్తున్నాం. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఏ రకంగానూ ముందుకు పోదు. ఇపుడు రాష్ట్రంలో అదే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో మేత మొత్తం కూడా నీటిలో నానిపోయి, చీకిపోయి మేతలేక మాకు మేత ఎట్లా అని ఎద్దులు ఏడుస్తున్నాయి. ఎడ్లు ఏడ్చిన వ్యవసాయం ముందుకు పోదు. రైతన్నలు ఏడుస్తున్నారు. రైతులు ఏడుస్తుంటే ఏ రాజ్యమైనా ముందు పోదు. ఇపుడు కొత్త మంత్రివర్గం వచ్చింది. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. గౌరవ రెవిన్యూ మంత్రిగారు గంభీరంమైన ఉపన్యాసం చేశారు. గతంలో చెప్పిన కథే చెప్పారు తప్ప ఇపుడు ఏమి చేస్తాడో అది చెప్పలేదు. అందుకోసం నేను కోరేదేమంటే, ఇంతకంటె ఎక్కువ నష్టం దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. మన రాష్ట్రంలో ఇంతకు ముందు కూడా జరగలేదు. అందుకని ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించాలని మనం యునానిమస్‌గా సభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. కేంద్ర ప్రభుత్వంమీద బలంగా వత్తిడి తీసుకరావడానికి ప్రయత్నం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే, రైతులందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. ముఖ్యమంత్రిగారు దీనిని ఛాలెంజ్‌గా తీసుకోవాలి. మీరు ముఖ్యమంత్రి అయిన తర్వాత..........

MR.DEPUTY SPEAKER: I want only clarifications. సందర్భాన్ని బట్టి మీరు కూర్చోవాలి.

శ్రీ జె.రంగారెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలోని రైతాంగం, ప్రజలు నష్టపోయిన సమస్య ప్రధానంగా ముందుకు వచ్చినపుడు ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని వారు ఎదురుచూస్తున్నప్పుడు, మీరు ఏ త్యాగానికైనా సిద్ధమని మీరు వారికి నమ్మకం కలిగించాలి. మీకు బడ్జెట్ ఉన్నా, లేకున్నా, తక్కువ ఉన్నా కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి అయినా, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం వద్దనున్న వనరులను ఉపయోగించైనా కష్టాలలో ఉన్న రైతాంగాన్ని పెద్దఎత్తున ఆదుకుంటే ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మంచిపేరు రావడానికి అవకాశముంది. కానీ ఇపుడు మీరు ప్రకటించిన నష్టపరిహారం ఏమాత్రం సరిపోదు. ఎందుకంటే వరిపంట సాగుకు పది వేల నుంచి ఇరవై వేల రూపాయల వరకు పెట్టుబడి ఖర్చు అవుతుంది.

మ.3.40

వరి పంటకు ఎకరాకు రూ.15000, రూ.20000/-లు పెట్టుబడి పెట్టుకుంటున్నారు. ప్రత్తి పంటకు ఎకరానికి రూ.30000/-ల చొప్పున పెట్టుబడి పెట్టుకుంటున్నారు. వాణిజ్య పంటలన్నింటికీ రూ.20000/- ల నుంచి రూ.30000/- లు పెట్టుబడి పెట్టుకుంటున్నారనే విషయం మనందరికీ తెలుసు. ఇవాళ రైతులు గానీ, మేము గానీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. అందుకనే వరి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10000/-లు ఇవ్వడమనేది న్యాయం. దాన్ని గురించి ఆలోచించండి. ప్రత్తి పండించిన రైతులు పూర్తిగా నష్టపోయారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి. మీరు నేరుగా క్లారిఫికేషన్స్ చెప్పండి.

} జూలకంటి రంగారెడ్డి : మేము సూచనలు చేస్తున్నాం, రైతుల తరఫున డిమాండ్ చేస్తున్నాం. రెండు నిమిషాల్లో ముగిస్తాను. తమరు రైతుల ఎడల సానుభూతితో మాకు అవకాశం కల్పించండి. ప్రత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ప్రత్తి రైతులకు గానీ ఇతర వాణిజ్య పంటలు పండించిన రైతులకు ఎకరానికి రూ.15000/-ల చొప్పున నష్ట పరిహారం ఇప్పించడానికి ప్రయత్నం చేయాలి. నేను మొన్న వెళ్లి చూసాను. ప్రత్తిని మెట్ల మీద ఆరబోసుకున్నారు. తరువాత ఇండ్ల ముందు ఆరబోసుకున్నారు. రూ.1500/-లకి కూడా కొనే దిక్కు లేదు. క్వింటాలు ప్రత్తి రూ.4500/- ఖరీదు చేసేటట్లుగా సెంటర్స్ ఓపెన్ చేసి ఆ రకంగా ఖరీదు చేయాలి. రంగు మారిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం విషయంలో ఎఫ్‌సిఐ వాళ్లు అనేక కష్టాలు పెడుతున్నారు. మన బాధలు వాళ్లకు పట్టవు. కాబట్టి మీరే బాధ్యత తీసుకొని సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి. ట్రేడర్లను పిలవండి. రంగు మారిన ధాన్యాన్ని గానీ మొలకెత్తిన ధాన్యాన్ని గానీ మద్దతు ధరకు కొనుగోలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలి.

అనేక మంది రైతులు చనిపోయారు. చనిపోయిన వాళ్లకు నష్ట పరిహారం ఇవ్వాలి. మా నియోజక వర్గంలో ఇద్దరు చనిపోయారు. సైదులు అనే రైతు, ఎస్టీకి చెందిన నాయక్ అనే రైతు ఇద్దరూ చనిపోయారు. ఆ చనిపోయిన రైతులను ఆదుకోవడానికి నష్ట పరిహారం ఇవ్వాలి. తిరిగి పంట వేసుకోవడానికి వారికి 90 శాతం

ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి విత్తనాలు ఇప్పించే ఏర్పాటు చేయాలి. పంటల భీమా పథకం ఫాల్స్‌గా తయారైంది. పంటల భీమా పథకం వల్ల రైతుల దగ్గర నుంచి డబ్బులు లాగటం తప్ప రైతులకు నష్ట పరిహారం రెండు, మూడు జిల్లాల్లో తప్ప ఇంకెక్కడా ఇచ్చిన పరిస్థితి లేదు. పంటల భీమా పథకం అనేది రైతాంగాన్ని ఆదుకునే పద్ధతుల్లో ఎకరా వారీగా రైతు వారీగా, పంట వారీగా యూనిట్‌గా తీసుకొని ఆ రకంగా భీమా పథకాన్ని అమలు చేయవలసిన అవసరం ఉంది. కౌలు రైతులు .......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు కౌలు రైతుల గురించి చెప్పారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, కౌలు రైతులు 60 శాతం మంది ఉన్నారు. కౌలు రైతులు కూడా పెద్దయెత్తున నష్టపోతున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వండి. వాళ్లకు ఇచ్చే నష్ట పరిహారం నేరుగా వారికి అందేలా చేసి ఆదుకోవాలి. వడ్డీ మాఫీ చేస్తామంటున్నారు. అసలే కట్టలేకపోతుంటే వడ్డీ ఏమిటి? కాబట్టి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేయండి. రైతులకు సాయం చేస్తే మన కొంపలు ఆరిపోవు. లక్షల కోట్ల రూపాయలు తినే వారు తింటున్నారు. రైతులను ఆదుకున్నంత మాత్రాన ఖజానా ఏమీ ఖాళీ కాదు. కాబట్టి బ్యాంకు రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి వాళ్లకు రుణాలిప్పించడానికి చర్యలు తీసుకోవాలి. (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అవన్నీ చెప్పారండీ. జయప్రకాశ్ నారాయణ్ గారూ మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : తక్కువ నష్టపోయిన వాళ్లకు ఎక్కువ ప్రకటించారు, ఎక్కువ నష్టపోయిన వాళ్లకు తక్కువ ప్రకటించారు. దాని వల్ల ఉపయోగం లేదు. మంచి హృదయంతో వాళ్లకు నష్ట పరిహారం పెద్ద యెత్తున అందించడానికి సానుకూలంగా ముందుకు వచ్చి తిరిగి ప్రకటించాలని తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, చాలా సంక్షిప్తంగా మనవి చేస్తాను. రోశయ్య గారు డబ్బుల విషయంలో చాలా గడుసరి అనుకున్నాం. కానీ ముఖ్యమంత్రి గారు చాలా తెలివిగా వ్యవహరించారు. ఉదారంగా కనిపిస్తున్నా వంద రూపాయల బోనస్ ఇచ్చినట్లైతే రూ.1500 కోట్లు రాష్ట్ర ఖజానా మీద భారం పడేది. చాలా జాగ్రత్తగా ఇది పక్కన పెట్టి మిగతావన్నీ కలిపినా రూ.900 కోట్లు దాటకుండా జాగ్రత్త పడ్డారు. బోనస్ ప్రకటిస్తే బాగుంటుంది. ఎందుకంటే వరి పంట సరియైన ధర లేక చాలా తీవ్రమైన సంక్షోభంలో ఉంది. బడ్జెట్ పరిధులు మనందరికీ తెలుసు. కాబట్టి ఆ పరిధుల్లోపల చేయాలని తెలుసు. కానీ కొన్ని సందర్భాల్లో ఉదారంగా ఆదుకోవాలి. అయినా కొన్ని అంశాల్లో ఈ ప్రభుత్వం మేము ఖర్చు పెడతామని ముందుకు వచ్చింది. ఇంటరెస్ట్ వేవర్ గానీ కొంత మేరకన్నా ఇన్‌పుట్ సబ్సిడీ పెంచడం గానీ మరి కొన్ని రాయితీలు గానీ వీలున్నంత వరకు పెంచే ప్రయత్నం చేయండి. ఆ రాయితీలను ఆహ్వానిస్తున్నాం. కానీ వచ్చిన రాయితీల విషయంలో దయచేసి అవినీతి లేకుండా చేయండి. మీరు వంద రూపాయలిచ్చినా కూడా అక్కడ గుంట నక్కల్లా కాచుకుని తినేసే వాళ్లున్నారు. ఈ రిలీఫ్ విషయంలో ఎన్నో సందర్భాల్లో చూశాం. దయచేసి ఆ డబ్బును ప్రత్యక్షంగా వాళ్ల జేబుల్లోకి ఎట్లా వెళుతుందో అందర్నీ కలుపుకుని కూర్చుని అందించే ఏర్పాటు చేస్తే ఎంతిచ్చినా కనీసం వాళ్లలో సంతోషం ఉంటుంది.

ఈ ఆరేళ్లలో సుమారుగా 50 శాతం ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందనిపెద్దలు రెవెన్యూ శాఖమాత్యులు చాలా సగర్వంగా చెప్పారు. ఆయనకు చెప్పే హక్కుంది. చెప్పారు. కానీ వ్యవసాయ రంగం, రైతులు కేవలం మీకు కావలసిన ఆహారాన్ని, పరిశ్రమల్లో ముడిసరకుగా ఉత్పత్తి చేసే కాలనీవాసులుగా అనుకుంటున్నారు తప్ప రైతుకు ఆదాయం పెరగలేదు. నేను ఈ ప్రభుత్వం మీద చేస్తున్న ఆరోపణ రైతులకు ఆదాయం పెరగలేదు. మీరు ఉత్పత్తి చూపెడితే ఇతరులను పోషించడం కోసం చూశ్లేదు. వ్యవసాయంలో ఆదాయం పెరగడం కోసం ఆ దృష్ట్యా ప్రభుత్వానికి పెద్ద ఖర్చు లేకుండా చేయవలసిన అంశాలు కొన్ని ఉన్నాయి.

చాలా సంక్షిప్తంగా, నిర్దుష్టంగా, స్వల్పకాలికంగా, మధ్య కాలికంగా, దీర్ఘకాలికంగా రెండు, మూడు అంశాలు చెప్పి ముగిస్తాను. మొదటిది ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. భారత ప్రభుత్వం మీద గట్టిగా వత్తిడి తీసుకుని వచ్చి బిపిటి బియ్యాన్ని ఎగుమతి చేయవలసిందే. అత్యవసరంగా రైతుకు పండిన పంటకు రేటు పెరగాలంటే దానితో పాటు ఇప్పుడు ప్రత్యేకంగా డిశంబరులో వచ్చిన వర్షాల కారణంగా ఉప్పుడు బియ్యానికి మాత్రమే ధాన్యం పనికి వస్తుంది కాబట్టి 20 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం ఎగుమతి చేయడానికి చర్యలు తీసుకుంటే, మన రాష్ట్రంలో తినడం లేదు, దేశంలో కూడా ఎక్కడా గిరాకీ ఉండటం లేదు కాబట్టి దాన్ని 20 లక్షల టన్నులు ఎగుమతి చేయించగలిగితే మన రాష్ట్రంలో మాత్రమే లాభం వస్తుంది కాబట్టి దయచేసి ఆ పని చేయండి. రెండవది పర్చేస్ సెంటర్లను విరివిగా ఓపెన్ చేయండి. ధాన్యం విరివిగా కదలాలి. కదలకపోతే మీరిక్కడ ఏమి చెప్పినా అక్కడ రైతులకు రిలీఫ్ ఉండదు. పర్చేస్ సెంటర్లు మన రాష్ట్రంలో చాలా తక్కువ ఓపెన్ చేశారు. ఐకెపి పేరుతో కొన్ని సెంటర్లు ఓపెన్ చేశారు తప్ప చత్తీస్‌గఢ్‌తో పోల్చినా కూడా మన రాష్ట్రంలో చాలా తక్కువ పర్చేస్ సెంటర్లున్నాయి. పెద్ద యెత్తున పర్చేస్ సెంటర్లు ఓపెన్ చేయండి. మన వాళ్లను కదిలించండి. సివిల్ సప్లైస్ కార్పోరేషన్ దీని కొరకు నడుం బిగించాలి. మూడవది పామాయిల్‌కి సంబంధించి రూ.60 కోట్లు చట్టబద్ధంగా కేంద్రం గానీ, రాష్ట్రం గానీ అప్పున్నది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీములో మీరు అదనంగా ఇవ్వకపోవడమే కాదు వారికివ్వవలసింది ఇవ్వకుండా మీరు ఆపి పెట్టారు. ముఖ్యమంత్రి గారు ప్రకటిస్తారని నేను ఆశించాను. ప్రకటన కూడా అక్కర లేదు. దయచేసి వెంటనే అరియర్స్ ఇచ్చేయండి. మీరు వాళ్లకు చట్టబద్ధంగా ఇవ్వవలసిన డబ్బు మనం పట్టుక్కూర్చున్నాం.

నాలుగవది షుగర్ కేన్ విషయంలో మీరు పైసా ఇవ్వక్కరలేదు. స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ను ప్రకటించండి. రూ.2500/- మేము కోరుతున్నాం. కనీసం రూ.2200/- చేయండి. లేకపోతే గత సంవత్సరంలో రూ.2200/- దాటిన ప్రైస్ ఇవాళ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఫ్యాక్టరీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. రూ.2000/-ల కంటే తగ్గితే రైతు మునిగిపోతాడు. రూ.2200/- చేసి స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ను ప్రకటించండి. మీకు పైసా కూడా భారం ఉండదు. కానీ ఫ్యాక్టరీలు తీసుకోవలసి వస్తుంది. ఉర్ఘుఇజూౌడ్ఘుుష్టు ఎత్తుట్చుష్టు అచ్టి క్రింద దేశం మొత్తంలో ఎక్కువ డబ్బు రూ.8000 కోట్లు మన రాష్ట్రం ఖర్చు పెడుతున్నది అని మీరు గర్వంగా చెప్పుకుంటున్నారు. దానిలో 50 శాతం వ్యవసాయ పనులకు కేటాయించే ఏర్పాట్లు చేయమని మీరు కేంద్రానికి మొర పెట్టుకోండి. ముఖ్యమంత్రి గారు రూ.900 కోట్లు ప్రకటించి ఎప్పుడూ చేయని విధంగా చేశామని చెబుతున్నారు, సంతోషం. కానీ నేను చెప్పిన విధంగా చేస్తే రూ.4000 కోట్లు కేటాయించవచ్చు. ప్రత్యక్షంగా వాళ్లకు డబ్బులిచ్చినట్లు అవుతుంది. దయచేసి ఆ విషయంలో కేంద్రంతో పోరాడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మంత్రి గారి స్టేట్‌మెంటు మీద దయచేసి క్లారిఫికేషన్స్ అడగండి.

డా.జయప్రకాశ్ నారాయణ్ : మేము ఇంతకు ముందు చెప్పిన విషయాలకు సమాధానం రాలేదు. కనీసం మేము తిరస్కరిస్తున్నాం అంటే బాగుండేది. మెకనైజేషన్ పెద్ద యెత్తున జరుగుతన్నది. రైతుకు వేరే మార్గం లేక కూలీ ఖరీదు పెరగడం చేత మెకనైజేషన్‌లో పన్నులన్నీ తొలగించే ఏర్పాటు చేయండి. ఇంటరెస్ట్ రేటు తగ్గించండి. మీరు కార్లకు 8 శాతం వడ్డీతో లోన్లు ఇస్తుంటే ట్రాక్టర్లకు 12 శాతం వడ్డీ ఉండటం సిగ్గుచేటు. కాబట్టి గట్టిగా వత్తిడి తీసుకుని వచ్చి ఇంటరెస్ట్ రేటు తగ్గించే ఏర్పాటు చేయండి. మార్కెట్లలో డ్రయర్స్ కనీసం తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకంగా మార్కెట్లో అమ్ముతారు కాబట్టి అక్కడ పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా...... మీరు పైసా ఖర్చు పెట్టక్కరలేదు. మార్కెట్ సెస్‌లో నుంచి వెంటనే డ్రయర్స్ ఏర్పాటు చేయించండి. ఫార్మా సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేయించండి. చివరగా దీర్ఘకాలికమైనవి, ఇంత చర్చ అయిన తరువాత కృష్ణా నదికి వరదలు వచ్చి సంవత్సరం అయినా కూడా ఆనకట్ట నిర్మాణం చేస్తామన్న మాట అంటే వారికి ముత్యాలు రాలుతాయా? ఎందుకని వరద కట్టల గురించి పట్టించుకోవడం లేదు.

మ.3.50

డా. జయప్రకాశ్ నారాయణ్: మళ్లీ ఇంకొక్కసారి 25 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి కృష్ణా, గుంటూరు, మహబూబ్‌నగర్, కర్నూలు, నల్గొండ జిల్లాలు పూర్తిగా జలసమాధి అయిపోతే అప్పుడు అసెంబ్లీలో కూర్చుని కన్నీళ్లు కారుద్దామా అధ్యక్షా! ఒక ప్రభుత్వం ఇంత పెద్ద వరద వచ్చాక, ఉత్పాతం వచ్చాక మళ్లీ అలాంటి వరద వస్తే తట్టుకునే పరిస్థితి కల్పించకపోతే అది ప్రభుత్వమే కాదు. తాత్కాలికంగా రూపాయి, రెండు రూపాయలివ్వడం కాదు. మళ్లీ ఇంకొక్కసారి వరద ఎంత వచ్చినా తట్టుకునే పరిస్థితి కల్పించాలి. దానికి మాత్రం నిర్లక్ష్యాన్ని క్షమించడానికి వీల్లేదు. చిట్టచివరి అంశం. మొన్న వర్షానికి గాలి లేకుండా ఎందుకని అధ్యక్షా ఇంత పెద్ద ఎత్తున ఉత్పాతం జరిగింది? ఈ రూ.900 కోట్లు గనుక ఇప్పటికైనా సరే మీరు డ్రైనేజీ కొరకు ఖర్చుపెట్టినట్లైతే, ఈ వర్షానికి డబ్బు ఖర్చుపెట్టే అవసరం వుండేది కాదు. ఇన్ని వేల కోట్ల రూపాయల నష్టం వచ్చేది కాదు. ఇప్పటికైనాసరే, ప్రతి పదేళ్లకొకసారి ఏ పార్టీ అధికారంలో వున్నా రీ-కన్‌స్ట్రక్షన్ క్రింద తప్పనిసరిగా డ్రైనేజీ ఇంప్రూవ్‌మెంట్ శాశ్వత ప్రాతిపదికన జరిగి తీరాలి. వర్షం పడగానే మనం భయపడే పరిస్థితి పోవాలి. గాలిని మనం ఆపలేము. కానీ, వర్షం వస్తే ఇంత భయంగా వుండకూడదు. వర్షం వస్తే ఇంత నష్టం జరక్కూడదు. కాబట్టి, డ్రైనేజీ రీ-కన్‌స్ట్రక్షన్ కోసం ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను, ఆ క్లారిఫికేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker, Sir, These floods have left the farmers in distress and the losses are very high. The sufferings have risen. The suicides are increasing. The relief announced by the Government is not enough, it is very less. I hope that the Government would realize this and increase the package. When the Prime Minister of India has constituted a Committee on this, and that Committee has recommended for Rs. 25,000/- and now our Government has announced only Rs. 6,000/. This is not enough for the farmers. The suicides of the farmers would increase. I hope the Government would use its all efforts and put on pressure on Central Government to get more funds for Andhra Pradesh because Tamil Nadu and Karnataka were very successful in getting more and more of relief funds from Central Government. I hope this Government will also successful in getting more funds and giving more funds to the farmers. I want to caution the Government that whenever the floods or drought comes, the beneficiary of all the funds released by the Central Government or the State Government, is the middle man. Always, it is the middle man who has been the beneficiary. If I go to the details of Late Sri Rajiv Gandhi has assessed, money starts

from Government of India and by the time it reaches the beneficiary, it is far less. If you see here, the same thing is happening. The middleman should not be the beneficiary, the local leader should not be the beneficiary but the farmer should be the beneficiary. This much of amount is received by the farmers, lot of distress, lot of problems would be solved.

I thank you very much for the opportunity given to me and I hope our Government will bring more funds from the Central Government for the farmers.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) : అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ రంగం గురించి, అట్లాగే ఈ సంవత్సరంలో వచ్చినటువంటి అధిక వర్షాల వల్ల రైతు సోదరులు పడ్డ కష్టాల గురించి గత కొన్ని రోజులుగా మన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సుదీర్ఘంగా చర్చించుకున్నాము. ఈ సందర్భంగా సభలో వున్నటువంటి వాళ్లందరూ కూడా, విజ్ఞులైనటువంటి తోటి శాసనసభ్యులు గాని, ప్రధాన నాయకులు గాని, అందరూ కూడా కష్టాల్లో వున్నటువంటి రైతాంగ సోదరులను ఆదుకోవాలనే విషయంలో ఏకగ్రీవంగా అందరూ ఏకాభిప్రాయానికి రావడం జరిగింది. నిజంగా మనమందరం సంతోషించదగిన విషయం, హర్షించదగిన విషయంగా కూడా నేను భావిస్తున్నాను. అయితే, వీళ్లకి సహాయం చేసే కార్యక్రమంలో రకరకాలైనటువంటి ఆలోచనలు పెట్టుకుని, కొంతమంది కష్టాల్లో వున్నటువంటి రైతులను ఆదుకోవాలనేటువంటి చిత్తశుద్ధితో ఆలోచనచేస్తుంటే, ఈ కష్టాల్లో వున్నటువంటి రైతుల ఆందోళనని రాజకీయంగా లబ్దిపొందడం కోసం ఆలోచన చేసి మాట్లాడేటువంటి విధానం కూడా మనం చూశాము. దానికి మాత్రం కొద్దిగా చింతిస్తున్నాను.

వీళ్లని ఆదుకునే విషయంలో ఎవ్వరికీ రెండో ఆలోచన లేదు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యంగా రైతుల కోసమే ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నటువంటి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి రెండవ ఆలోచన లేదనేది మరొక్కసారి వారు ఈ రోజు రైతుల కోసం అనౌన్స్ చేసిన ప్యాకేజీ ద్వారా నిరూపించుకున్నారని చెప్పడానికి కూడా నాకెలాంటి సందేహం లేదు. కారణమేమంటే, 2004 కంటే ముందు ఇప్పటి రైతుల సమస్యలు, ఆనాటి రైతుల సమస్యలు కూడా ఒక్కసారి చూస్తే .. మనం చూశాము అధ్యక్షా. 2004 కంటే ముందు ఈ రాష్ట్రంలో రైతు సోదరులు గాని, వ్యవసాయ రంగం గాని ఎన్ని ఇబ్బందులుపడ్డదో, ఎన్ని రకాలైనటువంటి నష్టాలను ఎదుర్కొన్నదో చాలా స్పష్టంగా చూశాము. ఒక్కసారి మన కళ్లముందు అది కనిపిస్తే, ఇప్పటికీ కూడా ఈ రాష్ట్రంలో భయాందోళనలు కలుగుతాయి. ఆనాడు ఆత్మహత్యలు, ప్రతి గ్రామంలో ఉరితాళ్లు, గ్రామాలకు గ్రామాలు వలసలుపోయే పరిస్థితులు మనం చూశాము. అటువంటి పరిస్థితుల నుంచి అదృష్టం కొద్ది 2004 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, వాళ్లందర్నీ రక్షించి వ్యవసాయాన్ని, రైతులను ఒక గాటిలోకి తీసుకుని వచ్చింది. తీసుకొని వచ్చింది కాబట్టే, ఈ రోజు గత కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో మనం ఆత్మహత్యలు గాని, మిగతావి గాని చూడకుండా రైతులను చూసుకుంటూ వచ్చాము. అనేక కార్యక్రమాలను చేపట్టి, ఆ బాధల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీసుకుని వచ్చింది.

గతంలో వ్యవసాయ మంత్రిగా పనిచేసిన ప్రస్తుత రెవిన్యూ శాఖామంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. అనేక కార్యక్రమాలను తీసుకునివచ్చి వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకుంటూ ముందుకు వచ్చాం కాబట్టే వాళ్లను కాపాడగలిగామనేది కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఆ విధంగా చేశాము కాబట్టే, మేము రైతులను, వ్యవసాయ రంగాన్ని కాపాడుకున్నాం. అదేరకంగా మరొక్కసారి ఈ సంవత్సరంలో ఏర్పడినటువంటి బాధల నుండి వాళ్లను కాపాడటం కోసం చాలా చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చాలా స్పష్టంగా మా ముఖ్యమంత్రి గారు చెప్పారు, నిరూపించుకున్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం వున్న ప్రభుత్వం, రైతుల్ని

కాపాడేటువంటి ప్రభుత్వం, వాళ్లకి నిత్యం అండగా వుండేటువంటి ప్రభుత్వం, వాళ్లకి మానసిక స్థయిర్యాన్ని కల్పించే ప్రభుత్వమని మరొొక్కసారి నిరూపించుకున్నారు. కాకపోతే మాకొక్కటే భయాందోళన కలుగుతోంది అధ్యక్షా. ప్రతిపక్ష నాయకులు గారు.. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు గారు ఒక మాటన్నారు. మేము అధికారం కోసం పోరాడుతున్నామని చెప్పారు. నాకు భయమేస్తోంది. అయ్యా! మళ్లొక్కసారి మీరు అధికారంలోకి వస్తే, మీరు అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేసినా, ఈ రోజు ఈ రాష్ట్రంలో వున్నటువంటి రైతు సోదరులుగాని, ప్రభుత్వం గాని, ప్రజలు గాని సుభిక్షంగా వున్నారు, మీరు ఆ ఆలోచన చేయబాకండి. ఆ ఆలోచన చేస్తే, ఈ రాష్ట్రంలో రైతులు గాని, ప్రజలు గాని చూసి తట్టుకోలేరు.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారికి మైకు కట్‌చేయబడింది.)
(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ ఎస్. రఘువీరారెడ్డిః అధ్యక్షా...

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరుతూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మినిస్టర్ గారూ... మినిస్టర్ గారూ...

శ్రీ ఎస్. రఘువీరారెడ్డిః అధ్యక్షా...

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నా మీద ఎలిగేషన్ పెట్టారు. క్లారిఫై చేయాలి. నాకు అవకాశమివ్వండి. (మైకు లేకుండా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఓకె అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి. You are supposed to give clarification. చంద్రబాబు నాయుడు గారూ మీకు అవకాశమిస్తాను. I will give you an opportunity. దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారికి మైకు ఇవ్వబడింది.)

శ్రీ మల్లు భట్టి విక్రమార్కః అధ్యక్షా, ప్రపంచవ్యాప్తంగా ఏర్పడినటువంటి ఆర్థిక మాంద్యం ప్రభావం తీవ్రంగా వున్నప్పటికీ కూడా, అటువంటి క్రైసిస్‌లో కూడా ఈ రాష్ట్రంలో వున్న రైతులను రక్షించుకోవాలి, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలనే ఆలోచనతో పెద్ద భారమైనప్పటికీ కూడా పెద్ద మనస్సుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నటువంటి ముఖ్యమంత్రి శ్రీ ఎస్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు పెద్ద ఎత్తున కొన్ని వందల కోట్ల రూపాయలతో వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవడం కోసం ఈ రోజు ఒక ప్యాకేజీని అనౌన్స్ చేశారు. దానికి సభాముఖంగా నేను అభినందిస్తున్నాను. నాకు తెలిసి రైతుల క్షేమం కోరుకునేటువంటి ప్రతి సభ్యుడూ కూడా అభినందిస్తారు, హర్షిస్తారని నేను భావిస్తున్నాను. అలాగే, రైతుల మీద ఉన్నటువంటి కేసులను ఎత్తివేయాలని కూడా ఆలోచన చేస్తున్నారు. దానికి కూడా నేను వారిని అభినందిస్తూ,

ఇంకా భవిష్యత్తులో కూడా నేను రైతులకు మీ ద్వారా, సభ ద్వారా ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు, అధైర్యపడవద్దు, ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు. ఈ రాష్ట్రాన్ని మీ కోసం పరిపాలన చేసే, మీ క్షేమం కోసం ఆలోచన చేసే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నది, మీకెప్పుడూ అండగా వుంటుందని మరొక్కసారి మీ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.00

MR.DY.SPEAKER: Specifically you want to clarify on that statement?

SRI NARA CHANDRABABU NAIDU: Yes Sir. నేను చాలా స్పష్టంగా రిక్వెస్ట్ చేసిందేమిటంటే రైతులకు మీరిచ్చే రిలీఫ్ చాలా తక్కువగా ఉన్నది కనుక రైతులకు ఆత్మ స్థైర్యాన్ని కల్పించలేము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కాదండీ, మీరు ఆయన చేసిన ఆరోపణల మీద స్పందిస్తామన్నారు కదా.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను థియరిటికల్‌గా చెప్పడం లేదు, రైతులు చాలా కష్టాలలో ఉన్నారు. మేం రాజకీయం కోసం చేయడం లేదు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలకు వచ్చినా తెలుగు దేశం పార్టీ ఈరోజు ఏవిషయాలైతే ఈ సభలో చెప్పామో అవన్నీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి అమలు చేస్తామని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఇప్పుడు మీరు ప్రభుత్వంలో ఉన్నారు, పరిస్థితులన్నీ సక్రమంగా ఉంటే మిగిలిన మూడున్నర సంవత్సరాలు అధికారంలో ఉంటారు. మేం ఈరోజు రైతుల కోసం పోరాడుతున్నాం, గతంలో రైతులకు ఎప్పుడూ ఇన్ని కష్టాలు రాలేదు. వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. అటువంటి రైతులను ఆదుకోవడానికి మీరు ముందుకు రావాలి. కేంద్రంలో ముఖ్యమంత్రుల కమిటీ చెప్పినట్లుగా 4% ఇంట్రస్ట్‌కు ఋణాలివ్వాలి, ఖర్చులన్నీ క్యాలిక్యులేట్ చేసిన తర్వాత రైతులకు యాభై శాతం లాభం వస్తే తప్ప వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొన్నది. అదే విధంగా హెక్టారుకు ఇరవై అయిదు వేల రూపాయల చొప్పున ఇవ్వమని మేం అడిగాం అంటే ఎకరాకు పదివేల రూపాయలు వస్తుంది కానీ మీరు పెంచింది కేవలం పద్దెనిమిది వందల రూపాయల నుంచి రెండు వేల నాలుగు వందల రూపాయలు అంటే కేవలం ఆరు వందల రూపాయలు పెంచారు. ఆరు వందల రూపాయలతో రైతు మనో ధైర్యం ఎలా పెరుగుతుంది? తుఫానుల వల్ల రైతులు సర్వస్వాన్ని కోల్పోయారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే దీని గురించి ఒక తీర్మానాన్ని పెట్టండి, ఇరవై అయిదు వేల రూపాయలని ఏదైతే కేంద్ర ప్రభుత్వం చెప్పిందో దానిని తక్షణమే అమలు చేసి ఆంధ్రప్రదేశ్‌తో ప్రారంభించమని కోరుతున్నాను. మన రాష్ట్రంలో జరిగిన విపత్తును జాతీయ విపత్తుగా డిక్లేర్ చేయమని ఒక తీర్మానం తీసుకొస్తే దానికి మేమందరం సపోర్ట్ చేస్తాము. ఒకవేళ మీరు కాదంటే మేం ప్రవేశపెడతాం, మీరు దానిని హౌస్‌లో ఆమోదించిన తర్వాత కేంద్రానికి పంపించి న్యాయం చేపిద్దాం.

భట్టి విక్రమార్క గార్కి తెలివి ఎక్కువై రాజకీయం చేస్తున్నారు. నేను పదే పదే డిమాండ్ చేసేదేమిటంటే నేను కూర్చునే నిరవధిక నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులను కూడా ఆహ్వానిస్తున్నాను. వివిధ పార్టీల వారిని ఆహ్వానిస్తున్నాను. అందరం కలిసి రాజకీయాలకు అతీతంగా మనం కృషి చేసి కేంద్రంపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తెద్దాం, రైతుకు న్యాయం జరిగే వరకు వారి తరఫున నీతి, నిజాయితీగా ఉండే ప్రతి

ఒక్కరు పోరాడి వారికి న్యాయం చేయవలసిందిగా కృషి చేద్దాం, దీన్ని అందరూ బలపర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, మరోసారి పెద్దలందరూ క్లారిఫికేషన్‌లు, సూచనలు కూడా చేశారు. భట్టి విక్రమార్క గారు, శోభా నాగిరెడ్డిగారు మాట్లాడుతూ రైతులు వివిధ సందర్భాలలో ఏదైనా ఆందోళనలు చేసినప్పుడు వారిపైన కేసులుంటే వాటిని ఎత్తివేయాలన్నారు. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు వీటన్నింటినీ ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుందని ఇప్పుడే నాకు చెప్పమని చెప్పారు. రైతు పేరిట మరో రకంగా ఆందోళనలు చేసేవారు కాకుండా యాక్చువల్‌గా రైతులు ఎవరైనా ఉద్యమాలలో పాల్గొంటే తప్పనిసరిగా సానుకూలంగా పరిశీలించి వాటిని ఉపసంహరించడానికి చర్యలు తీసుకుంటాము. సభ్యులు అక్బరుద్దీన్‌గారు కేంద్రం నుంచి ఎక్కువ సహాయం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని చెప్పారు, తప్పనిసరిగా మేం కృషి చేస్తాము. ముఖ్యమంత్రిగారు ఇంతుకు ముందు చెప్పినట్లుగా మేం మా AICC సమావేశాల గురించి ఢిల్లీకి వెళ్లి మూడు రోజులు అక్కడే ఉంటున్నాం కనుక మా ముఖ్యమంత్రిగారు కేంద్రమంత్రుల సహకారం తీసుకుని కేంద్రం నుంచి ఎక్కువ నిధులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం.

అదే విధంగా, జయ ప్రకాశ్ నారాయణ్ గారు డ్రైన్ కాలువల గురించి చెప్పారు. కృష్ణాలో గానీ గోదావరి డెల్టాలలో ఇప్పటికే మేం మంజూరు చేశాం, కొన్ని టెండర్లు కూడా అయిపోయాయి. మిగిలినవి కూడా టెండర్లు పిలిచి పెన్నా డెల్టా వంటివన్నీ మోడ్రనైజ్ చేసే కార్యక్రమం చేపడతామనే విషయం మనవి చేస్తున్నాను. ఇప్పటికే కొన్ని డ్రయర్స్ ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో డ్రయర్స్ ఇంకా ఎక్కువ అవసరమున్నదని మేం కూడా భావిస్తున్నాము. తప్పనిసరిగా రాబోయే రోజులలో వాటిని కూడా మేం అడ్రస్ చేస్తాము. దీని గురించి దాదాపు 250 కోట్ల రూపాయలు ఇస్తున్నాము. దీన్ని ఇంకా భవిష్యత్తులో పెంచుకోవాల్సిన అవసరమున్నది.

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి కూడా అనుసంధానం చేయాలని చెప్పారు. ఇప్పటికే హార్టీ కల్చర్‌కు అనుసంధానం చేయగలిగాము. ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రిగారితో తప్పనిసరిగా ఈ విషయమై మాట్లాడతారు. రాష్ట్రపతి గారు కూడా దీని గురించి సిఫార్సు చేశారు. మేం కూడా తప్పనిసరిగా దీన్ని గురించి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

సభ్యులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎక్కువ చేయమన్నారు, తప్పనిసరిగా ఎక్కువ చేస్తాము. బిపిటి, ఉప్పుడు బియ్యం ఎక్స్‌పోర్ట్ కోసం అడిగారు. దీని గురించి ఇప్పటికే ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారు. దాని గురించి మళ్లీ కూడా రీయిట్‌రేట్ చేస్తాం, ప్రెజర్ తీసుకొస్తాము. రైతులకు సంబంధించి ఎంత ఉత్పత్తి వచ్చింది అనే దానికంటే నికర రైతు ఆదాయం పెరగాలని మంచి సూచనను సభ్యులు చేశారు. మేం కూడా అదే ఆలోచన చేస్తున్నాము. తప్పనిసరిగా రైతు ఆదాయాన్ని పెంచే విధంగా ఇప్పటికే అనేకమైన చర్యలు తీసుకున్నాము, భవిష్యత్తులో కూడా తీసుకుంటాము.

ఇన్‌పుట్ సబ్సిడిలో గత ప్రభుత్వం వారు ఎకరాకు అయిదు వందల రూపాయిలిచ్చేటప్పుడు క్యాష్ ఇచ్చేవారు. ఈరోజు మేమన్నీ చెక్కులిస్తున్నాము. మొన్ననే ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన సమావేశంలో దీనిని ఆన్‌లైన్ చేస్తే ఏ విధంగా ఉంటుంది అన్నారు, అది ఇమ్మీడియట్‌గా కాకపోవచ్చును గానీ రాబోయే రోజులలో ఆన్‌లైన్ సిస్టమ్‌లో ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడానికి మేం ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

సభ్యులు రంగారెడ్డిగారు మరియు కొంత మంది పెద్దలు రాష్ట్రంలో జరిగిన విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని చెప్పారు. తప్పనిసరిగా జాతీయ విపత్తుతో ఏ విధమైన సహాయం అందుతుందో అంతకంటే ఎక్కువ సహాయాన్ని ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా రైతులకు అందిస్తుందనే మాట రంగారెడ్డి గార్కి చెబుతున్నాను. రెవెన్యూ మినిస్టర్‌గారు గంభీరంగా మాట్లాడారు కానీ రైతులకు ఏమీ ప్రకటించలేదని రంగారెడ్డిగారు ఆబ్జెక్షన్ చెప్పారు. మా ముఖ్యమంత్రిగారు మా నాయకుడు కనుక వారు ఏం ప్రకటించాలి, భవిష్యత్తులో ఏమేం చేయబోతున్నామనేది ప్రకటిస్తారు, ఆల్‌రెడీ ప్రకటించి ఉన్నారు. దానికి కనీసం హర్షం వ్యక్తం చేయడమో లేదంటే కనీసం దాని గురించి ఒక చిన్న మాట కూడా రంగారెడ్డిగారు చెప్పలేకపోయారు. అది మీ విచక్షకు వదిలేస్తాను.

అదే విధంగా, మల్లేష్‌గారు, కిషన్‌రెడ్డిగారు కూడా చాలా విషయాలు చెప్పారు. తప్పనిసరిగా రీ షెడ్యూల్ చేస్తాము. రీ షెడ్యూల్ చేయడం కోసమే మండలాలను ఈరోజు భారీ వర్షాలతో నష్టపోయిన మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. మరిన్ని మండలాలను కూడా సంబంధిత కలెక్టర్ల నుంచి రిపోర్ట్ తెప్పించుకుని తప్పనిసరిగా డిక్లేర్ చేసి రీ షెడ్యూల్ కూడా చేసి మళ్లీ అప్పులు కూడా ఇప్పించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

సభ్యులు సిసిఐ గురించి మాట్లాడారు. తప్పనిసరిగా సిసిఐతో కూడా మేం మాట్లాడతాము. పత్తి రైతులకు కూడా మేం ఇబ్బంది లేకుండా చూస్తాము.

చేతి వృత్తుల వారికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఎవరెవరికి ఎంతెంత పెంచుతామనేది చెప్పారు. అదే విధంగా వారి వృత్తులను స్ట్రెంతెన్ చేయడానికి కూడా మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది.

రబీ పంటలో విత్తనాలు ఎంత అవసరముంటే సబ్సిడీతో మేం విత్తనాలు సరఫరా చేస్తాము. గతంలో వరి విత్తనం మీద ఏ ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వలేదు. ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే వరి విత్తనం మీద సబ్సిడీ ఇస్తున్నది.

అదే విధంగా కౌలు రైతుల గురించి కూడా సభ్యులు మాట్లాడారు. Again I am assuring the House కౌలు రైతులకు సంబంధించి మహిళా సంఘాల ద్వారా నిన్ననే ఒక చట్టం తీసుకొచ్చాం. అదే విధంగా వారికి కార్డులు కూడా ఇవ్వబోతున్నాం. సభ్యులు వీటిని కూడా కొంచెం సరళీకృతం చేయాలన్నారు. తప్పనిసరిగా ప్రతి జిల్లాలోని సంబంధిత అధికారులతో, ప్రజా ప్రతినిధులతో నేను మరియు మా సహచర మంత్రులం కలిసి మాట్లాడుతాం, మనందరం కలిసి కౌలు రైతులందరికీ కార్డులు, అదే విధంగా మహిళా సంఘాలకు సంబంధించిన చట్ట ప్రకారం వాళ్లకు చేయగల్గితే ఈ సమస్యలన్నీ పరిష్కారమవుతాయి కనుక దయచేసి మీరందరూ సహకరించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

సా. 4.10

అదే విధంగా ఒక ఐ.ఏ.యస్. ఆఫీసర్‌ను వేయాలని అన్నారు. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్లు, సీనియర్ ఐ.ఏ.యస్. ఆఫీసర్లను ఈ జిల్లాలకు వెళ్లమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చి ఉన్నారు. ఈ ప్రొక్యూర్‌మెంట్‌కు కూడా, తప్పకుండా వాళ్లను అక్కడ మానిటర్ చేయమని ప్రభుత్వం ద్వారా వాళ్లకు చెప్పడం జరుగుతుంది. యన్యూమరేషన్ బాగా జరగాలని అంటున్నారు. యన్యూమరేషన్‌లో మరొకసారి మీకు చెబుతున్నాను. ఇప్పటికే మేము ప్రభుత్వం తరఫున అధికారులకు ఆదేశాల్చి ఉన్నాం. అక్కడ లోకల్‌గా వున్నటువంటి అధికార బృందంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా అందులో పాల్గొనాలి. దయచేసి మీరు కూడా సెన్సిటైజ్ చేయండి. మరొకసారి రీయిటరేట్ చేస్తాం. యన్యూమరేషన్‌లో తప్పులు జరగడానికి వీలు లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చి ఉన్నారు. యన్యూమరేషన్‌లో ఎక్కడైనా తప్పు జరిగిందంటే, ఆ సంబంధిత స్థాయి అధికారి, తప్పకుండా మీకు తీవ్రమైనటువంటి చర్యలుంటాయనే మాటను కూడా చెప్పడం జరిగింది. మనమందరం కూడా ఒకరికొకరం సహకరించుకుంటూ ఆ విధంగా పనిచేద్దాం.

అధ్యక్షా, హౌసింగ్ గురించి చెప్పినారు. ఐ.ఏ.వై.హౌసెస్ వాళ్లకు కట్టాలనే సూచనను ప్రభుత్వానికి చేసినారు. ఈ భారీ వర్షాలతో దెబ్బతిన్న, కూలిపోయిన ప్రతి ఇంటికి కూడా తప్పకుండా వాళ్లకు పక్కా ఇళ్ల నిర్మాణం చేసి ఇచ్చేటటువంటి బాధ్యత మా ప్రభుత్వానిది. తరువాత వారు తొమ్మిది గంటల కరెంటు గురించి అడిగినారు. తప్పకుండా, ఇంకా మాకు టైమ్ వుంది. కొంచెం ఎలక్ట్రిసిటి కూడా, ఎలక్ట్రిసిటి గురించి మాట్లాడాలని మాకు చాల ఎక్కువగా వుంది. కానీ, మేము మా మాటకు కట్టుబడి వున్నాం. మా నాయకుడు చెప్పాడు ఏమిటంటే, "మాట తప్పం, మడిమ తిప్పం" అనేటటువంటి మాట చెప్పినాడు. మేము అందుకు బద్ధులమై వున్నాం. మేము చెప్పింది అక్షర సత్యం, కాబట్టి చెప్పినది తప్పకుండా చేస్తాం.

అదే విధంగా అధ్యక్షా, ఈ రోజు ఎక్స్‌గ్రేషియా గురించి అడిగినారు. ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షలివ్వాలని వారు కోరారు, కానీ మేము ప్రస్తుతం లక్ష రూపాయలను ఇస్తున్నాం. ఇంతవరకు ఆ కారణంగా చనిపోయిన ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఇన్‌పుట్ సబ్సిడీని బాగా పెంచాలని వారు కోరుతున్నారు.

అధ్యక్షా, నేను ఒకటే కోరేది. గతంలో వున్న పదిహేను వందలను నాలుగున్నర వేలు చేసి, ఈ రోజున దాన్ని ఆరు వేల రూపాయలకు పెంచడం జరిగింది. ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు మళ్లీ చాలా స్పష్టంగా చెప్పినారు. ఆ విషయంలో ఇంకా మాకు బాగా చేయాలని వుంది. ఆ ప్రయత్నం చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ మేము కోరుతాం. ఇప్పటికే ఆ దిశన కేంద్రానికి లేఖ వ్రాసినాం. రేపటి రోజున మళ్లీ మేము కేంద్రానికి ప్రెజర్ తీసుకుని వస్తాం. ఆ కమిటీ ఇచ్చినటువంటి విషయం, సిఫార్సులే కాకుండా మా రాష్ట్ర ప్రభుత్వం నుంచి గతంలో అనేక సందర్భాల్లో కేంద్రాన్ని కోరినాం. ఇటీవలే మరొకసారి రీయిటరేట్ చేసి తప్పకుండా ఇన్‌పుట్ సబ్సిడీని భవిష్యత్తులో మరింత ఎక్కువ చేసేటటువంటి ప్రయత్నం చేస్తాం. ఇక్కడ మీరు ఒకటే గుర్తుకు పెట్టుకోవాల్సింది. ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు ఎవరైతే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టినారో వాళ్లందరికి, అంటే నష్టపోయినవారికి ఇన్సూరెన్స్ చెల్లించే దిశగా తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తూ,

అధ్యక్షా, పాడి కొనుగోళ్లలో సడలింపుల గురించి అడిగారు. ఇందాక గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినారు. ఇరవై ఐదు శాతం నేను రిలాక్స్ చేసి వున్నానని, 1997లో వారు చెప్పినటువంటి మాట, చూడండి. ఇది నాది కాదు. అంతా చెబుతాను. ఎందుకంటే...........

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఆనాడు ఈ కలియుగంలో సత్యహరిశ్చంద్రుడు లేడేమోనని అనుకున్నాం. కానీ ఈరోజు సత్యహరిశ్చంద్రుడు మా ముందే వున్నాడు సార్. ఎంత సత్యం చెప్పినాడంటే...........

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

డా.నాగం జనార్థన్ రెడ్డి ( మైక్ లేకుండా): అన్నీ అబద్దాలే చెబుతున్నాడు సార్.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: చెబుతా........ నీ పొట్ట చినిగిపోతుంది. (డా.ఎన్.జనార్థన్ రెడ్డిని ఉద్దేశించి) నీ పొట్ట చినుగుతుంది ఎక్కువ మాట్లాడుతుంటావ్.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

(ప్రతిపక్షపార్టీకి చెందిన గౌరవ సభ్యులు సర్వశ్రీ మోత్కుపల్లి నర్సింహులు, సండ్ర వెంకట వీరయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, టి.రామారావు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎ.రేవంత్‌రెడ్డి, పి.రాములు, శ్రీమతి డి.అనసూయ, శ్రీమతి సత్యవతి రాథోడ్, శ్రీమతి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి, పయ్యావుల కేశవ్ తదితరులు మంత్రి గారు మాటలకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, రైతాంగాన్ని బాగుచేయాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలనే నినాదాలు చేసుకుంటూ స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లి అక్కడే బైఠాయించారు)

(అంతరాయం)

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు...........

(ప్రతిపక్షపార్టీ సభ్యులు మంత్రిచేత క్షమాపణలు చెప్పించాలంటూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేశారు)

నేను, వారి పొట్ట చించుతానని అనలేదు అధ్యక్షా. నీ పొట్ట చినుగుతుంది ఎక్కువ మాట్లాడొద్దు అని అన్నాను అధ్యక్షా. నా పర్సనాలిటి చూస్తే అర్థం కాదా అధ్యక్షా.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Any such comments, if found to be unparliamentary or Irregular, would be expunged from the records. It is a standard ruling.

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి: నా పర్సనాలిటీ చూస్తే, పొట్ట చించే శక్తి నాకెక్కడుంది. అన్నా, అన్నా... నేను అన్నది, నీ పొట్ట చినుగుతుంది ఎక్కువగా ఆవేశపడొద్దు అని మాత్రమే అన్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మంత్రిగారు మీరు క్లారిఫై చేయండి.

(అంతరాయం)

You don't want the House to be run? I told you. Standing rule is there. ఒక నిమిషం వారు చెబుతారు వినండి. రఘువీరారెడ్డి గారు మీరు చెప్పండి.

శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, నేను చెప్పిన మాట, నాగం జనార్ధన్ రెడ్డి గారు అడ్డుకున్నప్పుడు, ఆవేశం వద్దు అన్నాను నేను. పొట్ట చీలుస్తాను అని నేను అనలేదు. కలలో కూడా అనే ధైర్యం కూడా నాకు లేదు అధ్యక్షా. కాకపోతే అతను అంటున్నారు. నా పొట్ట తగ్గిందిలే అని అంటున్నారు. సంతోషం అధ్యక్షా.

అధ్యక్షా, వీళ్లు చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం యొక్క బ్రహ్మ, కమీషనర్, సివిల్ సప్లై డిపార్టుమెంట్‌కు వచ్చినటువంటి లెటర్ అధ్యక్షా రిలాగ్జేషన్స్. వాళ్లు చెప్పినటువంటిది లోడ్ గ్రైన్‌కు ఓన్లీ 10%, అదేవిధంగా sprouted కు ఓన్లీ 5%, shrunken కు కూడా ఓన్లీ 4.5%, ఈ విధంగా వాళ్ల రిలాగ్జేషన్స్ ఉంటే, 25% పెంచినామని గంభీరాలు ప్రకటించడం ఏ మాత్రం సరైందికాదు. ఇతను పెద్ద సత్యహరిశ్చంద్రుడంట, అబద్ధాలు మాట్లాడడంట......

(అంతరాయం)

ఈ నిండు సభలోనే ఈ అబద్ధపు........ సత్యదూరమైనటువంటి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడాన్ని నేను ఖండిస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు కరప్షన్ గురించి మాట్లాడేటటువంటి వేదికనా ఇది సార్. కరప్షన్ గురించి మాట్లాడే వేదికా ఇది. స్పెక్ట్రం గురించి మాట్లాడతారు, జల యజ్ఞం గురించి మాట్లాడతారు. నేను ఒకటి అడుగుతున్నాను. నీవు రెండు ఎకరాల భూస్వామివి, మూడు వేల కోట్ల రూపాయలు ఏ విధంగా సంపాదించినావు. చెప్పు మరి. ఈ రోజు దాని గురించి మాట్లాడితే ఎట్లా సార్ మీరు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మినిస్టర్ గారు, త్వరగా ముగించండి.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డి: I will finish it Sir. బాబ్లి గురించి మాట్లాడతారు అధ్యక్షా వీళ్లు. బాబ్లికి ఎందుకు పోయారు. బాబ్లిపై మీరు పోరాటం చేయడానికా? కాదు అధ్యక్షా, తెలంగాణలో ఎలక్షన్స్‌ను ఎదుర్కోవడం చేతకాకుండా తోక ముడుచుకుని పోయారు.

MR. DEPUTY SPEAKER: Minister garu, leave it there.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఒకే ఒక విషయంలో గౌరవ చంద్రబాబు నాయుడు గారిని నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే, వారు ఒక విషయంలో మాత్రం సత్యాన్ని మాట్లాడారు. మా పోరాటాలన్నీ కూడా రేపు అధికారం కోసమేనని చెప్పినారు. నిజంగా మీరు గతంలో కూడా నిరూపించుకున్నారు. ఇందిరాగాంధీగారిని మోసం చేసి గెలిచినవారు మీరు, ఎన్.టి.రామారావు గారిని మోసం చేసినటువంటివారు మీరు. ఆ కుర్చీ కొసం ఏ పోరాటమైనా, ఏ గడ్డికరవడానికైనా మీరు తయారుగా ఉంటారనే ఒక సత్యాన్ని ఒప్పుకున్నారు.

సా. 4.20

అధ్యక్షా, ఈ దీక్ష ఎవరికోసం? ఎందుకోసం? మీ అధికారం కోసమే దీక్షలా ఉంది. మీ అధికారం కోసమే దీక్షైతే, రైతులను అడ్డం పెట్టుకోవద్దు. మీకు చేతనైతే, ధైర్యం వుంటే, 'అధికారం కోసమే నా దీక్ష అని వెళ్లి ఆ ఎర్రగడ్డ ఆసుపత్రిలోనే కూర్చోండి. That is the right place for you to sit for that.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: I thank the Members for their cooperation. With the consent of the House, the House is adjourned sine die.

(The House then adjourned sine *die* at 4.21 p.m.).